జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

కృష్ణ | మంగళవారం 3 మార్చి 2026 | సంపుటి : 01 | సంచిక : 40 | పేజీలు : 12 | వెల : 4/- | PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జిలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989694528

## గల్ఫ్ దేశాల్లో చిక్కుకుపోయిన వారిని

# క్షేమంగా వెనక్కి తీసుకురండి

- అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశం
- గల్ఫ్‌లో చిక్కుకున్న వారిని క్షేమంగా రప్పించేలా సీఎం చంద్రబాబు ఆదేశాలు
- ఆర్టీజీఎస్, ఏపీ ఎన్ఆర్టీఎస్ అధికారులతో సీఎం సమీక్ష
- విమాన సర్వీసులు నిలిచిపోవడంతో ప్రయాణికుల ఇబ్బందులు
- బాధితుల కోసం 24/7 ప్రత్యేక హెల్ప్‌లైన్ నెంబర్లు ఏర్పాటు
- విమానాశ్రయాలు తెరుచుకునే వరకు సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని సూచన



అమరావతి

పశ్చిమాసియాలో తలెత్తిన యుద్ధం నేపథ్యంలో అక్కడ చిక్కుకున్న రాష్ట్ర ప్రజలను సురక్షితంగా తీసుకురావాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. సౌదీ అరేబియా, దుబాయ్, ఖతార్, కువైట్ తదితర దేశాల్లోని రాష్ట్ర ప్రజలను తిరిగి రాష్ట్రానికి రప్పించేందుకు కేంద్రంతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. యుద్ధం, విమాన సర్వీసుల రద్దు కారణంగా అక్కడ చిక్కుకుపోయిన వారిని సంప్రదించి, తక్షణ సహాయం అందించేలా చర్యలు తీసుకోవాలని నిర్దేశించారు. రాష్ట్రంలోని బాణసంచా తయారీ కేంద్రాల్లో పేలుడు ఘటనలు పునరావృతం కాకుండా రక్షణ చర్యలపై తమిళనాడులోని శివకాశీకి వెళ్లి అధ్యయనం చేయాలని - మిగతా3లో

## అసెంబ్లీకి రమ్మన్నాలో పారిపోతున్న జగన్ బ్యాచ్



### రాయలసీమ ద్రోహి జగన్

### రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ నిలిచిపోవడానికి కారకుడు జగనే

### బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ఫైర్

పెనుకొండ

'కమిషన్ల పేరుతో దోచుకోవడానికే రాయలసీమ ఎత్తిపోతల పథకం నిర్మాణానికి జగన్ తెర తీశాడు... ఎన్జీటీ అడ్డుకోవడంతో ఆ కుట్ర విఫలమైంది... 2020 అక్టోబర్ లో రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ నిలిపేయాలంటూ ఎన్జీటీ స్టే ఇస్తే, ఆ తరవాత మూడేళ్ల పాటు అధికారంలో ఉన్న జగన్ ఆ ప్రాజెక్టు గురించి ఎందుకు పట్టించుకోలేదు.... - మిగతా3లో



## యుద్ధం వేళ, ఇరాన్ తాత్కాలిక రక్షణ మంత్రిగా మాజిద్ నియామకం

- ఇజ్రాయెల్, అమెరికా దాడిలో మృతి చెందిన రక్షణ మంత్రి అమీర్
- తాత్కాలికంగా మాజిద్ ఎబ్‌నెల్‌రెజాకు బాధ్యతలు అప్పగించిన ఇరాన్
- ఇస్లామిక్ రెవెల్యూషనరీ గార్డ్ కార్ప్స్‌లో జనరల్‌గా ఉన్న మాజిద్

## టీ20 ప్రపంచకప్‌లో కెనడా ఆడడం సంతోషం కలిగించింది

- భారత్-కెనడా సీఈవోల ఫోరమ్ సమావేశంలో పాల్గొన్న ప్రధాని మోదీ
- టీ20 మ్యాచ్‌లా ఇరు దేశాల బంధం ముందుకు సాగాలని ఆకాంక్ష
- కెనడా ప్రధాని మార్క్ కార్నీతో ద్వైపాక్షిక చర్చలు జరిపిన మోదీ
- భారత్ వేదికగా జరిగిన టీ20 వరల్డ్ కప్‌లో కెనడా పాల్గొనడంపై హర్షం



## ఆ మూడు యుద్ధ విమానాలను కువైట్ పొరపాటున కూల్చింది

- కువైట్ గగనతలంలో పొరపాటున అమెరికా విమానాల కూల్చివేత
- ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీలో పాల్గొన్న మూడు ఎఫ్-15 విమానాలు ధ్వంసం
- ఇరాన్ దాడుల సమయంలో శత్రువులుగా భావించి కాల్పులు
- ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడ్డ ఆరుగురు సిబ్బంది



## గల్ఫ్ దేశాల్లో చిక్కుకుపోయిన వేలాదిమంది భారతీయులు

- వారి భద్రతపై ఆందోళనలు
- తీసుకొచ్చేందుకు కేంద్రం కసరత్తు
- గల్ఫ్ దేశాల్లో నిలిచిపోయిన విమాన సర్వీసులు
- ఆ దేశాల్లో ఇరుక్కుపోయిన వేలాది భారతీయులు
- వారిని స్వదేశానికి తీసుకొచ్చే దిశగా కేంద్రం కసరత్తు





## ట్రంప్ నిర్ణయంతో అమెరికాలో రాజకీయ దుమారం

- ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ ఉమ్మడి దాడులు
- దాడిలో ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ మృతి
- కాంగ్రెస్ ఆమోదం లేకుండానే ట్రంప్ నిర్ణయం
- ట్రంప్ పై సెనేటర్ల విమర్శలు



## భయం వద్దు.. మేమున్నాం

### గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న తెలుగు వారిని క్షేమంగా తీసుకొస్తాం

### మంత్రి కొండపల్లి శ్రీనివాస్

అమరావతి

ఇజ్రాయిల్ - ఇరాన్ దేశాల మధ్య యుద్ధ వాతావరణం కారణంగా, గల్ఫ్ దేశాలలో నెలకొన్న, పరిస్థితుల నేపథ్యంలో ఆయా దేశాల్లో చిక్కుకున్న తెలుగు వారిని క్షేమంగా రాష్ట్రానికి తీసుకొచ్చేందుకు చర్యలు చేపడుతున్నామని, రాష్ట్ర ఎన్.ఆర్.ఐ సాధికారిత వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. ఆయా దేశాల్లో ప్రస్తుతం నెలకొన్న యుద్ధ వాతావరణం కారణంగా కొన్ని విమానాశ్రయాలలో ప్రయాణీకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, ముఖ్యమంత్రి - మిగతా3లో

## కాంట్రాక్టర్లపై మంత్రి అసహనం

- రాజధాని నిర్మాణ పనులు ఆలస్యం
- కాంట్రాక్టు సంస్థలపై మంత్రి నారాయణ ఆగ్రహం
- కాంట్రాక్టు సంస్థలపై ఆగ్రహం వ్యక్తం చేసిన మంత్రి నారాయణ
- పని చేయలేకపోతే వెళ్లిపోవాలని నిర్మాణ సంస్థ ప్రతినిధులపై అసహనం
- లక్ష్యాన్ని నిర్దేశించుకున్నప్పుడు అందుకు తగ్గట్టు పని చేయాలని వివరణ



అమరావతి

రాజధాని నిర్మాణ పనులు ఆలస్యం చేస్తున్నారంటూ కాంట్రాక్టు సంస్థలపై మంత్రి నారాయణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజధాని ప్రాంతంలో పర్యటించిన ఆయన నేలపాడులో నిర్మిస్తున్న గెజిటెడ్ అధికారుల క్వార్టర్స్, గ్రూప్ డి ఉద్యోగుల క్వార్టర్స్?తో పాటు వివిధ నిర్మాణాలు పరిశీలించారు. పని చేయలేకపోతే వెళ్లిపోవాలని నిర్మాణ సంస్థ ప్రతినిధులపై అసహనం వ్యక్తం చేశారు. అంతేకాకుండా షాపూర్ జీ పల్లోంజీ కన్స్ట్రక్షన్ నిర్మాణ సంస్థకు చెందిన ఇద్దరు ప్రతినిధులను పంపించేయాలని మంత్రి నారాయణ ఆదేశించారు. సంస్థ యాజమాన్యం సీఎం చంద్రబాబుకు పనుల ఆలస్యంపై సంజాయిషీ ఇవ్వాలని మంత్రి స్పష్టం చేశారు. - మిగతా3లో



## ఇజ్రాయెల్ ప్రధాని కార్యాలయంపై దాడి చేశాం

- దాడి తర్వాత నెతన్యాహు పరిస్థితి ఏమిటన్నది తెలియదు
- ఇరాన్ సంచలన ప్రకటన
- నెతన్యాహు కార్యాలయంపై ఖైబర్ క్షిపణులతో దాడి చేశామన్న ఇరాన్
- దాడి తర్వాత ఇజ్రాయెల్ ప్రధాని పరిస్థితిపై సస్పెన్స్
- అమెరికా, ఇజ్రాయెల్ దాడులకు ప్రతీకారంగానే విరుచుకుపడుతున్నామన్న ఐఆర్జీసీ

# గల్ఫ్ దేశాల్లో చిక్కుకుపోయిన వారిని క్షేమంగా వెనక్కి తీసుకురండి

-మొదటిపేజీ తరువాయి

సీఎం స్పష్టం చేశారు. మధ్య ప్రాచ్యంలో నెలకొన్న యుద్ధ వాతావరణం కారణంగా గల్ఫ్ దేశాల్లో చిక్కుకుపోయిన ఏపీ వాసులను క్షేమంగా వెనక్కి రప్పించేందుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. సోమవారం ఉండవల్లిలోని క్యాంప్ కార్యాలయంలో ఆర్టీజీఎస్, ఏపీ ఎన్ఆర్టీఎస్ అధికారులతో ఆయన ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. సౌదీ అరేబియా, దుబాయ్, ఖతార్, కువైట్ వంటి దేశాల్లో చిక్కుకున్న ప్రయాణికులను స్వదేశానికి రప్పించేందుకు కేంద్ర ప్రభుత్వం, విదేశాంగ శాఖతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని సీఎం సూచించారు. యుద్ధం, విమాన సర్వీసుల రద్దు కారణంగా ఇబ్బందులు పడుతున్న వారిని వెంటనే గుర్తించి సహాయం అందించాలన్నారు. ఆయా దేశాల్లోని భారతీయ ఎంబసీలతో నిరంతరం టచ్‌లో ఉంటూ సహాయక చర్యలు ముమ్మరం చేయాలని ఆర్టీజీఎస్, ఏపీ ఎన్ఆర్టీఎస్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. గల్ఫ్ దేశాల్లోని తెలుగు వారు ఎవరూ ఆందోళన చెందవద్దని, విమానాశ్రయాలు తిరిగి తెరుచుకుని సర్వీసులు ప్రారంభమయ్యే వరకు సురక్షిత ప్రాంతాల్లో తలదాచుకోవాలని చంద్రబాబు సూచించారు. ఏపీ ప్రభుత్వం వారికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఏపీ ఎన్ఆర్టీఎస్ కోఆర్డినేటర్ల ద్వారా అవసరమైన వారికి తాత్కాలిక వసతి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు.

ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య యుద్ధం కారణంగా విమానాశ్రయాల్లో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని రాష్ట్ర ఎన్నారై శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. బాధితుల కోసం ప్రభుత్వం 24 గంటల పాటు పనిచేసే ప్రత్యేక హెల్ప్‌లైన్ నెంబర్లను ఏర్పాటు చేసింది.

**హెల్ప్‌లైన్ నెంబర్లు: ఫోన్: 0863-2340678**

**వాట్సాప్: 85000 27678**

అన్ని ప్రభుత్వ శాఖల్లో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ వినియోగించుకోవడం ద్వారా పాలనలో సమర్థత మరింత పెంచుకోవాలని సీఎం చంద్రబాబు అధికారులకు సూచించారు. డ్రోన్, సీసీ టీవీ కెమేరాలు, శాటిలైట్ సమాచారాన్ని సమీకృతం చేసి వినియోగించుకునేలా ఒక మెకానిజం తీసుకురావాలని అధికారులకు ఆదేశించారు.




ప్రజలకు ఉత్తమ సేవలు అందించేందుకు, పనితీరు మెరుగు పరుచుకునేందుకు అధికారులు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పర్యటించాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో వరుసగా జరుగుతున్న ప్రమాదాలు, సంఘటనలపై అప్రమత్తంగా ఉండాలని, ముందస్తు జాగ్రత చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

**నిజాయితీ కలిగిన అధికారులకే అవకాశం**

రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకుని ఆర్టీసీ బస్ స్టేషన్లలో తాగునీటికి ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. బస్ స్టేషన్‌కు వచ్చిన దగ్గర నుంచి గమ్యస్థానం చేరే వరకు ప్రయాణం సౌకర్యవంతంగా జరిగేలా పరిస్థితులు ఉండాలన్నారు. ఆర్టీసీ బస్సు సర్వీసులు బావున్నా, బస్ స్టేషన్‌లో సౌకర్యాలు, ఔట్ సోర్సింగ్ సర్వీసులు మెరుగ్గా ఉండేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పుంగనూరు, వెంకటగిరి, పెనుకొండ, ప్రొద్దుటూరు, ఎమ్మిగనూరు, శ్రీకాళహస్తి బస్ స్టేషన్‌లో తాగునీరు, టాయిలెట్స్, ఫ్యాన్స్, సీటింగ్ ఏరియాపై ప్రయాణికుల నుంచి అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. దీపం పథకం కింద ఇస్తున్న గ్యాస్ సిలిండర్ల డెలివరీకి డబ్బులు వసూలు చేయకుండా కఠినంగా వ్యవహరించాలని సీఎం స్పష్టం చేశారు. పెన్షన్ల పంపిణీలో ఎలాంటి లోటుపాట్లు జరగకుండా అట్టడుగు స్థానంలో ఉన్న స్వర్ణ గ్రామాలు, స్వర్ణ వార్డులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రభుత్వం దగ్గరున్న సమాచారం కాకుండా, అదనపు సమాచారం కోసం మాత్రమే ఇకపై సర్వేలు జరపాలి తప్ప, పదేపదే ఒకేరకమైన సమాచారం కోసం ప్రజలను, ప్రభుత్వ సిబ్బందిని ఇబ్బంది పెట్టవద్దని అధికారులకు ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీచేశారు. రాష్ట్రంలో వాట్సప్ మనమిత్ర సేవలను మరింత విస్తృతం చేసినట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. వాట్సప్ సేవల సంఖ్యను 953కి పెంచినట్టు తెలిపారు. వీటన్నింటినీ సులభంగా వినియోగించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సీఎం దిశానిర్దేశం చేశారు. రిజిస్ట్రేషన్ శాఖలో స్లాట్ బుకింగ్, డిజిటల్ సేవలు, సిబ్బంది ప్రవర్తనపై సంతృప్తి వ్యక్తమైందని అధికారులు సీఎంకి వివరించారు. అవినీతికి తావులేకుండా రాష్ట్రంలోని మొత్తం 295 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో నిజాయితీ కలిగిన అధికారులకే అవకాశం ఇవ్వాలని చెప్పారు. వాట్సప్ మనమిత్ర సేవలు వినియోగించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని నూటికి నూరు శాతం వాట్సప్ సేవల వినియోగం జరగాలని తేల్చిచెప్పారు.

# ఏపీలో కొత్త రాజకీయ పార్టీ

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో రెడ్డి సామాజిక వర్గం కొత్త రాజకీయ వేదిక కోసం ఆలోచిస్తున్నదా అనే ప్రశ్న తాజాగా చర్చకు వస్తోంది. వచ్చే ఎన్నికల నాటికి తమకు ప్రత్యేక రాజకీయ పార్టీ అవసరమనే భావన కొంతమంది నేతల్లో బలపడుతున్నట్టు సమాచారం. ఈ దిశగా రాష్ట్రంలోని సీమ ప్రాంతం తో పాటు నెల్లూరు ప్రాంతానికి చెందిన నాయకులు చర్చలు జరుపుతున్నారని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. 2019 ఎన్నికల్లో వైఎస్ జగన్ నాయకత్వంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రెడ్డి వర్గం పెద్దఎత్తున మద్దతు ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే తరువాతి కాలంలో తమకు తగిన ప్రాధాన్యం దక్కలేదనే భావన ఆ వర్గంలో పెరిగిందని అంటున్నారు. కొన్ని నియోజకవర్గాల్లో రెడ్లకు ఇవ్వాల్సిన అవకాశాలు ఇతర వర్గాలకు కేటాయించారనే అసంతృప్తి వ్యక్తమైంది. అలాగే పరిశ్రమలు, వ్యాపార రంగాల్లో ఉన్న ప్రముఖులను కూడా ప్రభుత్వం ప్రోత్సహించలేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. 2024 ఎన్నికల ఫలితాల తర్వాత పరిస్థితి మరింత మారిందని విశ్లేషకులు అంటున్నారు. పార్టీ ఓటమి అనంతరం రెడ్డి వర్గంతో ప్రత్యేక సమావేశాలు జరగకపోవడం, వారి సమస్యలపై చర్చలు లేకపోవడం అసంతృప్తికి దారితీసిందని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో తమకు సొంత రాజకీయ వేదిక ఉండాలనే ఆలోచన కొంతమంది నాయకుల్లో బలపడుతోంది. మరోవైపు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బాధ్యతలు చేపట్టిన వైఎస్ షర్మిల వైపు కూడా కొంత ఆశతో చూసినప్పటికీ, ఆమె రాజకీయ వ్యూహాలు భిన్నంగా ఉండటంతో పెద్దగా ఆకర్షణ కలగలేదని అంటున్నారు. తెలుగుదేశం పార్టీలో కూడా రెడ్డి వర్గానికి ప్రాధాన్యం ఉందని చెప్పినా, క్షేత్రస్థాయిలో ఆశించినంత స్థాయి లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. భారతీయ జనతా పార్టీ పై హిందుత్వ ముద్ర ఉండటంతో అందరూ ఆ దిశగా వెళ్లడం లేదని చెబుతున్నారు. జనసేన పార్టీ విషయంలో కూడా పెద్ద ఎత్తున మద్దతు కనిపించడం లేదని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. ఈ పరిణామాల మధ్య తెలంగాణ లో నివసిస్తున్న ఏపీకి చెందిన రెడ్డి నాయకులతో కూడా సంప్రదింపులు జరుగుతున్నట్టు సమాచారం. త్వరలో హైదరాబాద్ లో విస్తృత స్థాయి చర్చలు నిర్వహించే ఆలోచన ఉందని చెబుతున్నారు. ఒకవేళ కొత్త పార్టీ ఆవిర్భవిస్తే రాష్ట్ర రాజకీయ సమీకరణాలు మారే అవకాశముందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అయితే ఈ అంశంపై అధికారిక ప్రకటన ఏదీ వెలువడలేదు. కాంగ్రెస్ పార్టీ అంటేనే రెడ్డి సామాజిక



వర్గం. అంతలా ఉండేది ఆ పార్టీలో సామాజిక వర్గ ప్రభావం. అటువంటి కాంగ్రెస్ పార్టీ ఒడిదుడుకులు ఎదుర్కొంటున్న తరుణంలో.. వైయస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ బాధ్యతలు తీసుకున్నారు. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు సుదీర్ఘ పాదయాత్ర చేశారు. రాజశేఖర్ రెడ్డి నాయకత్వం కింద రెడ్డి సామాజిక వర్గమంతా పనిచేసింది. దీంతో 2004లో తొలిసారిగా అధికారంలోకి వచ్చింది. 2009లో సైతం రెండోసారి అధికారం చేపట్టింది కాంగ్రెస్ పార్టీ. దానికి ముమ్మాటికి కారణం రెడ్డి సామాజిక వర్గం మద్దతు. రాజశేఖర్ రెడ్డి మరణంతో రెడ్డి సామాజిక వర్గమంతా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గూటికి చేరింది. ఆ సామాజిక వర్గమంతా జగన్మోహన్ రెడ్డిని ఓన్ చేసుకున్నారు. కానీ ఆయన అనుకున్న స్థాయిలో రెడ్డి సామాజిక వర్గానికి ప్రాధాన్యం ఇవ్వలేదు. రెడ్డి సామాజిక వర్గం నియోజకవర్గాల్లో సైతం ఇతరులకు అవకాశాలు కల్పించారు జగన్మోహన్ రెడ్డి. తన ఐదేళ్ల పాలనలో రెడ్డి సామాజిక వర్గానికి ప్రత్యేకంగా ఒనగూరే ప్రయోజనాలు లేకుండా పోయాయి. దీంతో ఆ సామాజిక వర్గం మొన్నటి ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి సహాయ నిరాకరణ చేసింది. అయితే ఓటమి తర్వాత కూడా జగన్మోహన్ రెడ్డి వైఖరిలో మార్పు రావడం లేదు. రెడ్డి సామాజిక వర్గం విషయంలో ప్రత్యేక ఆలోచనలు చేయడం లేదు. ఈ పరిస్థితుల్లో తమకోసం ఒక ప్రత్యేక రాజకీయ పార్టీ ఏర్పాటు చేయాలన్న నిర్ణయానికి రెడ్డి సామాజిక వర్గం ప్రముఖులు వచ్చినట్లు తెలుస్తోంది. హైదరాబాద్ వేదికగా ఇందుకు సంబంధించి సన్నాహక సమావేశాలు నిర్వహించేందుకు రెడ్డి సామాజిక వర్గం ప్రముఖులు నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఒక ప్రత్యేక అజెండాతో ముందుకు సాగుతూ.. ఎన్నికల సమయానికి కలిసివచ్చే రాజకీయ పార్టీలతో ముందడుగు వేసేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే రెడ్డి సామాజిక వర్గానికి సంబంధించి రాజకీయ పార్టీ ఏర్పాటుకు మరికొద్ది నెలలో ఒక తుది రూపు వచ్చే అవకాశం ఉంది. చూడాలి మరి ఏం జరుగుతుందో?కానీ రెడ్డి సామాజిక వర్గంలో జరుగుతున్న చర్చలు మాత్రం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఒకవేళ ఆ వర్గం ఏకమై కొత్త దిశగా అడుగులు వేస్తే, అది ముఖ్యంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి సవాల్‌గా మారే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

# కాణిపాక ఆలయానికి మహర్దశ

**కాకినాడ :** ఏపీలో ప్రముఖ పుణ్యక్షేత్రం చిత్తూరు జిల్లా కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి ఆలయానికి మహర్దశ పట్టనుంది. స్వామి వారి ఆలయంలో ప్రస్తుతం ఉన్న గోశాలతో పాటు కొత్తగా మరో గోశాల ఏర్పాటు కానుంది. అందుకు 10 ఎకరాల భూమిని కొనుగోలు చేసి గోశాలను ఏర్పాటు చేయనున్నట్లు పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీ మోహన్ వెల్లడించారు. ఆలయ ఛైర్మన్ ఎం.మణి నాయుడుతో కలిసి పరిపాలన భవనంలోని సమావేశ మందిరంలో పాలకమండలి సమావేశం నిర్వహించారు .అందుకు సంబంధించిన వివరాలను మీడియాకు తెలియజేశారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి తయారు చేసిన రూ.141.65 కోట్ల ఆలయ బడ్జెట్ అంచనాలకు కమిటీ సభ్యులు ఆమోదం తెలిపారు. తవణంపల్లె మండలం కె.పట్నం వద్ద ఆలయానికి 18.60 ఎకరాల భూమిని కేటాయిస్తూ ఇటీవల ఏపీ ప్రభుత్వ కేబినేట్ తీసుకున్న నిర్ణయంపై సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. దాంతో పాటుగా ఆలయంలో భూగర్భ విద్యుత్తు వ్యవస్థను ఏర్పాటు చేయడానికి సభ్యులు ఏకగ్రీవ తీర్మానం చేసినట్లు వెల్లడించారు. కాంట్రాక్ట్ బేసిస్ కింద పని చేస్తున్న 109 మంది ఉద్యోగులను యథావిధిగా పాత పద్ధతిలో పని చేసేలా చర్యలు తీసుకోవాలని దేవాదాయశాఖ కమిషనర్‌కు ఆలయ కమిటీ తరపున లేఖ రాస్తామని వివరించారు. ఇక తిరుమలలోని అన్నమయ్య భవనంలో శనివారం (ఫిబ్రవరి 28) టీటీడీ ధర్మకర్తల మండలి సమావేశం జరిగింది. ఒంటిమిట్టలో 108 అడుగుల జాంబవంతుడి విగ్రహం, డ్రై ఐలాండ్ నిర్మాణానికి రూ.20.17 కోట్లు మంజూరు చేస్తూ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. టీటీడీ ఆలయాల్లో పరిచారకులుగా పనిచేస్తున్న 51 మందికి అర్చకులుగా పదోన్నతి కల్పించే విషయమై ఏపీ ప్రభుత్వానికి నివేదించాలని డిసైడ్ అయ్యారు. దేశవ్యాప్తంగా ఉన్న టీటీడీ ఆలయాలు, ఆసుపత్రులు, సత్రాలు, కల్యాణ మండపాల భద్రతను పర్యవేక్షించేందుకు తిరుపతిలోని పరిపాలన భవనంలో ప్రత్యేకంగా కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేయనున్నారు. అందుకు రూ.10.75 కోట్లు ఖర్చు చేయనున్నారు. అలిపిరి తనిఖీ కేంద్రంలో రూ.8 కోట్లతో నూతన ఎక్స్-రే బ్యాగేజ్ స్కానర్లు, డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్లు ఏర్పాటు చేసేందుకు నిర్ణయం తీసుకున్నారు.

## భయం వద్దు.. మేమున్నాం

-మొదటిపేజీ తరువాయి

నారా చంద్రబాబు నాయుడు, సంబంధిత శాఖ మంత్రిగా తాను ఎప్పటికప్పుడు పరిస్థితి పర్యవేక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ నాన్ రెసిడెంట్ తెలుగు సొసైటీ(ఏపీఎన్నార్టీ) ఇబ్బందుల్లో ఉన్న ప్రవాసాంధ్రులకు అవసరమైన సహాయం చేసేందుకు గాను, గల్ఫ్ దేశాలలో ఉన్న ఏపీ ఎన్నార్టీ కోఆర్డినేటర్లను అప్రమత్తం చేసి, స్థానికంగా ఉన్న తెలుగు కుటుంబాల సహకారంతో తాత్కాలిక వసతి, భద్రత అవసరమైన సహాయం అందించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఏపీ ఎన్నార్టీ అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితిని మానిటర్ చేస్తూ, కోఆర్డినేటర్లతో సంప్రదింపులు జరుపుతున్నారని మంత్రి తెలిపారు. స్థానికంగా ఉన్న ఇండియన్ ఎంబసీ సేవలను, అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ నంబర్లను వినియోగించుకోవాలని మంత్రి సూచించారు. గల్ఫ్ దేశాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారు తమ వివరాలను క్రింది ఏపీ ఎన్నార్టీఎస్ 24/7 హెల్ప్ లైన్ 0863-2340678, వాట్సాప్: o91 85000 27678 నెంబర్లకు తెలియజేయవచ్చని వెల్లడించారు.

## అసెంబ్లీకి రమ్మన్నా లో పారిపోతున్న జగన్ బ్యాచ్

-మొదటిపేజీ తరువాయి

ఇదే విషయమై ఆనాడే జగన్ ను వైసీపీ శ్రేణులు నిలదీసి ఉంటే... రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తయ్యి ఉండేది..' అని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ నిలిచిపోవడానికి ముమ్మాటికీ జగనే కారణమని, రౌండ్ టేబుళ్ల సమావేశాలంటూ ఇప్పుడు వైసీపీ శ్రేణులు చేస్తున్నదంతా డ్రామాలేనని విమర్శించారు. రాయలసీమను అన్ని రంగాల్లోనూ ముందంజలో ఉండేలా సీఎంచంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారన్నారు. శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ క్యాంపు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పేరుతో వైసీపీ నాయకులు, కార్యకర్తలు డ్రామాలు ఆడుతున్నారన్నారు. వారి రౌండ్ టేబుళ్ల సమావేశాల డ్రామాలు ప్రజలు గుర్తించారని, వైసీపీ కుట్రలను పట్టించుకునే పరిస్థితుల్లో లేరని అన్నారు. కమిషన్ల కక్కుర్తి కోసం ఎటువంటి అనుమతులు లేకున్నా, రాయలసీమ ఎత్తిపోతల పథకానికి తన హయాంలో జగన్ ప్రారంభానికి సిద్ధమయ్యారన్నారు. తెలంగాణాలో అధికారంలో ఉన్న ఆనాటి బీఆర్ఎస్ నాయకులు ఎన్జీటీకి వెళ్లడంతో, ఎత్తిపోతల పథకానికి కోర్టు అడ్డు చెబుతూ, ప్రాజెక్టు పనులు నిలిపేయాలని 2020న ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. దీంతో రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు ఎక్కడవక్కడ నిలిచిపోయాయన్నారు. కోర్టు ఉత్తర్వుల తరవాత జగన్... రాష్ట్రంలో మరో మూడేళ్లు అధికారంలో ఉన్నారన్నారు. కనీసం ఆయన రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు ప్రారంభానికి ఎటువంటి చర్యలూ తీసుకోలేదని మంత్రి సవిత విమర్శించారు. జగన్ రాయలసీమ ద్రోహి అని మంత్రి సవిత తీవ్రంగా మండిపడ్డారు. ప్రస్తుతం రాయలసీమకు తాగు, సాగునీరందించిన ఘనత సీఎం చంద్రబాబుదేనన్నారు. వైసీపీ నాయకుల పొలాలకు నీరు వస్తుందంటే అది కూడా సీఎం చంద్రబాబు చలవేనని మంత్రి సవిత స్పష్టంచేశారు.

## కాంట్రాక్టర్లపై మంత్రి అసహనం

-మొదటిపేజీ తరువాయి

లక్ష్యాన్ని నిర్ధేశించుకున్నప్పుడు అందుకు తగ్గట్టు నిర్మాణ సంస్థలు పని చేయాలని తెలిపారు. అలా పనులు చేయకుంటే ప్రభుత్వపరంగా గట్టిగా అడిగి తీరుతామని వివరించారు. వైఎస్సార్సీపీ అమరావతిపై చేసే విమర్శలు అర్థరహితమన్న మంత్రి నారాయణ, నిరాధార ఆరోపణలను ప్రజలు నమ్మే పరిస్థితిల్లో లేరని ఎద్దేవా చేశారు. ఉద్యోగులకు నిర్మిస్తున్న 4,026 గృహాలు వివిధ దశల్లో ఉన్నాయని వెల్లడించారు. మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టామని, గత ప్రభుత్వం మూడు ముక్కలాట ఆడకుండా ఉంటే ఈ పాటికి అన్నీ అందుబాటులోకి వచ్చేవని విమర్శించారు.

**రాజధాని నిర్మాణ పనుల్లో వేగం**

గత 3 నెలలో రాజధానిలో నిర్మాణం పనులు వేగం పుంజుకున్నాయని మంత్రి నారాయణ తెలిపారు. ఆదివారం ఏపీ రాజధాని అమరావతిలో ఏపీ జ్యుడీషియల్ అకాడమీ కార్యాలయ నిర్మాణ పనులకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ చేతులమీదుగా శంకుస్థాపన జరిగింది. ప్రస్తుతం హైకోర్టుకు సమీపంలో నిర్మించనున్న ఏపీ హైకోర్టు అతిథి గృహం, క్లబ్ భవనాల నిర్మాణాలకు సైతం శంకుస్థాపన చేశారు. మూడేళ్లలో పూర్తి చేస్తామన్న మంత్రి: రాబోయే 3 ఏళ్లలో పరిపాలనకు సంబంధించిన భవనాలు అందుబాటులోకి తెస్తామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. రహదారులు పనులు 3 నెలల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి అన్నారు. ఈసారి వర్షాకాలంలో నిర్మాణ పనులకు ఇబ్బంది లేకుండా భూగర్భ పనులను ముందుగానే పూర్తి చేస్తామని నారాయణ స్పష్టం చేశారు. "అమరావతి రాజధాని ప్రాంతంలో గెజిటెడ్ అధికారుల క్వార్టర్స్, గ్రూపు డి ఉద్యోగుల క్వార్టర్స్ కు సంబంధించి నిర్మాణ పనులు సాగుతున్నాయి. ఉద్యోగులకు నిర్మిస్తున్న మొత్తం 4,026 గృహాలు వివిధ దశల్లో ఉన్నాయి. మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించాం. గత 3 నెలలో రాజధానిలో నిర్మాణం పనుల్లో వేగం పుంజుకుంది. రహదారులు పనులు 3 నెల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఈసారి వర్షాకాలంలో నిర్మాణ పనులకు ఇబ్బంది లేకుండా భూగర్భ పనులను ముందుగానే పూర్తిచేస్తాం"-నారాయణ, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి

## కళాకారులకు చేయూతగా చిత్రిక

## 20 ఏళ్లుగా సేవలందిస్తున్న విజయ స్విత

ఎక్కువ మంది మహిళలు వ్యవసాయం తర్వాత చేనేత రంగంలోనే ఎక్కువగా జీవనోపాధి పొందుతున్నట్లు సంబంధిత అధికారులు తెలుపుతున్నారు. కానీ మార్కెటింగ్ సదుపాయాలు సరిగ్గా లేకపోవడం వల్ల, విదేశీ వస్త్రాల ధాటికి స్వదేశీ కళాకారులు వెనకబడుతున్నట్లు తెలుస్తుంది. అందుకే, చేనేత రంగంలో ఉపాధి పొందుతున్న వాళ్లకు అండగా నిలవాలన్న ఉద్దేశంతో చిత్రిక (క్రియో) ఫౌండేషన్ ప్రారంభమయ్యింది. ఈ సంస్థ మహిళా సాధికారతే లక్ష్యంగా 20 ఏళ్లుగా సేవలందింది. ఆ సంస్థ గురించి ఈ కథనం ద్వారా తెలుసుకుందాం. విజయ స్విత గ్రంథి ఐఆర్ఎంఏ (ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ మేనేజ్‌మెంట్ ఆనంద్) లో 2005లో గ్రాడ్యుయేషన్ పూర్తిచేసి క్షేత్రస్థాయిలో పని చేయడం ప్రారంభించారు. ఆ క్రమంలోనే కళాకారులకు సరైన ఆదాయ మార్గాలు, గుర్తింపు లేకపోవడం గమనించారామె. కళతోపాటు కళాకారులకూ ప్రాధాన్యం ఇవ్వాలని ఆమె అభిప్రాయపడ్డారు. అందుకే వాళ్ల అభివృద్ధినే లక్ష్యంగా చేసుకుని ఒక ఫౌండేషన్ నడిస్తే బాగుంటుందన్న ఆలోచనతో అవకాశాల కోసం వెతకడం మొదలుపెట్టారు విజయ స్విత గ్రంథి. అయితే దీన్ని స్థాపించడం కోసం క్షేత్రస్థాయిలో ఆమె ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇంతకుముందు కొన్ని సంస్థలు ఈ ఉద్దేశంతోనే పని చేస్తామని చెప్పి కొద్ది రోజులు గడిచాక కనుమరుగైన ఘటనలు ఉన్నాయి. ఆ కారణంగా కళాకారులెవ్వరూ వీరిని నమ్మడానికి సిద్ధంగా లేరు. ఆ సమయంలో వీరు పలు సమావేశాలు పెట్టి తమ లక్ష్యం గురించి వివరించడంతో చిత్రికలో భాగం కావడానికి కళాకారులు సిద్ధమయ్యారు.

**10 మంది కళాకారులతో మొదలు**

హస్తకళ, నేత రంగాలలో మనకు పైకి కనపడని కష్టం చేసేవాళ్లందరూ మహిళలే. నూలు వడకడం, రంగులద్దడం, డిజైన్ల నిర్ణయించడం, బిన్లు చుట్టడం, వంటి ఎన్నో కీలకమైన పనుల్లో మహిళలు ముఖ్యమైన వాటిల్లో భాగమవుతున్నారు. అయినప్పటికీ ఇది ఎన్నో ఏళ్లుగా పురుషాధిక్య రంగంగానే కొనసాగింది. మహిళలు శ్రమకే పరిమితమయ్యారు. అందుకే విజయ స్విత అలాంటివారందరికీ సంస్థాగత మద్దతు అందించాలని నిర్ణయం తీసుకున్నారు. చిత్రిక ఫౌండేషన్ కార్యకలాపాలు పొందూరులో 10 మంది కళాకారులతో మొదలయ్యాయి.

**దేశంలోనే మొట్టమొదటిది:**

అది ప్రారంభమైన నాటి నుంచి ఆమె ఎప్పుడూ వెనుదిరిగి చూసింది లేదు. కళాకారుల కళకు రంగులద్దుతూ వారిని చిన్నపాటి సమూహాలుగా ఏర్పాటు చేయడం మొదలెట్టారు. నైపుణ్యాలు ఉన్న వెనకబడిన మహిళలకు, ఆసక్తి ఉన్న వాళ్లకి ప్రాధాన్యం ఇవ్వడం ప్రారంభించారు. అలా ఒక సంవత్సర కాలం లోపే శ్రీకాకుళంలో 4 బృందాలను ఏర్పాటు చేశారు. మార్కెటింగ్, ఆధునికతను అందిపుచ్చుకోవడం, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా విక్రయించడం, ఎగ్జిబిషన్లలో పాల్గొనడం వంటి అనేకమైన నైపుణ్యాలను వారికి నేర్పారు. వాళ్లందరినీ కలిపి 2006లో ఒక సహకార సంఘంగా మార్చేశారు విజయ. ఆపైన ఈ సంఘం క్రయవిక్రయాలు దేశవ్యాప్తం అవ్వాలని వంశధార వీవర్స్‌ను ఉత్పత్తిదారు కంపెనీగా మలిచారు. చిత్రిక ఫౌండేషన్ సేవల్ని ఆసరాగా చేసుకుని గోదావరి విమెన్ వీవర్స్ సర్వీసెస్ ప్రొడ్యూసర్ కంపెనీ ఏర్పడింది.

### బిజెపి మండల ఓబీసీ ప్రెసిడెంట్ బి లోకేష్ చంద్రగ్రహణం కారణంగా మారేడుమిల్లి మండలంలో ఉన్న హిందూ దేవాలయాలన్నీ ద్వారాలు మంగళవారం 3 తారీకు మూసి వేయబడతాయి భక్తులు గమనించాలి



**మార్చి02: ప్రజా జ్యోతి రిపోర్టర్: బి లోకేష్ :** చంద్రగ్రహణం కారణంగా 2026 మార్చి 3వ తేదీ (మంగళవారం) నాడు గోవిందగిరి, రంప చోడవరం లోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంను ఉదయం 9.00 గంటల నుండి సాయంత్రం 7.30 గంటల వరకు మూసివేయడం జరుగుతుందని తెలియజేయడమైనది.మార్చి 3వ తేదీ సాయంత్రం 3.20 గంటలకు చంద్రగ్రహణం ప్రారంభమై 6.47 గంటలకు పూర్తవుతుంది. సంప్రదాయం ప్రకారం గ్రహణానికి 6 గంటల ముందుగా ఆలయ తలుపులు మూసివేయడం జరుగుతుంది.సాయంత్రం 7.30 గంటలకు ఆలయ తలుపులు తిరిగి తెరిచి, ఆలయ శుద్ధి, పుణ్యహవచనం నిర్వహించిన అనంతరం రాత్రి 8.30 గంటల నుండి భక్తులకు శ్రీవారి దర్శనం పునఃప్రారంభం చేయబడుతుంది.చంద్రగ్రహణం కారణంగా మార్చి 3వ తేదీన నిర్వహించాల్సిన కార్యక్రమాలు అన్నీ రద్దు చేయబడినవి .కావున భక్తులందరూ ఈ విషయాన్ని గమనించి తమ దర్శన, యాత్ర ప్రణాళికలను అనుగుణంగా సర్దుబాటు చేసుకోవాలని ఆలయ అర్చకులు పార్ధు స్వామి మరియు మణికంఠ స్వామి తెలియజేశారు.ఈ విషయాన్ని ఈ రూప్ సాయి మరియు ఢిల్లీ ప్రసాద్ టెంపుల్ ఇన్స్పెక్టర్ వారు తెలియజేసారు.

## చిట్టి చేతులు.. పెద్ద ఆవిష్కరణలు



**పెద్దవడుగూరు మార్చి 2ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** జాతీయ సైన్సు దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫిబ్రవరి 28న ఓ ప్రైవేట్ పాఠశాలలో కార్యక్రమాన్ని నిర్వహించారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు వివిధ రకాల శాస్త్రీయ ప్రయోగాలు, సృజనాత్మక ప్రాజెక్టులను ప్రదర్శించి అందరిని ఆకట్టుకున్నారు. ఓ ప్రైవేట్ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ ను న్యాయనిర్ణేతలుగా మండల విద్యాశాఖ అధికారులు రాముడు, గురు ప్రసాద్ సందర్శించి విద్యార్థుల ప్రతిభను ప్రశంసించారు. అందులో భాగంగా సోమవారం లక్షుంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ప్రధానోపాధ్యాయుడు శేషాచలం మొదటి బహుమతి రమ్య ఏడవ తరగతి, లోకేష్ 8వ తరగతి మరియు గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు శేషాచలం మాట్లాడుతూ దేశ అభివృద్ధి విజ్ఞాన శాస్త్రంతోనే సాధ్యమని పేర్కొన్నారు. విద్యార్థులు చిన్నప్పటి నుంచే శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. గెలుపొందిన విద్యార్థులను ఉపాధ్యాయుల బృందం కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు సంపూర్ణ చంద్రగ్రహణం.



**కోవెలకుంట్ల ప్రజా జ్యోతి మార్చి = 2 (యస్. భాస్కర్ రిపోర్టర్ ) :**తేదీ 3- 3- 2026 మంగ్లవారం ఫాల్గుణ శుద్ధ పౌర్ణమి .గ్రహణ స్పర్షకాలం -మ గం 3-19 ని లకు ఈ గ్రహణం పుబ్బ నక్షత్రం సింహ రాశిలో సంభ వించ్చును సింహ రాశివారు ఈ గ్రహణం చూడరాదు గర్భిణీ స్త్రీలు గ్రహణ సమయంలో ప్రశాంతంగా ఉండుట మంచిది మేషం--కర్కాటకం--సింహం--కన్యా---వృర్శికం--ధనుస్సు--కుంభం--మీనం. ఈ రాశులయందు చంద్రగ్రహణ ప్రాణోపం ఉంటుంది కావున మరుసటి రోజున తగిన గ్రహణ శాం తి చేసుకొనవలయును గ్రహణ శాంతికి కావలసిన వస్తువులు (1)వెండి చంద్రబింబం (2)బియ్యం (3)వెండి నాగబింబం (4) తెల్లటి టవాల (5)రాగి పాత్ర (6)పాలు ( 7)ఆవు నేయి( 8)పెరుగు (9)తమలపాకులు వక్కలు (10)పండ్లు సంభావణ మంత్ర యుక్తంగా బ్రాహ్మణునికి ధానం చేసిన గ్రహణ కాల దోషం తొలగి ఆయురారోగ్యాలతో అష్టైశ్వరాలతో వర్దించగలరు అని శివ భక్తుడు తంబల్ల మహేశ్వరయ్య పెర్కోన్నారు

## విజయ్ ప్రసాద్"అను నేను"!..

### హెచ్.పి.గ్యాస్ కంపెనీ"వితరక్ ఆధ్వర్యంలో!..



**వి.ఆర్.పురం,మార్చి2(ప్రజాజ్యోతి)** విజయ్ ప్రసాద్ అనునేను మీఇంటివద్దే హెచ్.పి గ్యాస్ కంపెనీ "వితరక్" ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహిస్తున్నామని మెకానిక్ ఇన్స్పెక్టర్ ఇంచార్జీ విజయ్ ప్రసాద్,వివరించారు. సోమవారం,రేఖపల్లి పంచాయతీలో తనిఖీలు నిర్వహిస్తున్న సందర్భంగా ఆయన ప్రజాజ్యోతితో మాట్లాడుతూ! హెచ్ .పి,కంపెనీ ఆదేశానుసారం ముందస్తు జాగ్రత్తల్లో భాగంగా 5 ఏళ్లకు ఒకసారి ప్రమాదాలు జరగకుండా కంపెనీ ముందస్తు చర్యలు తీసుకుంటుందని సూచించారు.ఐదు సంత్సరాలకు ఒక్కసారి మీఇంటివద్దకు వస్తామని,రెగ్యులేటర్ గ్యాస్ పైపు వాడు విధానం వివారిస్తామని చెప్పారు. తనిఖీ నిర్వాహణకు,గ్యాస్ పైపు కొత్తది మార్చినందుకు 360/- రూపాయలు చెల్లించాలని కోరారు.ఈ గ్యాస్ పైపు వల్ల ఏదైనా ప్రమాదం సంభవిస్తే హెచ్.పి,గ్యాస్ కంపెనీ నుండి ప్రమాద భీమా వర్తిస్తుందని వరరామచంద్రాపురం మండల ప్రజలు గమనించాలని విజ్ఞప్తి చేశారు.తప్పనిసరిగా ప్రతీ ఒక్క హెచ్.పి గ్యాస్ వినియోగదారుడు తనిఖీ చేయించుకోవాలని కోరారు.ఈ తనిఖీ కార్యక్రమంలో జూనియర్ మెకానిక్ లు సాయి కిరణ్,రాజేష్,సత్య,సాయి భద్రం తదితరులు పాల్గొన్నారు.

## గొందికొత్తపల్లి గ్రామంలో ముద్రగడ పర్యటన



**కాకినాడ జిల్లా మార్చి 02 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) :** ప్రతిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం గొంది కొత్త పల్లి గ్రామంలో అప్పికొండ నాగమ్మ ఈరోజు మృతి చెందంతో ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముద్రగడ గిరిబాబు వారి నివాసనికి చేరుకుని నాగమ్మ మృతి పట్ల తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ కార్యక్రమంలో స్థానిక వైసీపీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకువెళ్తాము.

### 240 పనుల్లో 235 పనులు పూర్తి.నిరంతరం ప్రజల్లోనే ఉంటాం.

### వారం రోజుల్లో మిగతా పనులు కూడా పూర్తిచేస్తాం.

### కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి



**మార్చి 02 నెల్లూరు జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి:** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 27వ డివిజన్, చంద్రమౌళి నగర్, 7వ వీధిలో 40 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను కార్పొరేషన్ అధికారులతో కలసి పరిశీలించిన టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 27వ డివిజన్ అభివృద్ధికి 1 కోటి 80 లక్షల రూపాయల నిధులు కేటాయించాము. స్థానిక ప్రజల సూచనలు, అభ్యర్థన మేరకే అభివృద్ధి పనులు జరుగు తున్నాయి. చెప్పిన మాట ప్రకారం 60 రోజుల్లో 240 పనులు పూర్తి చేసి, మర్చి 3వ వారంలో కూటమి నాయకుల సమక్షంలో ప్రజలచేతే ప్రారంభోత్సవాలు చేయిస్తాం. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలో, నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సారథ్యంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో 100 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. నెల్లూరు రూరల్ అభివృద్ధికి తోడ్పాటునిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారికి, యువనేత నారా లోకేష్ గారికి, జిల్లా మంత్రులు పొంగూరు నారాయణ గారికి, ఆనం రామ నారాయణ రెడ్డి గారికి, నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారికి, శాసనమండలి సభ్యులు మరియు జిల్లా అధ్యక్షులు బీద రవిచంద్ర గారికి, నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి గారి పక్షాన, నెల్లూరు రూరల్ ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. పై కార్యక్రమంలో క్లస్టర్ ఇంఛార్జ్ మన్నెం పెంచల నాయుడు, స్థానిక కార్పొరేటర్ భీమినేని మురహరి, టీడీపీ నాయకులు ఉప్పు భాస్కర్,వేణుంబాక సుధాకర్ రెడ్డి, అలహరి విజయ్, రమణయ్య, కుమార్, మోహన్, రమణ, భరత్, సాజిద్, సుబ్రహ్మణ్యం, అరవింద్, ప్రణీత్, కుమార్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం



**(ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి మార్చి 2) :** అనంతపురం జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి నాగరాజు ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి చట్టాన్ని వికసిత్ భారత్ గ్యారంటీ ఆఫ్ రోజ్ గార్ మరియు అజీవిక మిషన్ గ్రామీణ్ (వి.బి.జి - రాంజీ) గా పేరు మార్పు చేయడంతో ఈ చట్టాన్ని మరింతగా నీరుగార్చే కొన్ని సవరణతో కేంద్ర ప్రభుత్వం డిసెంబర్ 16న పార్లమెంట్ ఉభయ సభలలోను బిల్లును ప్రవేశపెట్టి తగిన చర్చకు అవకాశం ఇవ్వకుండానే విపక్షాల అభ్యంతరాలను పరిగణలోకి తీసుకోకుండానే ఆగమేఘాల మీద డిసెంబర్ 18వ తేది నాటికి చట్ట రూపంలో తీసుకొచ్చారు.

గతంలో ఉన్న ఉపాధి హామీ చట్టం ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రకటిత లక్ష్యపు దరిదాపుల్లోకి కూడా చేరుకోకపోయినప్పటికీ ఎన్నో అవకతవకలు, లోటుపాట్లతో నిండా అవినీతిలో కూరుకుపోయినప్పటికీ దేశంలోనే గ్రామీణ, ఆదివాస ప్రాంతాల ప్రజానీకానికి ఏదో మేరకు ఉపశమనంగా పనిచేస్తున్న ఈ పథకాన్ని సైతం కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం మరింతగా నీరుకారుస్తుంది అని తెలిపారు.

గతంలో కేంద్రం 90% రాష్ట్రం 10%

ఉపాధి హామీ పథకంలో చెల్లించాల్సిన వేతనాలను ఇప్పటివరకు 90% కేంద్రం 10% ఆయా రాష్ట్రాలు భరిస్తుండగా ప్రస్తుత చట్టంలో 60% ఖర్చు మాత్రమే కేంద్ర భరిస్తామంటూ రాష్ట్రాలపై మరింత భారాన్ని ఈ నూతన సవరణ చట్టం మోపుతున్నది. అంతేకాక రాష్ట్రాలు తాము నిర్ణయించుకున్న పనులను ఉపాధి హామీ పథకం ద్వారా చేయడానికి ఉండే అవకాశాన్ని కూడా కేంద్రం ఈ చట్టం ద్వారా గుంజివేసుకుంటుంది. ఆ విధంగా రాష్ట్రాలపై పెత్తనం చెలాయించదల్చుకున్నది.

**వ్యవసాయ సీజన్లో నిలిపివేత**

వ్యవసాయ పనులలో యంత్రాల వినియోగం, కాంట్రాక్టు పని పద్ధతులు పెరుగుతున్న కార్పొరేట్ వ్యవసాయ నేపథ్యంలో వ్యవసాయ సీజన్లో కూలీలకు చేతినిండా పనులు లభ్యం కానీ పరిస్థితులు ఉన్నాయి. అంతే కాకుండా వ్యవసాయ సీజన్లో రెండు నెలల పాటు ఉపాధి హామీ పనులు నిలిపివేయాలని ఈ నూతన ఉపాధి హామీ చట్టంలో ఉంది. దేశవ్యాప్తంగా ఉపాధి కూలీలకు రావాల్సిన వేల కోట్ల బకాయిలో ఇంతవరకు చెల్లించలేదు. కావున అఖిల భారత రైతు కూలీ సంఘం కొన్ని డిమాండ్ల కోరడం జరిగింది.

అఖిల భారత రైతు కూలీ సంఘం యొక్క డిమాండ్లు

1. ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయాలనే ప్రయత్నాన్ని తక్షణమే నిలిపివేయాలి.
2. గత ఉపాధి హామీ చట్టాన్ని మెరుగుపరిచి అమలుపరచాలి.
3. పథకాన్ని పూర్తిగా రద్దు చేయాలి ఉపాధి పొందడాన్ని హక్కుగా గుర్తించాలి.
4. ఉపాధి పని దినాలు 100 నుండి 200 పెంచాలి రోజు కూలీ 700 రూపాయలు ఇవ్వాలి.
5. పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలి.

అని జిల్లా కలెక్టర్ కు మెమోరాండం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నాగరాజు, జిల్లా కోశాధికారి , జిల్లా కమిటీ సభ్యులు తిరుపతి రామాంజినేయులు, జిల్లా కమిటీ సభ్యులు రంగనాయకులు, జిల్లా కమిటీ సభ్యులు డి రామాంజినేయులు, ఐఎఫ్టీయు జిల్లా సభ్యులు ఎర్రిస్వామి, పట్టణ ప్రజల సంఘం వీరనారప్ప, ఉపాధ్యక్షులు ఫక్రుద్దీన్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో కిమ్స్ సవేరాలో 50కి పైగా కోక్లియర్ ఇంప్లాంట్ శస్త్రచికిత్సలు పూర్తి

### వినికిడి లోపం ఉన్న మూగ, బధిర చిన్నారులు శస్త్రచికిత్సలను ఉపయోగించుకోవాలి: జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్




**(ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి మార్చి 02 ) :** వినికిడి లోపం ఉన్న పిల్లలు రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో పూర్తి ఉచితంగా చేస్తున్న కోక్లియర్ ఇంప్లాంట్ శస్త్రచికిత్సలను ఉపయోగించుకోవాలని అనంతపురం జిల్లా జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ పేర్కొన్నారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో ఈనెల 3వ తేదీన ప్రపంచ శ్రవణ దినోత్సవం (World Hearing Day) సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో డా.ఎన్టీఆర్ వైద్య సేవ కార్యక్రమం కింద కిమ్స్ సవేరాలో 50కి పైగా కోక్లియర్ ఇంప్లాంట్ శస్త్రచికిత్సలు పూర్తి చేయగా, శస్త్రచికిత్సలు పూర్తి చేసుకున్న చిన్నారులకు కిట్లను జాయింట్ కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సహకారంతో డా.ఎన్టీఆర్ వైద్య సేవ కార్యక్రమం కింద సవేరాలో 50కి పైగా మూగ, బధిర చిన్నారులకు అత్యాధునిక 'కాక్లియర్ ఇంప్లాంట్' సర్జరీలను విజయవంతంగా పూర్తి చేయడం సంతోషకరమన్నారు. ఖరీదైన సర్జరీలను ప్రభుత్వ సహకారంతో పూర్తి ఉచితంగా అందించడం జరిగిందన్నారు. స్క్రీనింగ్ పరీక్షల ద్వారా అర్హులైన పిల్లలను గుర్తించి, వారికి శస్త్రచికిత్సలు నిర్వహించి, తద్వారా వినికిడి యంత్రం సహాయం లేకుండానే సహజంగా వినగలిగే శక్తిని కల్పిస్తున్నారన్నారు. మూగ, బధిర చిన్నారులు ఎవరైనా సంప్రదించినా ఉచితంగా శస్త్రచికిత్సలు చేయడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు. ప్రభుత్వం నుంచి ఉచితంగా శస్త్రచికిత్సలు చేయడం పట్ల చిన్నారుల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ గంగాధర్ రెడ్డి, సవేరా హాస్పిటల్ సిఈఓ సిద్ధారెడ్డి, ఈఎన్టి స్పెషలిస్ట్ డా.రాఘవేంద్రరెడ్డి, పీఆర్ గిరి, సిబ్బంది, చిన్నారులు, వారి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## పేదల పెన్నిధి 'ఎన్టీఆర్ భరోసా'..

### అండగా నిలిచిన ఎడవల్లి భాస్కర్ రావు

### మృతుడి భార్యకు పెన్షన్ అందజేసిన టీడీపీ మండల అధ్యక్షులు ఎడవల్లి భాస్కర్ రావు



**కూనవరం, మార్చి 02 (ప్రజా జ్యోతి):**రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారుల దరి చేరవేయడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తోందని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఎడవల్లి భాస్కర్ రావు తెలిపారు. సోమవారం పోలవరం జిల్లా కూనవరం మండలం టేకులబోరు గ్రామంలో మానవీయ కోణంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

**"భాస్కర్ రావు చొరవతో కుటుంబానికి ఊరట"**: టేకులబోరు గ్రామానికి చెందిన ఆవుల వెంకయ్య గత నెలలో అకాల మరణం చెందడంతో కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయి ఆర్థిక ఇబ్బందుల్లో పడింది. విషయం తెలిసిన వెంటనే ఎడవల్లి భాస్కర్ రావు స్పందించి, మృతుడి భార్యకు అందాల్సిన 'ఎన్టీఆర్ భరోసా' పెన్షన్ సక్రమంగా మంజూరు అయ్యేలా చొరవ తీసుకున్నారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బందితో కలిసి బాధిత కుటుంబం ఇంటికి వెళ్లి, రూ.6,000 పింఛన్ నగదును స్వయంగా అందజేశారు. దీంతో ఆ కుటుంబానికి కొంత ఊరట లభించింది. ఈ సందర్భంగా భాస్కర్ రావు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి పేదవాడి ముఖంలో చిరునవ్వు చూడటమే తమ లక్ష్యమని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా మండల స్థాయి నుంచి క్షేత్ర స్థాయి వరకు నిరంతరం కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఆపద సమయంలో బాధితులకు అండగా నిలవడంలో కూటమి నాయకులు ఎప్పుడూ ముందుంటారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూనవరం గ్రామ శాఖ అధ్యక్షులు ఏచ్చు రవి, సీనియర్ నాయకులు బండారు శివయ్య, జనసేన పార్టీ ఉపాధ్యక్షులు బుడుగుల బద్రి, స్థానిక సచివాలయ సిబ్బంది మరియు కూటమి కార్యకర్తలు పాల్గొన్నారు. ఆపద సమయంలో తమకు మద్దతుగా నిలిచిన ఎడవల్లి భాస్కర్ రావుకు అలాగే కూటమి నాయకులకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# కూనవరంలో "మై టీడీపీ యాప్" ప్రచార హోరు

### ప్రతి కార్యకర్త స్మార్ట్‌ఫోన్‌లో యాప్ తప్పనిసరి

### పార్టీ సమాచారం ఇక క్షణాల్లో అందుబాటులోకి





**కూనవరం, మార్చి 02 (ప్రజాజ్యోతి):** కూనవరం గ్రామంలో సోమవారం టీడీపీ మండల అధ్యక్షులు ఎడవల్లి భాస్కరరావు మరియు టిడిపి మండల శాఖ ఆధ్వర్యంలో "మై టీడీపీ యాప్" ప్రచార కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించారు. రాష్ట్ర స్థాయి నుంచి బూత్ స్థాయి వరకు జరిగే పార్టీ కార్యక్రమాలు, అధికారిక ప్రకటనలు, కీలక సూచనలు కార్యకర్తలకు వేగంగా చేరవేయడమే లక్ష్యంగా ఈ యాప్ రూపొందించినట్లు నాయకులు తెలిపారు. గ్రామంలోని ప్రతి టీడీపీ కుటుంబ సభ్యుడు తమ స్మార్ట్‌ఫోన్‌లో యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు. సాంకేతికతను వినియోగించుకుంటే పార్టీ వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. ఇంటింటికీ తిరుగుతూ కార్యకర్తలకు యాప్ ప్రయోజనాలను వివరించారు. పోస్టర్లపై ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి సులభంగా యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని సూచించారు. యాప్ ద్వారా పార్టీ అధికారిక కార్యక్రమాలు, అధినేత సందేశాలు, సభ్యత్వ సేవలు, కీలక ప్రకటనలు ఒకే వేదికపై అందుబాటులో ఉంటాయని చెప్పారు. ఇప్పటికే పలువురు కార్యకర్తలు యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని, ఇతరులకు అవగాహన కల్పించేందుకు ముందుకొచ్చారు. ఈ కార్యక్రమంలో బొర్ర నరేష్ (వరరామచంద్రపురం మండల అధ్యక్షుడు), బీరక సూర్యప్రకాశ్ (సీనియర్ నాయకుడు), చంద్రశేఖర్ (సొసైటీ మాజీ చైర్మన్), ఇంటి భాస్కరరావు (నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు), మడకం చిన్ని (మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ), హెచ్. రవి (గ్రామ శాఖ అధ్యక్షుడు), బట్టు భాస్కరరావు (టేకుపాక గ్రామ శాఖ అధ్యక్షుడు), లంబు వాసు (మండల తెలుగు రైతు అధ్యక్షుడు), గ్యాస్ శ్రీను, మునిగిల కృష్ణ (బూత్ ఇన్‌చార్జీలు), ఎడ్ల వెంకటేశ్వర్లు (ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షుడు), నాచుపల్లి వెంకటేశ్వర్లు (ప్రధాన కార్యదర్శి), మచ్చ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. చివరగా, ప్రతి కార్యకర్త సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని నాయకులు కోరారు.

## శ్రీశ్రీశ్రీ మాసరమ్మ తల్లి, సత్తెమ్మ తల్లి, గంగమ్మ తల్లి మహా సంబరాలు కార్యక్రమంలో పాల్గొన్న కంబాల

### జాతర మహోత్సవలకు 50 వేలు రూపాయలు విరాళం



**గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి, శ్రీహరిమణికంఠ) మార్చి 2 ::** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం, రంగంపేట మండలం ఈలకొలను గ్రామంలో జరిగిన శ్రీశ్రీశ్రీ మాసారమ్మ తల్లి, సత్తెమ్మ తల్లి, గంగమ్మ తల్లి మహా సంబరాలు కార్యక్రమంలో విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. తొలిత ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఆలయంలో అమ్మవారిని దర్శించుకున్నారు. జాతర మహోత్సవలకు కంబాల శ్రీనివాసరావు 50 వేలు రూపాయలు విరాళం అందించారు. తప్పిడి గుళ్ళు బృందానికి 17 వేలు రూపాయలు అందించారు.. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, కమిటీ సభ్యులు, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు..

## సిరికల్చర్ డిపార్ట్మెంట్లో మహాగని మొక్కను నాటిన - సిరికల్చర్ డిపార్ట్మెంట్ డైరెక్టర్ జై సీతారాములు

### ముఖ్యఅతిథి ప్రముఖ ప్రముఖ పర్యావరణవేత్త భాస్కర్ రెడ్డి





**హిందూపురం :ప్రజా జ్యోతి: జిల్లా బ్యూరో అంజి: మార్చి 2:** పర్యావరణవేత్త భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పట్టు పరిశోధన మరియు అభివృద్ధి సంస్థ హిందూపురం మండలం కిరికెర గ్రామపంచాయతీలో ఉన్న శాఖ నందు మహాగణి నేడు చెట్టు నడవడం జరిగింది అనంతరం గతంలో హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ చేతుల మీదుగా సిరికల్చర్ డిపార్ట్మెంట్లో అర్జున ట్రీస్ మొక్కలు నటించడం జరిగింది ఈ విషయంపై ప్రముఖ పర్యావరణ వేత్త భాస్కర్ రెడ్డి మరియు సిరికల్చర్ డిపార్ట్మెంట్ డైరెక్టర్ జె సీతారాములు ఇరువురు మాట్లాడుతూ అర్జున ట్రీస్ యొక్క ఉపయోగాలు గురించి ప్రజలకు రైతులకు అవగాహన కార్యక్రమం త్వరలో తెలియజేస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రముఖ పర్యావరణవేత్త భాస్కర్ రెడ్డి డైరెక్టర్ డాక్టర్ జె సీతారాములు కె ఇబ్రహీం భాషా డాక్టర్ హెచ్ లక్ష్మి డాక్టర్ ఎస్ వి శేషగిరి డాక్టర్ రమేష్ మరియు సమస్యకు చెందిన ఇతర సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## వినియోగదారుని అభ్యున్నతియే పరమావధి



**ఆళ్లగడ్డ మార్చి 02 ప్రజా జ్యోతి న్యూస్ :** విజయ వాడలోని జిల్లా విపత్తు స్పందన అగ్నిమాపక అధికారి కార్యాలయంలో రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమైక్య సమావేశం తదనంతరం ఏకగ్రీవ ఎన్నికలు ఆదివారం నిర్వహించడం జరిగింది. ఈ ఎన్నికల్లో ఆళ్లగడ్డ తాలూకా వినియోగదారుల రక్షణ మండలి అధ్యక్షులు విజయ్ ని రాష్ట్ర వినియోగ దారుల సమాఖ్య నిర్వహణ కార్యదర్శిగా ఏకగ్రీవం గా ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికలకు ఎన్నికల అధికారిగా పాల్గొని తెలంగాణ రాష్ట్ర వినియో గదారుల సమాఖ్య సంఘాల అధ్యక్షులు గౌరీ శంకర్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భం గా విజయ్ ఏర్పాటు చేసిన చిత్ర ప్రదర్శనను తిలకించడం జరిగి ంది. విజయ్ ఎంపిక పట్ల తన ఆనం దాన్ని వ్యక్తం చేశారు. తనను రాష్ట్రస్థాయి బాధ్యతలో కీలక భూమిక ప్రదర్శించుటకు ఎంపిక చేసుకున్న ప్రతి ఒకరికి కృతజ్ఞతలు తెలుపుతూ ఇకనుంచి వినియోగదారుల అభ్యున్నతికి మరింత అంకితభావంతో పనిచేయడం జరుగుతుందని విజయ్ తెలియజేయడం జరిగింది.

## జాతీయ స్థాయి మార్షల్ ఆర్ట్స్ పోటీలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న శెట్టిపల్లి కొండయ్య






**కనిగిరి మార్చి 2 ప్రజాజ్యోతి :** గుంటూరు నగరంలో నిర్వహించిన నేషనల్ లెవెల్ కరాటే, కుంఫు మరియు టైక్వాండో పోటీలు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో ముగిశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శెట్టిపల్లి కొండయ్య (ఆర్టీసీ హెడ్ కానిస్టేబుల్ మరియు ప్రకాశం జిల్లా రీజియన్ సెక్యూరిటీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్) హాజరయ్యారు. వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన సుమారు వందలాది మంది క్రీడాకారులు తమ మార్షల్ ఆర్ట్స్ ప్రతిభను ప్రదర్శించారు. ఈ సందర్భంగా శెట్టిపల్లి కొండయ్య మాట్లాడుతూ, నేటి సమాజంలో ప్రతి ఒక్కరూ, ముఖ్యంగా విద్యార్థులు మరియు మహిళలు ఆత్మరక్షణ విద్యలను నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని నొక్కి చెప్పారు. క్రమశిక్షణకు మారుపేరు మార్షల్ ఆర్ట్స్ కేవలం శారీరక దృఢత్వానికే కాకుండా, మానసిక వికాసానికి మరియు క్రమశిక్షణకు తోడ్పడతాయని ఆయన కొనియాడారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు కొండయ్య మెడల్స్ మరియు ప్రశంసా పత్రాలను అందజేసి, వారిని అభినందించారు. ఆర్గనైజర్లు ముఖ్యఅతిథిగా హాజరైన కొండయ్య ను సన్మానించారు ఈ కార్యక్రమంలో క్రీడా సంఘాల ప్రతినిధులు, మాస్టర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళా సాధికారతతోనే నవసమాజ నిర్మాణం

### ఎటపాకలో అంతర్జాతీయ మహిళా వారోత్సవాల సందడి

### ఎటపాక పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు పోటీలు




**ఎటపాక, మార్చి 02 (ప్రజాజ్యోతి):** సమాజ గమనంలో సగభాగమైన మహిళల గౌరవాన్ని పెంపొందించడమే లక్ష్యంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా ఎటపాకలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. ఫిబ్రవరి 28 నుండి మార్చి 8 వరకు నిర్వహిస్తున్న వేడుకల్లో భాగంగా ఎటపాక పోలీస్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక పాల్ రాజ్ ఇంజనీరింగ్ కళాశాల వేదికగా విద్యార్థినీ, విద్యార్థులకు వివిధ అంశాలపై సోమవారం పోటీలు నిర్వహించారు. వ్యాసరచన, చిత్రలేఖనం (డ్రాయింగ్), వక్తృత్వ పోటీలను ఉత్సాహంగా నిర్వహించారు. "సమాజ అభివృద్ధిలో మహిళల క్రియాశీలక పాత్ర", "మహిళా సాధికారత -- నేటి సవాళ్లు", "మహిళా భద్రతలో పోలీసుల పాత్ర" వంటి కీలక అంశాలపై విద్యార్థులు ఆలోచనాత్మకంగా స్పందించి తమ సృజనాత్మకతను చాటుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం.కన్నపరాజు, ఎస్సై జి.అప్పలరాజు మాట్లాడుతూ.. మహిళా సాధికారతతోనే నవసమాజ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. దేశ ప్రగతిలో మహిళల పాత్ర అమూల్యమని, చిన్నతనం నుంచే మహిళల పట్ల గౌరవ భావం అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. స్త్రీ-పురుష సమానత్వం చట్టాలకే పరిమితం కాకుండా మన ఆలోచనా విధానంలో మార్పు రావాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. పోటీల్లో పాల్గొన్న విద్యార్థుల ప్రతిభను నిపుణుల కమిటీ పరిశీలించి, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విజేతలకు మార్చి 8న నిర్వహించే అంతర్జాతీయ మహిళా దినోత్సవ ప్రధాన వేడుకల్లో ఘనంగా బహుమతులు అందజేయనున్నట్లు పోలీసులు తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సామాజిక స్పృహ, బాధ్యతాభావాన్ని పెంపొందించడంలో దోహదపడతాయని కళాశాల యాజమాన్యం, పోలీసులు అభిప్రాయపడ్డారు.

## తెలుగుదేశం కుటుంబ సభ్యులారా!..స్టేట్"టూ"బూత్!..లీడర్ "టూ"కేడర్!..ప్రతీ సమాచారం క్షణాల్లో!..






**వి.ఆర్.పురం,మార్చి2(ప్రజాజ్యోతి)** తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుల కు,స్టేట్"టూ' 'బూత్,లీడర"" టూ"కేడర్,ప్రతీ సమాచారం క్షణాల్లో కార్యకర్తలకు అందించే మై టి.డి. పి,యాప్,మీ మొబైల్లో ఉందా లేకుంటే ఇప్పుడే క్యూ.ఆర్,కోడ్ స్కాన్ చేసి టి.డి.పి ,యాప్ డౌన్ లోడ్ చేసుకోవాలని,తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు,బొర్రా నరేష్ కుమార్,జడ్పీ. టి.సి, వాళ్ళ రంగారెడ్డి, ఓపిలుపునిచ్చారు. సోమవారం,వరరామ చంద్రాపురం,మండలం రేఖపల్లి, పంచాయతీ లోని, తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో'"మై టి.డి.పి"యాప్ వాల్ పోస్టర్ ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ ఒక్క తెలు గుదేశంపార్టీ కార్యకర్త అవసారాలకు అనుగుణంగా ఈయాప్ రూపొందించడం జరిగిందన్నారు. క్షణాల్లో అందరికీ ఏ సమస్య ఉన్నా వెంటనే అధిష్టానం దృష్టికి చేరుతుందని వివరించారు. ప్రతీ సమాచారాన్ని ఈ యాప్ ద్వారా చూసే అవకాశాలు అందరికీ ఉన్నాయని, పేర్కొన్నారు. మన ప్రభుత్వం,మంచి ప్రభుత్వం, మనకిచ్చిన అద్భుతమైన అవకాశమని సూచించారు. ఈవాల్ పోస్టర్ ఆవిష్కరణలో నాయకులు మాజీ జడ్పీ.టి.సి ముత్యాల రామారావు, నియోజకవర్గ బి.సి,సెల్ అధ్యక్షులు ముత్యాల సాయి సిద్దార్థ(సిద్దు)మాజీ అధ్యక్షులు ఆచంట శ్రీనివాసరావు,జంగాల మల్లీకార్జున రావు,మాజీ సొసైటీ ప్రెసిడెంట్ ముత్యాల చంద్రశేఖర్, మామిడి రాజు,మైనారిటీ సెల్ నాయకులు, పులి సాహెబ్,రహీం,తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ సభ్యత్వ నమోదు




**ప్రజా జ్యోతి బనగానపల్లె ప్రతినిది మార్చి = 2 :** జనసేన పార్టీ కొన్ని సంవత్సరాలుగా చేపడుతున్నటువంటి సభ్యత్వ నమోదు కార్యక్రమం సంవత్సరానికి ఒకసారి వస్తుంది... ప్రస్తుతం ఫిబ్రవరి 26 నుండి మార్చి 10 తారీకు వరకు అనగా ఇంకా 8 రోజులు మాత్రమే సమయం ఉన్నందున ... జనసేన పార్టీ సభ్యులు మీ యొక్క సభ్యత్వాన్ని రెన్యువల్ చేయించుకోండి అలాగే కొత్తవారు సభ్యత్వ నమోదు చేయించుకోండి.... ఈ సభ్యత్వ నమోదు వల్ల యాక్సిడెంటల్ గా మరణిస్తే కుటుంబం ఆర్థిక ఇబ్బందులకు గురికాకుండా 5 లక్షల రూపాయలు వర్తిస్తుంది. అలాగే జనసేన పార్టీలో ప్రాధాన్యత..... పార్టీలో ఏ విధంగానైనా ముందుకు సాగాలి అంటే సభ్యత్వం అనేది కచ్చితంగా ఉండాలి.... గత సంవత్సరంలో చాలామంది ఆక్సిడెంట్లుగా మరణించి సభ్యత్వం లేనందున చాలా ఇబ్బంది పడ్డారు... కనుక త్వరపడండి 8 రోజులు మాత్రమే సమయం ఉంది.... ధన్యవాదములు...
షేక్ షేక్షావలి
9494739381 బనగానపల్లె నియోజకవర్గం

## ఏపీలో ఇక ఉపాధ్యాయుల హాజరు.. నిబంధనలు కఠినతరం

**ప్రజా జ్యోతి ( బనగానపల్లె ప్రతినది )మార్చి = 2 (యస్. భాస్కర్ ) :** టీచర్లు బడులకు ఉదయం 9 గంటల తరువాత వస్తే ఆలస్యంగా (లేట్ ఇన్) 10 నిమిషాల వెసులుబాటు సమయం (గ్రేస్ పీరియడ్) నెలలో ఒకట్రెండు రోజులు మాత్రమేనన్న విద్యాశాఖ ఉదయం సెలవు పెట్టి మధ్యాహ్నం పాఠశాలకు వచ్చేవారు, ఒంటి గంట లోపు రావాలని, ఆ తర్వాత హాజరు నమోదు చేస్తే లేట్ ఇన్‌ఉదయం పాఠశాలకు హాజరై, మధ్యాహ్నం సెలవు పెట్టినవారు, 12.30 గంటల కంటే ముందుగా ఔట్ టైం నమోదు చేస్తే వేగంగా వెళ్లిపోయినట్లు అని పేర్కొన్న విద్యా శాఖప్రాథమిక పాఠశాలల్లో సాయంత్రం 3.30 గంటల కంటే ఒక నిమిషం ముందు, ఉప ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో సాయంత్రం 4 గంటల కంటే ఒక్క నిమిషం ముందు ఔట్ టైం నమోదు చేసినా అది ఏర్లీ ఔట్‌గా పరిగణిస్తామని వెల్లడిఎవరైనా ఉదయం ఇన్‌టైం నమోదు చేసి, ఔట్ టైం నమోదు చేయకపోతే.. ఉదయం హాజరు నమోదు చేసిన వెంటనే పాఠశాల ప్రాంగణాన్ని విడిచి వెళ్లి పోయినట్లుగా పరిగణన చేస్తామని ఉత్తర్వులు విడుదల చేసిన ఏపీ విద్యాశాఖ

## మోడల్ స్కూల్ విద్యార్థినికి రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం





**ఆళ్లగడ్డ మార్చి 02 ప్రజా జ్యోతి న్యూస్ :** మన సంస్కృతి ఏ.పి,,డ తెలంగాణ ఆధ్వర్యంలో జరిగిన నేషనల్ ఇంగ్లీష్ ఒలంపియాడ్-2025-26 పరీక్షలలో ఆళ్లగడ్డ మండలం కోట కందుకూరు ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థిని సఫియా ప్రథమ స్థానంలో నిలిచింది. పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న సఫియా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచి సర్టిఫికెట్, మొమెంటో, లెనొవొ ట్యాబ్ సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రాజు సోమవారం తెలిపారు. ఏపి మోడల్ స్కూల్, కోటకందుకూరు విద్యార్థిని వీ.సఫియా ను పాఠశాల ప్రిన్సిపాల్ రాజు మరియు టీచర్లు అభినందించారు.

## జనసేన ఉద్యమి సభ్యత్వం కార్యక్రమం ప్రారంభం.

### కార్యకర్తలకు భరోసా

### –తేజో నాథ్ (తేజ)– జనసేన ఉద్యమి సాధక్



**శిరివెళ్ళ మార్చి 02 ప్రజా జ్యోతి న్యూస్ :**నసేన పార్టీ ఆధ్వర్యంలో 2026వ సంవత్సరానికి గాను సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఉద్యమి పేరుతో ప్రారంభించారు. పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా కార్యకర్తలకు అండగా నిలవాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. ఉద్యమి సభ్యత్వం తీసుకున్న వారికి భద్రత భరోసాగా ఆర్థిక సాయం అందించనున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. సహజ మరణం సంభవిస్తే 1,00,000,. అనుకోని ప్రమాదంలో మరణిస్తే 5,00,000. ప్రమాదంలో గాయపడితే 50,000 పూర్తిగా వైకల్యం కలిగితే 2,00,000. పార్టీ సభ్యత్వం తీసుకోవాలనుకునేవారు ఆధార్ కార్డు, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, నామిని ఆధార్, సభ్యత రుసుము 400 రూపాయలు శాశ్వత ఫోన్ నెంబర్, ఇవన్నీ సమర్పించవలెను. ఈ సభ్యత్వ కార్యక్రమం పై ఏమైనా సందేహాలు ఉంటే వెంటనే సంబంధిత నాయకులను సంప్రదించాలని నిర్వాహకులు తేజ(తేజోనాద్) తెలిపారు. వివరాలకు సిరివెళ్ల మండల జనసేన పార్టీ ఉద్యమి సాధక్ సెల్ ఫోన్ నెంబర్ 7989919865.కు ఫోన్ చేసి తెలుసుకోవాలని తెలిపారు.

## బంజారా సంస్కృతికి నిదర్శనం 'హోలీ' పండుగ

### బూరుగువాయి తండాలో వేడుకలకు రూ. 2000 ఆర్థిక సాయం

### తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కణితి మధు



**ఎటపాక, మార్చి 02 (ప్రజాజ్యోతి):**బంజారా సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిబింబం హోలీ పండుగ అని, ఈ వేడుకలను తండా ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం అభినందనీయమని తెలుగుదేశం పార్టీ ఎటపాక మండల ప్రధాన కార్యదర్శి కణితి మధు పేర్కొన్నారు. సోమవారం ఎటపాక మండలం లక్ష్మీపురం పంచాయతీ పరిధిలోని బూరుగువాయి తండాలో నిర్వహించిన హోలీ ముందస్తు వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కణితి మధు మాట్లాడుతూ..బూరుగువాయి తండాలో ప్రతి ఏటా బంజారా అక్కాచెల్లెళ్లు తమ ఆరాధ్య దైవాలకు మొక్కులు చెల్లించుకుంటూ, సాంప్రదాయ నృత్యాలతో హోలీని ఉత్సాహంగా జరుపుకోవడం తన చిన్నతనం నుంచీ చూస్తున్నానని తెలిపారు. ఈ పండుగ వాతావరణాన్ని ప్రోత్సహిస్తూ, తన వంతు సహాయంగా తెలుగుదేశం పార్టీ ఎటపాక మండల కమిటీ తరపున రూ. 2000 ఆర్థిక సాయాన్ని తండా మహిళలకు అందజేశారు. తండా వాసులందరికీ ఆయన హోలీ పండుగ ముందస్తు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బూరుగువాయి తండా మహిళలు, యువకులు మరియు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎగువ అహోబిలం లో కనుల పండగగా రథోత్సవం



**ఆళ్లగడ్డ మార్చి 02 ప్రజా జ్యోతి న్యూస్ :** అహోబిలం లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ఎగువ అహోబిలంలో రథోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉత్సవ మూర్తులు శ్రీ జ్వాలా నరసింహస్వామి, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లను స్వర్ణ దివ్య ఆభరణాలతో విశేషంగా అలంకరించి పల్లకిపై ఊరేగింపుగా ఆలయ ఆవరణలోని రథం వద్దకు తీసుకువచ్చారు. రథంపై స్వామి అమ్మవారిని కొలువు తీర్చి అర్చకులు, బోయిలు రథాన్ని ముందుకు లాగారు. రథంపై స్వామి అమ్మవారు విహరించగా.. భక్తులు దర్శించుకుని పెద్ద ఎత్తున గోవింద నామస్మరణలు చేశారు. ఇది ఇలా ఉండగా దిగువ అహోబిలంలో శ్రీ ప్రహ్లాద వరద స్వామి వారి కాలింగ నర్తనోత్సవ అలంకారం నిర్వహించారు. శ్రీదేవి భూదేవి సమేతంగా పల్లకిపై కొలువుంచి ఆలయ తిరువీధుల్లో ఊరేగించారు. మధ్యాహ్నం స్వామి అమ్మవార్లను పంచామృతాలతో అభిషేకించారు. సాయంత్రం తొట్టి తిరుమంజనం నిర్వహించగా రాత్రి అశ్వవాహనంపై స్వామి దర్శనం ఇవ్వడం జరిగింది. ఈ రథోత్సవ కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ యుగంధర్ బాబు ఆధ్వర్యంలో గట్టి పోలీస్ బందోబస్తు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ యుగంధర్ బాబు స్వామివారి పల్లకిని మోసి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.

## ఇంద్రకీలాద్రిపై వెలసి ఉన్న కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్న బైరెడ్డి, దారపనేని



**కనిగిరి మార్చి 2 ప్రజాజ్యోతి :** విజయవాడ నగరంలోని ఇంద్రకీలాద్రిపై వెలసి ఉన్న కనకదుర్గ అమ్మవారిని సోమవారం కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డిలు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారివురు మాట్లాడుతూ దేవీ భాగవతం ప్రకారం విజయవాడ కనకదుర్గమ్మ ఆలయాన్ని అర్జునుడు నిర్మించినట్లు పురాణాలు చెబుతున్నాయని పాండవుల్లోని అర్జునుడు ఇంద్రకీలాద్రి దగ్గర తపస్సు చేసి పరమేశ్వరుని నుంచి పశుపస్త్రాన్ని పొంది తాను చేసే యుద్ధంలో విజయం దక్కాలని పరమేశ్వరుని కోరతాడని, అందుకే ఈ మహా నగరానికి విజయవాడ అని పేరు వచ్చిందని దక్షిణ భారతదేశంలో ప్రముఖ ఆలయాల్లో ఒకటైన దుర్గా మల్లేశ్వర దేవాలయాన్ని 8వ శతాబ్దంలో నిర్మించినట్లు ఆధారాలు ఉన్నాయని బైరెడ్డి, దారపనేని పేర్కొన్నారు. దేవస్థానం ప్రధాన అర్చకులు బైరెడ్డి, దారపనేని లకు అమ్మవారి పట్టు వస్త్రం, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## పిఆర్సీ కమిటీ వేయకపోతే సచివాలయాన్ని ముట్టడిస్తాం

### – యుటిఎఫ్ జిల్లా శాఖ హెచ్చరిక.

**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 2 (ప్రజా జ్యోతి) :** 2023 జూలై నుండి అమలు కావలసిన 12వ పిఆర్ సి చైర్మన్ ను 32 నెలలు గడిచినా ఇంతవరకు నియమించక పోవడాన్ని నిరసిస్తూ యుటియఫ్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 28న ఛలో సెక్రటేరియట్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీ రాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయ కుమార్, పాలెం మహేష్ బాబు పేర్కొన్నారు.సోమవారం సాయంత్రం కడప యుటిఎఫ్ భవన్ లో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం 12వ పిఆర్సీ చైర్మన్ ను నియమించినా, వారికి ఎలాంటి కార్యాలయాన్ని, సిబ్బందిని నియమించకపోవడంతో ఆయన రాజీనామా చేశారని, అధికారంలోకి వచ్చిన వెంటనే మెరుగైన పిఆర్సీ, సకాలంలో డిఏ ల విడుదల, ఆర్థిక బకాయిలు అన్ని చెల్లిస్తామని చెప్పిన ప్రస్తుత ప్రభుత్వం అధికారం చేపట్టి 20 నెలలు గడిచినా ఇప్పటివరకు 12వ పిఆర్సీ చైర్మన్ ను నియమించకపోవడం పట్ల ఉద్యోగ, ఉపాధ్యాయుల్లో తీవ్ర అసంతృప్తి ఉందని తెలిపారు. యుటియఫ్ నవంబర్ లో చేపట్టిన మొదటి రణభేరి తరువాత ఒక డిఏ, ఇతర ఆర్థిక సమస్యలు కొన్ని పరిష్కారమైనా, పిఆర్సీ చైర్మన్ నియామకంపై ఎలాంటి ఊసే లేదని, ఫిబ్రవరి 17న రణభేరి 2.0 పేరుతో వేలాదిమంది ఉపాధ్యాయులు విజయవాడ కేంద్రంలో ధర్నా చేసినా ప్రభుత్వం పట్టిపట్టనట్లు వ్యవహరించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని వారు తెలిపారు.ఇటీవల అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బడ్జెట్లో సైతం పిఆర్సీ, ఐ.ఆర్., డిఏ, బకాయిల కోసం నిధులు కేటాయింపుగాని, ప్రసంగంలో ప్రస్తావనగాని లేకపోవడం విడ్డూరంగా ఉందని వారు విమర్శించారు. నవంబర్ లో జరిగిన ఉద్యోగ సంఘాల సమావేశంలో ముఖ్యమంత్రి పిఆర్సీ విషయం నాకు వదిలి వేయండని చెప్పారని, అయితే బడ్జెట్ సమావేశాలలో ఈ అంశం ప్రస్తావిస్తారని ఉద్యోగ, ఉపాధ్యాయులు ఎంతో ఆశగా ఎదురు చూశారని, వారి ఆశ నిరాశే అయ్యిందని తెలిపారు. ఇంకా ఎంతకాలం ఉద్యోగులు సహనంతో ఉండాలో, కొత్త పిఆర్సీ కోసం ఎదురు చూడాలో ప్రభుత్వం సమాధానం చెప్పాలని, ఉద్యోగులు ప్రభుత్వంలో భాగమని, వారి సంక్షేమాన్ని చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అన్న కనీస ఆలోచన ప్రభుత్వానికి లేకపోవడం బాధాకర మన్నారు. ఉద్యోగులతో స్నేహ పూర్వకంగా ఉంటామని ఒకవైపు చెబుతూనే మరొకవైపు ఉద్యోగ, ఉపాధ్యాయులకు న్యాయబద్ధంగా రావలసిన ఆర్థిక ప్రయోజనాలు చెల్లింపు జాప్యం చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని వారు తెలిపారు. బడ్జెట్ సమావేశాలు ముగిసేలోపు 12వ పిఆర్సీ చైర్మన్ నియామకంపై స్పష్టత ఇవ్వాలని, 29% ఐ.ఆర్., 4 డిఏల చెల్లింపు, ఆర్థిక బకాయిలపై రోడ్ మ్యాప్, పాత పెన్షన్ అమలు, ఇహెచ్ఎస్ కార్డులపై స్పష్టత రాకుంటే యుటియఫ్ రణభేరి 3.0 పేరుతో



దశలవారీ కార్యాచరణ చేపడతామని ప్రకటించారు. మార్చి 24వ తేదీన అన్ని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాలలో ఒక రోజు నిరాహారదీక్ష, ఏప్రిల్ 1, 2 తేదీలలో అన్ని జిల్లా కేంద్రాలలో కలక్టరేట్ల వద్ద రెండు రోజులు రిలే నిరాహారదీక్షలు, ఏప్రిల్ 15–19 తేదీలలో 5రోజులు విజయవాడలో రాష్ట్ర స్థాయి రిలే నిరాహారదీక్షలు చేపడతామన్నారు. అప్పటికీ ప్రభుత్వం స్పందించకపోతే వేలాదిమంది ఉద్యోగ, ఉపాధ్యాయులతో ఏప్రిల్ 28న ఛలో సెక్రటేరియట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి బడ్జెట్ సమావేశాలు ముగిసేలోపు 12వ పిఆర్సీ చైర్మన్ నియామకం, ఇతర ఆర్థిక సమస్యల పరిష్కారానికై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా సహాధ్యక్షుడు వై.రవికుమార్, ట్రెజరర్ కె.నరసింహారావు, జిల్లా కార్యదర్శులు జి.గోపీనాథ్, కె.సుధాకర్ కార్యవర్గ సభ్యులు రామకేశవ తదితరులు పాల్గొన్నారు.

## రజకులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

### మానవహారంగా ఏర్పడి నిరసన

### మద్దతు తెలిపిన వివిధ ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీల నాయకులు

**హోళగుంద, మార్చి 02, ప్రజా జ్యోతి న్యూస్:** – తెలంగాణ రాష్ట్రం నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర గ్రామంలో ఫిబ్రవరి 18 న జరిగిన సంఘటనకు నిరసనగా రజక సంఘం ఆధ్వర్యంలో స్థానిక వాల్మీకి సర్కిల్ నుండి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమానికి వివిధ ప్రజా సంఘాల నాయకులు, రాజకీయ పార్టీల నాయకులు మద్దతు తెలుపుతూ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఈ దుర్ఘటనలో పసికందు చనిపోయి నేటికీ 12 రోజులు కావస్తున్నా ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రాకపోవడం అమానుషమని,తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఇంత అమానుషమైన దాడి జరగడం సిగ్గు చేటు అని వారన్నారు.ప్రజాసంక్షేమ ప్రభుత్వం అని తెలంగాణ ముఖ్యమంత్రి ప్రకటించారు కానీ ప్రజాసంక్షేమ ప్రభుత్వంలో రజక,దళిత సామాజిక వర్గానికి చెందిన రెండు నెలల



పసికందును కాలుతో ఫుట్ బాల్ లా తన్ని చంపడమే కాకుండా ఆ కుటుంబాన్ని 3 గంటల పాటు చిత్రహింసలకు గురిచేస్తూ బూతులు మాట్లాడిన ఎనిమిది మంది అగ్రవర్ణ వ్యక్తులపై హత్యకేసు పెట్టకుండా డిఎస్పీ సీఐ ఎస్సైలు కుమ్మక్కై బాధితులపై కేసు పెట్టడం,బాధితులు ఇచ్చిన ఫిర్యాదును తీసుకోకపోవడం దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. వ్యవస్థలు ఎవరికోసం పనిచేస్తున్నాయో ఇప్పటికైనా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలారా గమనించాలనీ అన్నారు. రానున్న రోజుల్లో మన ఓటు మనం వేసుకుని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల రాజ్యాధికారం కోసం పాటుపడాలనీ అప్పుడే మనపై దాడి చేయాలన్న, మన జోలికి రావాలన్నా అగ్రకులాలు భయపడతాయని వారన్నారు. ప్రభుత్వ యంత్రాంగం బాధిత కుటుంబానికి న్యాయం చేయకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘానికి మద్దతుగా మండల కన్వీనర్ తిప్పయ్య,టీడీపీ సీనియర్ నాయకులు శేషగిరి,దుర్గయ్య,వైసీపీ మండల కన్వీనర్ షఫీఉల్లా,సిపిఐ,ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘం నాయకులు,హమీద్, సలాం,రవికాంత్,వె ంకటేష్ ,రంగన్న, నాగరాజు, హనుమంతు,రజక సంఘం నాయకులు కరెంటు మల్లికార్జున,క్లబ్ ఈరన్న,ఏరురు రమేష్.పెద్ద ఈరన్న,లక్ష్మణ మలికార్జున హనుమేష్ నాగేంద్ర, శ్రీను నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ బీష్మసారుడు అబ్దుల్ ఖాదర్ మృతి కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు

### సిపిఎం నేతలు



**పోరుమామిళ్ల అర్బన్ మార్చి 2 (ప్రజా జ్యోతి ప్రతినిధి) :** సిపిఎం పోరుమామిళ్ల మండల కార్యదర్శి యన్ భైరవప్రసాద్ 2/3/2026 ఉదయం 11 గంటలకు స్థానిక పోరుమామిళ్లలోని సిపిఐ సమరయోధుడు వయోవృద్ధుడు 91 సంవత్సరాలు నిండిన కమ్యూనిస్టు పార్టీలోనే ఏథుడుగా కురువృద్ధుడుగా భీష్మసారుడుగా ఎన్నో పోరాటాలు, ఎన్నో ఉద్యమాలు, ఎన్నో జైలు శిక్షలు అనుభవించినటువంటి షేక్ అబ్దుల్ ఖాదర్ మరణం పైన ప్రగాఢ సానుభూతిని సిపిఎం పార్టీపోరుమామిళ్ల మండల కార్యదర్శి యన్. భైరవ ప్రసాద్ పార్టీ మండలమిత్ర బృందము వారికి వారి కుటుంబ సభ్యులకి ప్రగాఢసానుభూతి తెలపడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం పోరుమామిళ్ల మండల కార్యదర్శి యన్ భైరవ ప్రసాద్.. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు షేక.గోసియాబేగం కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జకరయ్య ఇరువురు మాట్లాడుతూ.... వయోవృద్ధుడు అయినటువంటి సిపిఐ కమ్యూనిస్టు సోదరుడు అబ్దుల్ ఖాదర్ పోరుమామిళ్ల నాలుగు మండలాల ప్రజా కార్మిక కర్షక వ్యవసాయ కార్మిక సమస్యలన్నీ తాను ఆ సమస్యను ఎన్నో పోరాటలుగా ధనవంతు కృషి చేసినటువంటి మహనీయుడు వయోవృద్ధుడు అబ్దుల్ ఖాదర్ గారికి ఈరోజు సిపిఎం పార్టీ తరపున ప్రగాఢ సానుభూతి సానుభూతితో పూలమాలలు వేసి ఆయనకు మనస్ఫూర్తిగా వందనాలు తెలుపుతూ ఉన్నాం అని వారన్నారు ఇలాంటి వ్యక్తి కమ్యూనిస్టు పార్టీకి ఎంతో ఆదర్శంగా ఉన్నారు. ఆయన ఆశయ సాధనాలతో కమ్యూనిస్టులు ముందుకు వెళ్లాలని వారు అన్నారు వయోవృద్ధుడు అయినటువంటి భీష్మాచార్యుడు అయినటువంటి అబ్దుల్ ఖాదర్ గారి ఆశయాలు ఆశ సాధన కోసం కమ్యూనిస్టు వాదులు ముందుకు తీసుకవెళ్లాలని ఈరోజు ఈ సందర్భంగా వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఏపీ సిపి ఎం జిల్లా కమిటీ సభ్యులు గౌసియా భేగం జకరయ్య, రవి ,సుందరయ్య,
ఆలీ భాష తదితరులు పాల్గొన్నారు .

అభినందనలతో..యన్ భైరవ ప్రసాద్


## కూటమి ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి

### -- జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ మల్లికార్జున,

### దేవరగట్టు ఆలయ చైర్మన్ వీరనాగప్ప

### సిసి రోడ్డు పనులు ప్రారంభం





**హోళగుంద,మార్చ్ 2, ప్రజా జ్యోతి న్యూస్:** – కూటమి ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని, ఆలూరు టిడిపి ఇంచార్జ్ శ్రీమతి వైకుంఠం జ్యోతి నాయకత్వంలో ఆలూరు అభివృద్ధిలో దూసుకెళ్తుందని జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ మల్లికార్జున,దేవరగట్టు ఆలయ కమిటీ చైర్మన్ వీరనాగప్ప, టిడిపి నాయకులు అన్నారు. సోమవారం మండల పరిధిలోని నెరనికి గ్రామంలో మెయిన్ రోడ్డు లో ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద నుండి నుండి నెరనికి గ్రామంలోకి వెళ్లే మార్గంలో 50 లక్షలు రూపాయలతో సిసి రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో గ్రామంలో సిసి రోడ్డు గురించి ప్రజా ప్రతినిధులకు అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న పట్టించుకునే నాధుడే లేరని వారు తెలిపారు.ప్రస్తుతం ఆలూరు నియోజకవర్గ ఇన్చార్జిగా ఉన్న శ్రీమతి.వైకుంఠం జ్యోతి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వైకుంఠం శివప్రసాద్ లకు గ్రామస్తులు అర్జీ రూపంలో విన్నవించగా వెంటనే సంబంధిత అధికారులతో చర్చించి గ్రామానికి నిధులు మంజూరు చేశారని వారు తెలిపారు. కొన్ని సంవత్సరాలుగా గ్రామానికి ప్రధాన రహదారైన వర్షం వస్తే నడవలేని స్థితిలో ఉన్న ఈ రోడ్డు గ్రామ ప్రజలకు తీవ్ర ఇబ్బందిగా ఉండేదని గ్రామస్తులు తెలిపారు. ప్రస్తుతం ఆలూరు ప్రధాన రహదారి నుండి గ్రామానికి సిసి రోడ్డు పనులు ప్రారంభించడంతో గ్రామ ప్రజలు ఆనంద వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఆలూరు టిడిపి ఇన్చార్జ్ వైకుంఠం జ్యోతి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వైకుంఠం శివప్రసాద్ లకు నెరనికి గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ మల్లికార్జున,దేవరగట్టు ఆలయ కమిటీ చైర్మన్ వీరనాగప్ప, సర్పంచ్ సోమప్ప, గిరప్ప, సుధా,గ్రామస్తులు పాల్గొన్నారు

# వీరశైవుల సామాజిక సంక్షేమాభివృద్ధే ధ్యేయం

### వీరశైవులందరూ ఐక్యమత్యంగా ఉండాలి

### వీరశైవులను ఓబిసిలో చేర్చేందుకు కృషి చేస్తాం

### రాష్ట్ర వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ చైర్మన్ స్వప్న



**హోళగుంద, మార్చి 2, ప్రజా జ్యోతి న్యూస్** – వీరశైవుల సామాజిక సంక్షేమాభివృద్ధే ధ్యేయమని, వీరశైవులను ఓబీసీలో చేర్చేందుకు కృషి చేస్తానని వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి తుల్జాపూర్ స్వప్న అన్నారు.సోమవారం స్థానిక ఉరవకొండ స్వామి మఠం నందు వీరశైవుల ఆత్మీయ సమావేశం కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజర య్యారు .ముందుగా వీరశైవ బంధువులు ఆమెకు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వీరశైవులు అందరూ ఐక్యమత్యంగా ఉండాలని, కేంద్రంలో వీరశైవులను ఓబిసిలో చేర్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అలాగే మహిళలు స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేసుకుని ఆర్థికంగా బలోపేతం కావాలని తెలియజేశారు.ఆదోని డివిజన్ పరిధిలోని అన్ని గ్రామాల వీరశైవులను కలవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. వీరశైవ సామాజిక సంక్షేమాభివృదికి నా వంతు కృషి చేస్తానన్నారు.అనంతరం వీరశైవ బాంధవులు వీరశైవ స్మశాన వాటికకు ప్రహరీ గోడ,శ్రీ జగజ్యోతి బసవేశ్వర విగ్రహం ఏర్పాటు,వీరశైవులను ఓబీసీలో చేర్చాలని వినంతి పత్రం సమర్పిం చారు.ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ సులువాయి, ఎల్లార్తి, నెరనికి,మూగమానుగుంది తదితర గ్రామాల నుంచి నాయకులు,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# గ్రామాల్లో మట్టి రోడ్ల కష్టాలు తీర్చండి

### : సిపిఎం నేతలు

### గ్రావెల్ రోడ్లకు అనుమతులు ఇవ్వాలని ఎంపీడీఓకు వినతి



**కూనవరం, మార్చి 02 (ప్రజాజ్యోతి):**కూనవరం మండలం లోని పలు పంచాయతీల్లో అంతర్గత రహదారులు అత్యంత దుర్భరంగా మారాయని, తక్షణమే గ్రావెల్ రోడ్ల నిర్మాణానికి అనుమతులు మంజూరు చేయాలని పెద్దార్కూర్ సర్పంచ్ నాగమణి, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వర రావు, పాయం సీతారామయ్య ,స్థానిక సర్పంచులు, సిపిఎం నాయకులు కోరారు. సోమవారం కూనవరం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ జగన్నాధరావును కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కూటూరు, పెద్దార్కూర్, లింగాపురం, రేగులపాడు పంచాయతీల ప్రతినిధులు మాట్లాడుతూ.. గ్రామాల్లో కనీసం మట్టి రోడ్లు కూడా లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్వల్ప వర్షానికే వీధులన్నీ బురదమయంగా మారి నడవలేని స్థితి ఏర్పడుతోందని పేర్కొన్నారు. అత్యవసర సమయాల్లో వాహనాలు కూడా రాలేని పరిస్థితి నెలకొందని వారు ఎంపీడీఓ దృష్టికి తీసుకెళ్లారు. గ్రామ పంచాయతీల వద్ద ఉన్న నిధులతోనే గ్రావెల్ రోడ్లు వేయించేందుకు సిద్ధంగా ఉన్నామని, దీనికి సంబంధించి అధికారులు త్వరితగతిన అనుమతులు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. నిధులున్నా అనుమతులు లేక పనులు ఆగిపోవడంతో ప్రజల నుండి విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తోందని సర్పంచులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దార్కూర్ సర్పంచ్ నాగమణి, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరరావు, పాయం సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఈవెంట్ల పేరిట ప్రజా ధనాన్ని వృథా చేయొద్దు

- కూటమి పాలనలో ఆర్భాటాలే తప్ప పరిపాలన లేదు
- ప్రజా సమస్యలపై అశ్రద్ధ , ఈవెంట్లతో కాలక్షేపం
- కూటమి గొప్పలకు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారు
- సంక్షేమం కన్నా ప్రచారం పై మక్కువ చూపిస్తున్న చంద్రబాబు
- రాష్ట్రం తగలబడిపోతుంటే ఎమ్మెల్సీ , ఎమ్మెల్యేలకు క్రీడా ఉత్సవాలా ?
- ఇది ప్రజాప్రభుత్వం కాదు .. ఈవెంట్ల ప్రభుత్వం
- ప్రజా ధనాన్ని ప్రజా అవసరాల కొరకు వినియోగించాలి
- వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి ( పార్లమెంట్ ) దుంపల రామారావు



**శ్రీకాకుళం ,ప్రజా జ్యోతి న్యూస్ :** రాష్ట్రంలో కూటమి పాలన సాగుతున్న తీరు చూస్తుంటే ప్రజల అవసరాల కంటే ఆర్భాట కార్యక్రమాలకే అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు స్పష్టంగా కనిపిస్తుందని వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి ( పార్లమెంట్ ) , రాష్ట్ర కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్, రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల రామారావు ( లక్ష్మణ రావు ) అన్నారు. కూటమి పాలనపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేస్తూ పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఎన్నో ఆర్థిక , సామాజిక సమస్యలతో తల్లడిల్లుతున్న ఈ సమయంలో కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యలను పక్కన పెట్టి కార్యక్రమాల పేరిట ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తుందని ఆరోపించారు. కూటమి పాలన చూస్తు ంటే ఇది ప్రజా ప్రభుత్వం కాదు ఈవెంట్ల ప్రభుత్వం అన్న విషయం స్పష్టం అవుతుందని పేర్కొన్నారు. యోగా డే లు , డీఎస్సీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధిం చిన వారికి అభినందన సభ , ఎమ్మెల్సీ , ఎమ్మెల్యే లకు క్రీడా ఉత్సవాలు నిర్వహిస్తూ కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నారని ఆరోపించారు. విశాఖపట్నంలో జూన్ 21 న నిర్వహించిన అంతర్జాతీయ యోగా ఈవెంట్ కోసం కూటమి ప్రభుత్వం భారీగా రూ. 300 కోట్లు ఖర్చు చేసిందన్నారు. డీఎస్సీ 2024 కు ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందించే క్రమంలో విజయవాడ లో భారీ బహిరంగ సభకోసం రూ. 20 కోట్లు , ప్రతీ నియోజకవర్గంలో జరిగే క్రీడా పోటీలు లేదా ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో నిర్వహించే ఈవెంట్లకు క సగటున అయ్యే ఖర్చు 20 లక్షల నుండి 35 లక్షల వరకు నిధులను కేటాయించడం, సుమారు 175 స్థానాల్లో 60 కోట్లు ఖర్చు అవుతుందని ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేయడం కదా అని ప్రశ్నించారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల్లో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ మార్షల్ ఆర్ట్స్ క్రీడల ఈవెంట్ కోసం ప్రత్యేకంగా రూ 25 ఓట్లు , స్వర్ణాంధ్ర 2047 విజన్ లాంచ్ డాక్యుమెంట్ కోసం కోట్ల రూపాయలలో ఖర్చు చేశారని ఇది అంతా ఎవరి సొమ్ము అని మండిపడ్డారు.ఉద్యోగ నియామకాలను సక్రమంగా పూర్తి చేయడం ప్రభుత్వ బాధ్యత అని,దాన్ని కూడా వేడుకగా మార్చి ప్రచారం చేసుకోవడం ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేయడమేనని అన్నారు. కూటమి ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ లో యువజన సర్వీసులు మరియు క్రీడల అభివృద్ధికి సుమారు 440 కోట్ల రూపాయలు, ఆటవిడుపు మూడు రోజుల పాటు విజయవాడ ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో ఈవెంట్ నిర్వహించి ప్రజా ధనాన్ని వృథా చేశారన్నారు. ఇలా వేల కోట్ల ప్రజా ధనాన్ని ఈవెంట్ల కోసం ఖర్చు చేసే బదులు వ్యవసాయ రంగానికి ,విద్యా రంగానికి లేదా మెడికల్ కళాశాల అభివృద్ధికి ఖర్చు చేస్తే ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయకుండా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ , ఈవెంట్ల రూపంలో ప్రజాధనాన్ని వమ్ము చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు.

# డిప్యూటీ డైరెక్టర్ సరస్వతిని సస్పెండ్ చేయాలి

### డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 2 (ప్రజా జ్యోతి) :** ప్రొద్దుటూరు పట్టణంలో మోడంపల్లి ఎ స్సీ హాస్టల్ నందు పదవ తరగతి విద్యార్థి మృతి పట్ల జిల్లా ఉన్నత అధికారులు సమగ్ర విచా రణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని విధులు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన హాస్టల్ వార్డెన్ బ్రహ్మం సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ సరస్వతిని వెంటనే సస్పెండ్ చేయా లని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని డిమాండ్ చేశారు. సోమవారం బద్వేల్ పట్టణంలోని డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే మస్తాన్ షరీఫ్ ఎస్ కే ఆదిల్ లతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ...,. ప్రొద్దుటూరు మోడంపల్లి ఎస్సీ హాస్టల్ నందు పదో తరగతి విద్యార్థి మృతి ముమ్మటికి హాస్టల్ వార్డెన్ నిర్లక్ష్యం కనబడుతుందని అన్నారు విద్యార్థి ఆత్మహత్య వరకు సమస్య వెళ్ళింది అంటే వార్డెన్ పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనబడుతుంది అన్నారు ఈ మధ్యకాలంలో వసతి గృహాలలో విద్యార్థుల మరణాలు ఎక్కువగా జరుగుతున్నాయని ఇటువంటి సంఘటనలు బాధాకరం అన్నారు. సాంఘిక సంక్షేమ అధికారిని డిప్యూటీ డైరెక్టర్ సరస్వతి పర్యవేక్షణ లోపం వల్లే జిల్లాలో నిత్యం ఎస్సి హాస్టల్స్ లో మాత్రమే విద్యార్థుల ఆత్మహత్య సంఘటనలు జరుగుతుంటే డిప్యూటీ డైరెక్టర్ ఏం చేస్తున్నారని ప్రశ్నించారు గతంలో జమ్మలమడుగు లోని ఎస్సీ హాస్టల్స్ లో విద్యార్థినిలు ఆత్మహత్య సంఘటన ముద్దనూరులో ఎస్సీ హాస్టల్లో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ సంఘటన వంటి సంఘటనలు చాలా జరిగాయని అయినా జిల్లా అధికారి పర్యవేక్షణ లోపం వార్డెన్లతో లాలూచీ విధానంతోనే ఇటువంటి సంఘటనలు పునరావృతం అవుతున్నాయని అన్నారు విద్యార్థి మృతి పట్ల సమగ్ర విచారణ జరిపించాలని విద్యార్థులు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన హాస్టల్ వార్డెన్ బ్రహ్మం సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ సరస్వతిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నామని విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలని లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేపడుతామని వారు హెచ్చరించారు.

# మావుళ్ళమ్మ అమ్మవారి వెండి కిరీటానికి కంబాల 10 లక్షలు విరాళం...

### అమ్మవారి అలయంలో కమిటీ సభ్యులకు చెక్ లు అందజేత



**గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి, శ్రీహ రిమణికంఠ) మార్చి 2 ::** తూర్పుగోదావరి జిల్లా, రాజానగరం నియోజకవర్గం సీతానగరం గ్రామంలోని మావుళ్ళమ్మ అమ్మవారి వెండి కిరీటానికి విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు గారు 10 లక్షలు రూపాయలు భారీ విరాళాన్ని సోమవారం అందించారు. సీతానగరం గ్రామంలో మావుళ్ళమ్మ అమ్మవారి జాతర 12 సంవత్సరాలకు ఒక్కసారి జరుగుతుందని, ఈ ఏడాది జరిగే జాతర సందర్భంగా అమ్మవారికి వెండి కిరీటం చేయించాలని ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, గత నెలలో కంబాల శ్రీనివాసరావు గారిని కలిసి కోరారు. దీనిపై స్పందించిన ఆయన వెండి కిరీటానికి 10 లక్షలు రూపాయల విరాళం ప్రకటించారు. దీనిలో భాగంగా సోమవారం కంబాల శ్రీనివాసరావు గారు సీతానగరం గ్రామాన్ని సందర్శించారు. ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు ఘన స్వాగతం పలికి, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. తొలిత సాయిబాబా, వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం మావుళ్ళమ్మ ఆలయం వరకు ర్యాలీగా వెళ్ళి, ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి మూడున్నర కిలోల వెండి కిరీటానికి గాను 2.50 లక్షలు చొప్పున నాలుగు చెక్కులు, పది లక్షలు రూపాయలు విరాళం కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలి

### జడ్జి బి. రూపశ్రీ



**కనిగిరి మార్చి 2 ప్రజాజ్యోతి :** మార్చి 14న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో భాగంగా సోమవారం కనిగిరి కోర్టు ఆవరణలో కనిగిరి కోర్టు పరిధిలో ఉన్న పోలీస్ అధికారులకు సమావేశం ఏర్పాటు చేసినారు. ఈ సమావేశంలో కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్,జూనియర్ సివిల్ జడ్జి బి. రూపశ్రీ మాట్లాడుతూ రాజీ మార్గమే రాజమార్గమని అన్నారు. కక్షిదారులు రాజీ మార్గం ద్వారా కేసులు పరిష్కరించుకోనేటట్లు చూడాలని పోలీస్ వారిని ఆదేశించారు. వాది, ప్రతివాదులకు లోక్ అదాలత్ పై అవగాహన కలిగించి ఈ జాతీయ లోక్ అదాలత్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోని కేసులను పరిష్కరించుకోనే విధంగా పోలీస్ వారు కృషి చేయాలని అన్నారు.

# టిడిపి జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మకు అభినందనలు తెలిపిన నాయకులు

### ఎంపీ బస్తిపాటి నాగరాజు, రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మలకు ఘన సన్మానం



**హోళగుంద, మార్చి 02, ప్రజా జ్యోతి న్యూస్** – తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బుజ్జమ్మలను టిడిపి మండల నాయకులు బుడగ జంగాల రామాంజిని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారికి శాలువాలు,పూలమాలలతో ఘనంగా సన్మానించి తమ గౌరవాన్ని చాటుకున్నారు. నాయకత్వానికి అండగా ఉంటూ, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగు తున్న జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఆలూరు ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి, రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బుజ్జమ్మలకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఇటీవల ఉరుకుంద లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం బోర్డు డైరెక్టర్గా నియమితులైన సుధాకర్ ను ఘనంగా సన్మానించారు

# వందేళ్ళ చరిత్రకు భూమి పూజ చేసిన భూమా వర్గం.

### సీసీ రోడ్డుకు భూమి పూజ చేసిన లక్ష్మీరెడ్డి నాగిరెడ్డి పుల్లారెడ్డి ఎదుర్ల నాగ సురేష్



**శిరివెళ్ళ మార్చి 02 ప్రజా జ్యోతి న్యూస్ :** సిరివెళ్ల మండల పరిధిలోని యర్రగుంట్ల గ్రామంలో సుమారు 100 ఏళ్లకు పైబడి ఉన్న ఒక పురాతన మట్టి రహదారిని సీసీ రోడ్డుగా నిర్మాణం చేపట్టేందుకు ఆళ్లగడ్డ శాసన సభ్యురాలు భూమా అఖిలప్రియ వర్గం సోమవారం భూమి పూజ చేశారు. కేసీ కెనాల్ నీటి సంఘం అధ్యక్షులు కమతం లక్ష్మిరెడ్డి టిడిపి యువనేత సత్తారు నాగిరెడ్డి కాపు సామాజిక వర్గ టిడిపి యువ నేత ఎదుర్ల నాగ సురేష్ తదితర ప్రముఖులు మౌలిక వసతుల కల్పనకు ఆళ్లగడ్డ శాసన సభ్యురాలు భూమా అఖిలప్రియ ఆదేశాల మేరకు పూజలు నిర్వహించి టెంకాయ కొట్టి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా కమతం లక్ష్మిరెడ్డి మాట్లాడుతూ ఆళ్లగడ్డ శాసన సభ్యురాలు భూమా అఖిలప్రియ ఆదేశాల మేరకు పలు వీధులను సిసి రోడ్లుగా మలుస్తున్నట్లు తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ హయాంలో కులమతాలకు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని మౌలిక వసతుల కల్పనలో మరియు ప్రజల అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో రాజీ పడే ప్రసక్తే లేదని కమతం లక్ష్మిరెడ్డి తెలియజేశారు.యర్రగుంట్ల మేజర్ గ్రామపంచాయతీలో మౌలిక వసతుల కల్పనకు అభివృద్ధి మరియు సంక్షేమ పథకాల అమలుకు భూమా అఖిల ప్రియ , భార్గవ్ రామ్, మరియు జగత్ విఖ్యాత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని ఈ సందర్భంగా ఎదుర్ల నాగసురేష్ కుమార్ తెలియజేశారు.

# చింతూరు పోలీసుల ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు



**చింతూరు.మార్చి 2.ప్రజాజ్యోతి :** అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు సందర్భంగా పోలీసు ఉన్నతాధికారులైన డి జి పి హరీష్ గుప్తా , పోలవరం జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ , ఏఎస్పీ బొడ్డు హేమంత్ ఆదేశాల మేరకు ఈనెల 28 నుండి మార్చి 8 వరకు అంతర్జాతీయ మహిళాసాధికారితా వారోత్సవాలు జరుపుతున్నారు.ఈ సందర్భంగా సోమవారం చింతూరులోని గిరిజన బాలికోన్నత పాఠశాల లో సోమవారం విద్యార్థినులకు పెయింటింగ్, మహిళా సాధికారిక – భద్రతపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చింతూరు ఎస్ఐ రమేష్, మహిళా పోలీస్ స్టేషన్ ఎస్ఐ శ్రీలత సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# వైభవంగా శ్రీ వేంకటేశ్వరునికల్యాణోత్సవం

## కనుల పండువగా వేడుకలు..భారీగా తరలివచ్చిన భక్తజనం



**ఎటపాక, మార్చి 02 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండలంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. సోమవారం మండల పరిధిలోని వెంకటరెడ్డిపేట, గుండాల కాలనీ గ్రామాల్లో వెలసిన శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయాల్లో అలివేలు మంగ, పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కల్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా, కనుల పండువగా నిర్వహించారు. ఉదయం స్వామివారిని, అమ్మవార్లను పల్లకిలో ఊరేగిస్తూ ఆలయం నుంచి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కల్యాణ మండపానికి తీసుకువచ్చారు. అర్చకులు గొట్టుపుళ్ళ రాజగోపాలాచార్యులు బృందం ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చారణల నడుమ మధుపర్కం, జీలకర్ర-బెల్లం, మాంగళ్య ధారణ వంటి ఘట్టాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. కల్యాణ వేడుకను వీక్షించేందుకు తెలంగాణ ,ఆంధ్ర పరిసర ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. గోవింద నామస్మరణతో ఆలయ ప్రాంగణాలు మారుమోగాయి. కల్యాణం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేపట్టారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పక్కా ఏర్పాట్లు చేశారు.

# భక్తులకు విజ్ఞప్తి

## శ్రీ గంగమ్మ దేవస్థానము తాత్కాలిక మూసివేత



**చింతకొమ్మ దిన్నె ప్రజాజ్యోతి శ్రీరామ్ :** కడప జిల్లా, సి.కె.దిన్నె మండలం, కొత్తపేట గ్రామంలో ఉన్న శ్రీ గంగమ్మ దేవస్థానముకు సంబంధించి భక్తులకు మరియు ప్రజలకు తెలియజేయునది ఏమనగా---

రేపు అనగా 03-03-2026 (మంగళవారం) నాడు సంపూర్ణ చంద్రగ్రహణం ఉన్న కారణంగా ఉదయం 10:00 గంటల నుండి శ్రీ గంగమ్మ దేవత దేవస్థానము మూసివేయబడును.తదుపరి రోజు అనగా 04-03-2026 (బుధవారం) తెల్లవారుజామున 5:00 గంటలకు ఆలయ అర్చకులు దేవస్థానమును సంప్రోక్షణ చేసి, అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించబడును. ఆ తరువాత భక్తులను దర్శనానికి అనుమతించబడును.కావున భక్తులందరూ ఈ విషయాన్ని గమనించి దేవస్థాన నిర్వాహకులకు సహకరించగలరని మనవి చేయుచున్నాము.

ఇట్లు,ఈ.ఓ.యం. కృష్ణ నాయక్ ,చైర్మన్: సోమల మాధవరెడ్డి

# గోపవరం హత్య కేసు: 5 మంది అరెస్ట్!

**మార్చి 2 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** ప్రొద్దుటూరు, వై.ఎస్.ఆర్ కడప జిల్లా గోపవరం గ్రామంలో లారీ డ్రైవర్ షేక్ మహమ్మద్ హత్య కేసులో 5 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితులుగా గుర్తించిన నేరబోయిన చిన్న కంబయ్య, ఆర్కట వేముల షాకీర్, తిప్పగాళ్ళ వెంకటేష్, షేక్ మహమ్మద్ మరియు ఒక బాల నేరస్తున్ని పోలీసులు అరెస్ట్ చేశారు.గత నెల 27 న రూ.6 వేలు బాకీ డబ్బుల విషయంలో వాగ్వాదం ఘర్షణకు దారితీసి, మృతుడిపై పైన తెలిపిన నిందితులు కాళ్ల, చేతులతో మరియు ఇనుప రాడ్ తోను,మోటార్ సైకిల్ తాళం తో పొడిచి గాయ పరిచారు. గాయపడిన మృతుడిని ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అక్కడి నుండి కడప రిమ్స్ ఆసుపత్రికి రిఫర్ చేయగా, చికిత్స పొందుతూ మృతుడు మరణించినట్లు పోలీసులు తెలిపారు. కేసు దర్యాప్తు చేసి ఏ దినం పైన తెలిపిన నిందితులను చిన్న శెట్టిపల్లి సమీపంలో ప్రొద్దుటూర్ రూరల్ సిఐ యం.నాగ భూషణ్ మరియు ఎస్సై శ్రీకాంత్ లు అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేసి వారిని గౌరవ న్యాయస్థానం ఎదుట హాజరుపరచగా, కోర్టు వారిని 14 రోజులు జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపింది.

# 'విజిబుల్ పోలీసింగ్' -- ప్రజల భద్రతకు భరోసా

## -- సి.కె.దిన్నె ఎస్ఐ శ్రీనివాసులు రెడ్డి

**చింతకొమ్మ దిన్నె ప్రజాజ్యోతి ప్రతినిధి: శ్రీరామ్ :** వై.ఎస్.ఆర్ కడప జిల్లాలో ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణతో పాటు శాంతి భద్రతలను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా 'విజిబుల్ పోలీసింగ్' కార్యక్రమాన్ని విస్తృతంగా, కట్టుదిట్టంగా మరియు నిరంతరంగా అమలు చేస్తున్నట్లు సి.కె.దిన్నె ఎస్ఐ శ్రీనివాసులు రెడ్డి తెలిపారు.షెల్కే నచికేత్ విశ్వనాథ్, ఐపీఎస్ ఆదేశాల మేరకు చింతకొమ్మ దిన్నె మండలం పరిధిలోని అగాడివీధిలో 'విజిబుల్ పోలీసింగ్' కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. నేరాలకు ముందస్తు నియంత్రణతో పాటు ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.

**నేర నియంత్రణపై కఠిన చర్యలు :** మండలంలో అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గంజాయి సహా నిషేధిత మత్తు పదార్థాల అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలు, నేర ప్రవృత్తులు కలిగిన వ్యక్తులపై గట్టి నిఘా కొనసాగిస్తున్నామని చెప్పారు.నేరాలకు తావులేని జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రత్యేక బృందాలతో నిరంతర గస్తీలు చేపట్టి కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు స్పష్టం చేశారు.

**సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన :** రోజురోజుకు పెరుగుతున్న సైబర్ నేరాల నేపథ్యంలో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు.తెలియని లింకులను క్లిక్ చేయరాదని, ఓటీపీలు, బ్యాంక్ ఖాతా వివరాలు, పాస్‌వర్డులు, వ్యక్తిగత సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరితోనూ పంచుకోరాదని అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రజలకు తెలియజేస్తున్నామని తెలిపారు.



సైబర్ మోసాల బారిన పడిన వెంటనే ఆలస్యం చేయకుండా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

**రోడ్డు భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత :** రహదారి ప్రమాదాలను నివారించడమే లక్ష్యంగా ట్రాఫిక్ నియమాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పిస్తున్నామని ఎస్ఐ తెలిపారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీటుబెల్ట్ వినియోగించాలని సూచించారు.మైనర్ డ్రైవింగ్, సెల్‌ఫోన్ ఉపయోగిస్తూ వాహనం నడపడం, మద్యం సేవించి వాహనం నడపడం వంటి ప్రమాదకర చర్యలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.అలాగే ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకున్నా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# ప్రతి గ్రామంలోని స్వర్ణ గ్రామ వార్డు కార్యాలయాలు

**(ప్రజాజ్యోతి /చింతలపూడి) :** చట్టం అమలు కావాలని కోరిన ఇండియన్ యాక్ట్స్ అవేర్నెస్ వాలంటరీ ఆర్గనైజేషన్ మీర్జాఫర్ అలీ, అయ్యంకి సురేష్ బాబు. ఏలూరు జిల్లా, విద్యాశాఖ అధికారి, సమగ్ర శిక్ష అసిస్టెంట్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్, జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారులనుకు ఇండియన్ యాక్ట్స్ అవేర్నెస్ వాలంటరీ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, అయ్యంకి సురేష్ బాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సయ్యద్ మీర్జాఫర్ ఆలీ జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ మండల విద్యాశాఖ అధికారి కార్యాలయాలు, స్వర్ణ గ్రామ వార్డు సచివాలయాలలో విద్యాహక్కు చట్టం 2009 సెక్షన్ 12 సబ్ సెక్షన్ ఒకటి క్లాజ్ సి అనుసరించి ప్రవేట్ అండ్ కార్పొరేట్ పాఠశాలల్లో పేద విద్యార్థులకు మరియు షెడ్యూల్ కులాలు, షెడ్యూలు తెగలు, హెచ్ఐవి, వ్యాధిగ్రస్తుల పిల్లలకు చట్టబద్ధంగా మంజూరు చేయవలసి ఉన్న 25 శాతం సీట్లను నేడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారికంగా భర్తీల నిమిత్తం ఉత్తర్వులు ఇచ్చి ఉన్నందున ఇట్టి ఉత్తర్వులు విద్యాశాఖ అధికారులు మరియు జిల్లాస్థాయి రాష్ట్రస్థాయి ఆయా శాఖల అధిపతులు నిర్లక్ష్యంతో ప్రభుత్వ ఉత్తర్వులు నామమాత్రపు షరతులుగా విధి నిర్వహణ నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్నారని ఆర్గనైజేషన్ సభ్యులు జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు జిల్లా విద్యాశాఖ అధికారిని యం. వెంకటేశ్వరమ్మ, సమగ్ర శిక్ష అసిస్టెంట్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ పంకజ్ కుమార్, జిల్లా పరిషత్ సీ.ఈ.వో. శ్రీహరి వార్కి నిర్లక్ష్యం తగదని ఇండియన్ వాలంటరీ ఆర్గనైజేషన్ సభ్యులు తెలిపి, ప్రతి గ్రామంలోని స్వర్ణ గ్రామ వార్డు కార్యాలయాలు, మండల విద్యాశాఖ అధికారి కార్యాలయాలలో" ఉచిత సీట్ల నమోదు అర్జీలు ఆన్లైన్ చేయాలని, అలాగే రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రైవేట్ అండ్ కార్పొరేట్ స్కూల్స్ లోని ఒకటి నుండి పదవ తరగతి వరకు 25% సీట్లను కూడా భర్తీ నిమిత్తం ఉత్తర్వులు మంజూరు చేయాలని సిఫార్సు చేయవలసిందిగా



అధికారులను కోరారు, ఈ సందర్భంగా సమగ్ర శిక్ష అసిస్టెంట్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ పంకజ్ కుమార్ ఆర్గనైజేషన్ సభ్యులు అభిలాష మేరకు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం కార్యాలయం నందు 25% సీట్ల భర్తీ నిమిత్తము ప్రచార యోగ్యమైన ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి యున్నారు, జిల్లా పరిషత్ సీ.ఈ.ఓ.వారు జిల్లాలోని అన్ని స్వర్ణ వార్డు కార్యాలయాల్లో అప్లికేషన్లు ఆన్లైన్ నిమిత్తం ప్రత్యేకమైన ఉత్తర్వులు జారీ చేస్తున్నట్లు తెలియజేశారు, ఆర్గనైజేషన్ సభ్యులు తెలిపిన రీతిగా ప్రతి ప్రభుత్వ కార్యాలయం నందు 25 % సీట్లు భర్తీ కొరకు ప్రత్యేక ప్రచార బోర్డ్స్ ఏర్పాటు చేస్తామని, సి.ఈ.ఓ. తెలియజేశారు,ఇట్టి అవకాశాన్ని పేద విద్యార్థులు ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఇండియన్ యాక్ట్స్ అవేర్నెస్ వాలంటరీ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు అయ్యంకి సురేష్ బాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సయ్యద్ మీర్జాఫర్ అలీ, ఆర్గనైజేషన్ రాష్ట్ర చైర్మన్ సయ్యద్ లాల్ సాహెబ్, ప్రేమ్ నరసింహన్, యశ్వంత్ కుమార్, లక్ష్మి, తదితరులు కోరారు...

# గ్రంధాలు సన్మార్గాన్ని చూపుతాయి...

## జీకేసి ట్రస్ట్ చైర్మన్ మొహమ్మద్-జమాల్ ఖాన్.





**చింతూరు.మార్చి 2.ప్రజాజ్యోతి :** అందరి దైవం ఒకటే... ఆకలిదప్పులు ఒకటే...ఖురాన్ అయినా .. పురాణమైన.. బైబిల్ అయినా... భగవద్గీత అయినా చూపే రుజుమార్గాలు ఒకటే అని జెకెసి ట్రస్ట్ చైర్మన్ తెలుగుదేశం మండల అధ్యక్షులు జమాల్ ఖాన్ పేర్కొన్నారు. మోతుగూడెం పంచాయతీలో నూకాలమ్మ ఆలయంలో భక్తుల కోరిక మేరకు త్రాగునీటి బోరు ఏర్పాటు చేయడం జరిగింది.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల దాహార్తిని తీర్చేందుకు మంచినీరు ఏ విధంగా కుల మతాలు తేడా లేకుండా అందరి దాహాన్ని తీర్చుతుందో అదేవిధంగా మనమందరం మనుషులుగా ఒకరినొకరు ప్రేమతో సహృదయంతో మనుగడ సాగించాలని దేవుడు గుడిలోనూ మసీదులోనూ మందిరములోనూ లేడని మంచి పనుల్లోనే ఉన్నాడని అవి అందరూ చేయవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో నూకాలమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు పెరుమాళ్ళ దేవుడు, చల్లపల్లి అప్పారావు, కసింకోట నూకరాజు, సన్యాసిరావు, టిడిపి ఎంపీటీసీ వేగి నాగేశ్వరరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యుడు పి సాల్మన్ రాజు.నాయకులు కర్ణం శీను మడివి ఓలయ్య తదితరులు పాల్గొన్నారు.

# రామయ్య పెళ్లి కొడుకు!..అందరూ ఆహ్వానితులే!..

## నేడు చంద్రగ్రహణం -మరునాడు రామయ్య పెళ్లి కొడుకు!..

## శ్రీరామగిరి దేవస్థానం చైర్మన్ పెందుర్తి సుదర్శన్ రావు!..





**వి.ఆర్.పురం,మార్చి2(ప్రజాజ్యోతి) :** 4వ తారీకున పెళ్లి కొడుకును చేస్తున్నాం,అందరూ ఆహ్వానితులే! జై శ్రీరామ్ భక్తులు, వచ్చి ఈవేడుకను కల్లారా చూచి తరించాలని,శ్రీరాముడి కృపను పొందాలని శ్రీరామగిరి దేవస్థానం చైర్మన్ పెందుర్తి సుదర్శన్ రావు,భక్తులను,ప్రజలను కోరారు.సోమవారం పోలవరం జిల్లా వరరామచంద్రాపురం,మండలంలోని శ్రీరామగిరి గ్రామ ములో శబరి,గోదావరి,సంఘమం,నదిఒడ్డున గిరిపై(గుట్టపై) వెలసియున్న శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి ఆలయమునందు ప్రతి సంవత్సరము చైత్రశుద్ధపౌర్ణమి హోలీ పండు గరోజు శ్రీరామచంద్రుని పెళ్ళికొడుకుని చేయడంఆనవాయితీగా వస్తుందని,నేడు చంద్ర గ్రహణం ఏర్పడుతుండటంతో మరునాడు బుధవారం రోజునరామయ్యను పెండ్లికొడుకు నిచేయడానికి నిర్ణయించినట్లు శ్రీరామగిరి దేవస్థానం చైర్మన్ పెందుర్తి సుదర్శన్ రావు,ఆలయ కమిటీ సభ్యులు ఓ ప్రకటనలోతెలిపారు.4తారీఖున శ్రీరాముని పెండ్లి కొడుకుని చేస్తున్నందున భక్తులందరూ పాల్గొని జయప్రదంచేయాలని శ్రీరాముడి,కృపకు పాత్రులు కాగలరని కోరారు. భక్తులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు.ఈవేడుకను సాంప్రదాయ పద్ధతిలో ఎప్పటిలాగానే చేస్తున్నామన్నారు.

# దొర్వి లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధికి కృషి.



**రుద్రవరం మార్చి 02 ప్రజా జ్యోతి న్యూస్ :** నల్లమల అటవీ ప్రాంతంలో వెలసిన దుర్వి లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని మాజీ పార్లమెంట్ రాజ్యసభ సభ్యులు గంగుల ప్రతాపరెడ్డి తెలిపారు. సోమవారం అయిన రుద్రవరం సమీపంలో నల్లమల అటవీ ప్రాంతంలో వెలసిన దొర్వి లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని సందర్శించి లక్ష్మీనరసింహ స్వామికి ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము అధికారంలో ఉన్నప్పుడు దొర్వి లక్ష్మీనరసింహస్వామి ఆలయం మీదుగా గండ్ల ఏరు వాగు వరకు రోడ్డు నిర్మాణము చేపట్టడం జరిగిందన్నారు. దీంతో రవాణా సౌకర్యం మెరుగుపడి భక్తులు దేవస్థానాలను దర్శించుకోవడానికి వీలు ఏర్పడిందన్నారు. రోడ్డును మరింత అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపడతామన్నారు. బీటీ రోడ్డు నిర్మాణాలు పూర్తయితే ఈ ప్రాంతము పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఆయన వెంట ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ కమిటీ మాజీ చైర్మన్, వైసిపి సీనియర్ నాయకులు గంధం రాఘవరెడ్డి, గంగుల భరత్ కుమార్ రెడ్డి, పుల్లారెడ్డి, సుదర్శన్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# ప్రొద్దుటూరులో 10 తరగతి విద్యార్థి ఆత్మహత్య!



**మార్చి 2 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** ప్రొద్దుటూరు మోడంపల్లిలోని ప్రభుత్వ వసతి గృహంలో విద్యార్థి బలవన్మరణం.వసతిగృహంలోని చెట్టుకు ఉరేసుకుని విద్యార్థి నరసింహులు ఆత్మహత్య. వసతిగృహం సమీపంలోని ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థి. ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని ఆసుపత్రికి తరలించిన పోలీసులు. ఆత్మహత్యకు కారణాలపై ఆరాతీస్తున్న పోలీసులు. విద్యార్థి నరసింహులు స్వగ్రామం మైలవరం మండలం కల్లుట్ల గ్రామం. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# సమర్థవంతంగా రీ భూ సర్వే నిర్వహించాలి

అన్నమయ్య జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి వంగిమల్ల రంగారెడ్డి

**రామాపురం మార్చి 02 ప్రజా జ్యోతి :** ప్రస్తుతం జరుగుతున్న రీ భూ సర్వే సమర్థవంతంగా నిర్వహించాలని అన్నమయ్య జిల్లా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగి మల రంగారెడ్డి తెలిపారు. సోమవారం రామాపురం మండలంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి రామాపురం తాసిల్దార్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో జరిగిన భూ సర్వే సక్రమంగా జరగకపోవడంతో భూ సర్వే మళ్ళీ కొనసాగుతుందని ఆయన అన్నారు. గతంలో ఏ విధంగా చేసినారో అదే విధంగా ఇప్పుడు కూడా అధికారులు కొనసాగిస్తున్నారని అన్నారు. రైతుల సర్వే చేసేటప్పుడు ఒక సర్వే నెంబర్లు నలుగురు రైతులు కొనసాగుతూ ఉంటే వారిలో ఇద్దరికి మాత్రము తెలియజేసి సర్వే పూర్తి అయిపోయిందని చేతులు దులుపుకుంటున్నారు. మిగతా ఉండబడిన ముగ్గురు రైతులు ఏమైనరు అనేది మీరు ఆలోచించడం లేదు మేము రైతు సంఘం గా ఒకటే డిమాండ్ చేస్తున్నాం సార్ ఈ విధంగా మీరు సర్వే చేయించడం కరెక్ట్ కాదు అని తెలిపారు. ఇప్పటికైనా మీ స్టాప్ అందరికీ మీటింగ్ పెట్టి రైతులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతుకు న్యాయం జరగనీయడల మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు రైతులను సేకరించుకొని అన్యాయం జరిగిన రైతులతో మేము ఆందోళన చేసి చేస్తామన్నారు. నేను పక్షంలో ఏపీ రాజధానిలో రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని ఆయన తెలిపారు. విజయవాడ కూడా పోయే అవకాశాలు తెలియజేస్తున్నాం ప్రభుత్వ లేమో రైతులకు న్యాయం చేస్తాం రీ సర్వే చేస్తున్నామని వారు చెపుతున్నారు తప్ప అధికారులకు ఏ విధంగా చేస్తున్నారు అని చెప్పడం లేదు ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు నాయకులు అవగాహన పెంచి రైతులకు న్యాయం చేయాలని మేము రైతు సంఘం ఒకటే డిమాండ్ చేస్తున్నాం ఒక అసైన్మెంట్ భూమి అసైన్మెంట్ లో పాస్ చేసి ఎకరా నా రెండు ఎకరాల ఒక మనిషికి పట్టా ఇస్తే వారికి వెంటనే డిఫారం ఇస్తారు ఆ తర్వాత ఆ పాస్ బుక్కు మంజూరు చేస్తారు అది ఒక సంవత్సరం గడసక ముందే అతని పైన ఆన్లైన్ క్యాన్సల్ చేస్తున్నారు అది ఏ విధంగా అతనిపైన ఆన్లైన్లో లేకుండా ఎట్లా పోతాదో అధికారులే మాకు చెప్పాలి ప్రభుత్వాలు మండల స్థాయి అధికారుల నుంచి జిల్లా స్థాయి అధికారుల వరకు రైతులకు న్యాయం చేయని ఏడల ఆందోళన చేసేదానికి మేము అన్నివేళలా సిద్ధంగా ఉన్నామని రామాపురం తాసిల్దారుకు ఆయన తెలియజేశారు ఈ సమావేశంలో రైతులు చెన్నారెడ్డి భాస్కర పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వం తోనే ప్రతి గ్రామం అభివృద్ధి

– ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ.

**రుద్రవరం మార్చి 02 ప్రజా జ్యోతి న్యూస్ :** కూటమి ప్రభుత్వంతోనే ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. సోమవారం మండల కేంద్రం రుద్రవరంలో పర్యటించి నూతనంగా నిర్మించిన పలు సిసి రోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో కార్యాలయం, ఎస్సీ కాలనీ, మరియు బెస్త కాలనీలలో నిర్మించిన సిసి రోడ్లను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అఖిల ప్రియా మీడియాతో మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేస్తున్నామని, ముఖ్యంగా మౌలిక సదుపాయాల కల్పనలో ఎక్కడా రాజీ పడబోమని ఆమె పేర్కొన్నారు. మొదటి విడతలో 49 లక్షల రూపాయలు, రెండో విడతలో 89 లక్షల రూపాయలతో సిమెంటు రోడ్లు, డ్రైనేజీ పనులు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. మార్చి చివరి నాటికి నియోజక వర్గంలోని చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని ఆమె రైతులకు భరోసా ఇచ్చారు. కుందూ నది నుంచి కేసీ కెనాల్‌కు లిఫ్ట్ ఇరిగేషన్ పనుల ప్రతిపాదనలను ఇప్పటికే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు, మార్చి 10న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో జరిగే సమావేశంలో వీటిపై తుది నిర్ణయం తీసుకుంటామని ఆమె తెలిపారు. రుద్రవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధునీకరణకు 42 లక్షల రూపాయలు కేటాయించి పనులు పూర్తి చేసినట్లు వివరించారు.అనంతరం స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే, కూటమి ప్రభుత్వ హయాంలో ప్రతి పేదవాడికి న్యాయం జరుగుతుందని, అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతాయని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎల్వి రంగనాయకులు శెట్టి, పోలా గురుమూర్తి, కొమ్మలపాటి రాజారావు, అల్లడి శేఖర్, ఎర్రం ప్రతాపరెడ్డి, బివి కృష్ణారెడ్డి, పెద్ద పుల్లారెడ్డి, బాచిపల్లి వెంకటనారాయణ,బండారు బాలరాజు, మజ్జిగ చంద్ర, ముల్లా రజాక్, నాగేశ్వర రెడ్డి, లక్ష్మీనారాయణ, పలువురు అధికారులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# జీలుగుమిల్లి మండలంలో ఘనంగా మహిళా చైతన్య వారోత్సవాలు

**( ?జీలుగుమిల్లి / ప్రజా జ్యోతి ) :** అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకుని జీలుగుమిల్లి మండలంలోని విద్యాసంస్థల్లో మహిళా భద్రత, హక్కులు మరియు సాధికారతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలోని జీలుగుమిల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ మరియు దర్భగూడెం పీటర్సన్ హైస్కూల్ లలో విద్యార్థినీ విద్యార్థులకు ఈ అంశాలపై విస్తృత అవగాహన కల్పించారు.

**ఉత్సాహంగా సాగిన పోటీలు :** ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి వారిలోని సృజనాత్మకతను వెలికితీశారు.

**వ్యాసరచన పోటీలు:** "ఉమెన్ సేఫ్టీ అండ్ ఉమెన్ ఎంపవర్‌మెంట్" (మహిళా భద్రత మరియు సాధికారత) అనే అంశంపై నిర్వహించిన పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మహిళల సమాన హక్కులు, విద్య ప్రాముఖ్యత మరియు సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర గురించి తమ అభిప్రాయాలను వ్యాసాల రూపంలో చక్కగా వివరించారు.






**చిత్రలేఖన పోటీలు :** మహిళా సాధికారతను ప్రతిబింబించేలా విద్యార్థులు వేసిన చిత్రాలు అందరినీ ఆకట్టుకున్నాయి.మహిళల ఆత్మవిశ్వాసం, స్వావలంబన మరి యు లింగ సమానత్వాన్ని తమ చిత్రాల ద్వారా ప్రతిభా వంతంగా ఆవిష్కరించారు.

**కార్యక్రమ లక్ష్యం :**విద్యార్థుల్లో మహిళల పట్ల గౌరవ భావాన్ని పెంపొందించడమే కాకుండా, సమాజంలో మహిళా భద్రతపై సానుకూల దృక్పథం తీసుకురావడమే ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. భవిష్యత్తు తరాలు మహిళల హక్కులను గౌరవించేలా తీర్చిదిద్దేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

# రాహుల్ గాంధీని కలిసిన యం.యం.డి.ఇమామ్ ఫ్యామిలీ

అనంతపురం సిటీ డిసిసి అధ్యక్షుడు ఇమామ్ కు అభినందనలు తెలిపిన రాహుల్ గాంధీ




**(ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి మార్చి 02) :** తెలంగాణ రాష్ట్రం వికారాబాద్ లో నూతన డిసిసి జిల్లా, సిటీ డిసిసి అధ్యక్షుల సంఘటన్ శ్రీజన్ అభియాన్ 10 రోజుల శిక్షణ పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా సోమవారం అనంతగిరి హరిత రిసార్ట్ నకు రాహుల్ గాంధీ, ఏపీసీసీ రాష్ట్ర అధ్యక్షురాలు వై.ఎస్. షర్మిలా రెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా నూతన డిసిసి అధ్యక్షుల కుటుంబ సభ్యులతో ఫోటో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం సిటీ డిసిసి అధ్యక్షుడుగా శిక్షణ పూర్తి చేసుకున్న యం.యం.డి.ఇమామ్ కు ప్రశంస పత్రం, చరక, అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులతో రాహుల్ గాంధీ కాసేపు ఆత్మీయంగా గడిపారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఏపీ, తెలంగాణ డిసిసి అధ్యక్షులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి ఉత్సాహపరిచారు. దేశ వ్యాప్తంగా ఉన్న రాజకీయ పరిస్థితులు, ఏపీలో బూత్ స్థాయి నుండి కాంగ్రెస్ పార్టీ బలోపేతం కొరకు దిశా నిర్దేశం చేస్తూ ప్రజలతో మమేకం అవడంపై పలు సూచనలు తెలిపారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలో తీసుకోనీ రావడానికి, ఏపీలో ఉన్న పరిస్థితులను నేరుగా అడిగి తెలుసుకున్నారు. డిసిసి అధ్యక్షులు మీ బాధ్యతలను ఎవరైతే సమర్థవంతంగా నిర్వహిస్తూ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తారో వారికి ఎమ్మెల్యేగా, యం.పి గా, రాజకీయ ఎదుగుదలకు తన సహకారం అందజేస్తూ అండగా నిలుస్తానని రాహుల్ గాంధీ భరోసా ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో యం.యం.డి.ఇమామ్ కుటుంబ సభ్యులతో కలసి పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ తవ్వకాలపై గ్రామస్తులు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు

. త్వరలో మంత్రి లోకేష్ బాబును కలవనున్న గ్రామస్తులు




**తాళ్లపూడి ,మార్చి 2, ప్రజాజ్యోతి న్యూస్ :** తాళ్లపూడి మండల తాడిపూడి ఓపెన్ రీచ్ లో నిబంధనలకు తూట్లు పొడుస్తూ చట్ట విరుద్ధంగా ర్యాంపు నిర్వహకులు ఇసుక అక్రమ తవ్వకాలు అక్రమ రవాణను సాగిస్తున్నారని అటువంటి వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని తాడిపూడి గ్రామానికి చెందిన నామా సురేంద్ర కుమార్ ,సిద్ధన రాధాకృష్ణ మరియు కొంత మంది గ్రామస్తులుసోమవారం జరిగిన పి జి ఆర్ ఎస్ లో జిల్లా కలెక్టర్ కు , జిల్లా ఎస్పీకు, జిల్లా మైనింగ్ ఏడీ, తాళ్లపూడి తాసిల్దార్ కు, తాళ్లపూడి సబ్ ఇన్స్పెక్టర్ కుఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ర్యాంపు నిర్వాహకులు ఇష్టం వచ్చినట్లు మిషన్లతో భారీ లోతులో ఇసుకను తీసివేయడం జరిగిందని ఇసుకను తీసిన ప్రదేశంలో భారీ గుంతలు ఏర్పడడం వల్ల చేపల వేటకు వెళ్లి మత్స్యకారులు అటుగా వెళ్లిన ప్రజలు లోతును గ్రహించలేక ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉందన్నారు అదేవిధంగా రెండు కిలోమీటర్ల మేర నదీ గర్భంలోకి చట్రు వేయడం జరిగిందన్నారు. గత సంవత్సరంలో గ్రామానికి చెందిన 5 గురు యువకులు స్నానానికి వెళ్లి గతంలో ఇసుక తవ్విన గోతుల్లో పడి మృత్యువాత చెందడం జరిగిందన్నారు అటువంటి సంఘటన మరలా పునరావృతం కాకుండా గ్రామం నుంచి మరొకరు బలి కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు అలాగే త్వరలో గ్రామస్తులతో కలిసి రాష్ట్ర మంత్రి లోకేష్ బాబును కలిసి రీచ్ లో ఉన్న పరిస్థితులను వివరించడం జరుగుతుందన్నారు

# నూతనగూడెంలో రెండు డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన సర్పంచ్ పొడుం పుష్ప

రోడ్లపై మురుగునీరు నిలబడకుండా నేరుగా వెళ్ళిపోతుంది. దీనివల్ల గ్రామం శుభ్రంగా కనిపిస్తుంది.

మురుగునీరు నిల్వ ఉండకపోవడం వల్ల దోమలు వృద్ధి చెందవు. తద్వారా మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి వ్యాధుల ముప్పు తప్పుతుంది




**( పోలవరం ప్రతినిధి ప్రజాజ్యోతి ) :** మండల పరిధిలోని పోలవరం పంచాయతీ నూతనగూడెం గ్రామంలో అభివృద్ధి పనులు వేగవంతమయ్యాయి. సోమవారం గ్రామంలో రెండు నూతన సీసీ డ్రైనేజీల నిర్మాణ పనులకు సర్పంచ్ పొడుం పుష్ప, టీడీపీ మండల అధ్యక్షులు మంగిన వెంకటరమణ (కొండ) కలిసి కొబ్బరికాయ కొట్టి ఘనంగా శంకుస్థాపన చేశారు.

**బడ్జెట్:** జిల్లా పరిషత్ నిధుల నుండి ?15 లక్షల వ్యయంతో ఈ పనులు చేపడుతున్నారు.

**నిర్మాణం:** ఒక్కొక్కటి 150 మీటర్ల పొడవు గల రెండు వేర్వేరు సీసీ డ్రైనేజీలను నిర్మించనున్నారు.

**లక్ష్యం:** గ్రామంలో మురుగునీటి పారుదల సౌకర్యాన్ని మెరుగుపరిచి, ప్రజల ఆరోగ్య రక్షణకు ప్రాధాన్యత ఇవ్వడం.ఈ సందర్భంగా సర్పంచ్ పొడుం పుష్ప మాట్లాడుతూ, పంచాయతీ అభివృద్ధిలో భాగంగా ఈ నిధులను మంజూరు చేయించడం జరిగిందని, నాణ్యతతో పనులను పూర్తి చేస్తామని తెలిపారు. అనంతరం టీడీపీ మండల అధ్యక్షులు మంగిన వెంకటరమణ (కొండ) మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వ హయాంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అత్యంత వేగంగా ప్రజలకు చేరుతున్నాయని కొనియాడారు.ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ తైలం వరలక్ష్మి, ఆకుల రాజా, తైలం చంద్రశేఖర్ మరియు స్థానిక గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చంద్రగ్రహణం రేపు ముక్తి రామలింగేశ్వర, హనుమత్ లింగేశ్వర ఆలయాల మూసివేత!



**మార్చి 2 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** ప్రొద్దుటూరు భక్తి మార్గం రాహుగ్రస్త చంద్రగ్రహణం సంభవిస్తున్న నేపథ్యంలో, మంగళవారం ముక్తి రామలింగేశ్వర స్వామి మరియు హనుమత్ లింగేశ్వర స్వామి ఆలయాల తలుపులు మూసివేయనున్నారు. గ్రహణ కాలంలో ఆలయ గర్భాలయాలను మూసి ఉంచడం హిందూ ధర్మశాస్త్రం ప్రకారం అనాదిగా వస్తున్న ఆచారం. ముఖ్య సమయాలు ఆలయాల మూసివేత మంగళవారం ఉదయం 6:30 గంటలకు. ఆలయాల పునఃప్రారంభం బుధవారం ఉదయం 6:30 గంటలకు. దర్శన వివరాలు బుధవారం ఉదయం సంప్రోక్షణ, శుద్ధి కార్యక్రమాల అనంతరం భక్తులను దర్శనానికి అనుమతిస్తారు.గ్రహణ విశ్లేషణ శాస్త్రీయ మరియు ఆధ్యాత్మిక కోణం చంద్రగ్రహణం అనేది కేవలం ఖగోళ మార్పు మాత్రమే కాదు, దీనికి ఆధ్యాత్మికంగా కూడా ఎంతో ప్రాధాన్యత ఉంది.

**ఆలయాలను ఎందుకు మూసివేస్తారు..**గ్రహణ సమయంలో వెలువడే ప్రతికూల కిరణాల ప్రభావం విగ్రహాలలోని ప్రాణశక్తిపై పడకుండా ఉండేందుకు గర్భాలయాలను మూసివేస్తారు. విగ్రహాలను దర్భలతో కప్పి ఉంచడం ద్వారా ఈ కిరణాల ప్రభావం తగ్గుతుందని శాస్త్రం చెబుతోంది.

**ఖగోళ విశ్లేషణ:** సూర్యుడు, భూమి, చంద్రుడు ఒకే సరళరేఖపైకి వచ్చినప్పుడు భూమి నీడ చంద్రునిపై పడటాన్ని చంద్రగ్రహణం అంటారు. సూతక కాలం గ్రహణం ప్రారంభానికి 9 గంటల ముందు నుండే ఆహార నియమాలు పాటించడం శ్రేయస్కరం.

**భక్తులకు సూచనలు:**జపం, ధ్యానం: గ్రహణ సమయంలో చేసే జపం కోటి రెట్లు ఫలితాన్నిస్తుందని పురాణాలు చెబుతున్నాయి. ముఖ్యంగా శివ పంచాక్షరి మంత్రాన్ని పఠించడం విశేషం.

**ఆహార నియమాలు:**గ్రహణ సమయంలో వండిన పదార్థాలను భుజించకూడదు. ఇంట్లోని పచ్చళ్లు, నీళ్ల పాత్రలపై దర్భలను ఉంచడం వల్ల గ్రహణ దోషం ఉండదు. శుద్ధి కార్యక్రమం బుధవారం ఉదయం గ్రహణ మోక్షం.ముగింపు తర్వాత ఇళ్లను శుభ్రం చేసుకుని, తలస్నానం ఆచరించిన పిదప పూజా కార్యక్రమాలు నిర్వహించుకోవాలి.ముఖ్య గమనిక భక్తులు ఈ సమయాలను గమనించి సహకరించాలని, బుధవారం ఉదయం నుండి స్వామివారి దర్శనాలు యధావిధిగా కొనసాగుతాయని ఆలయ ప్రధాన అర్చకులు శివయ్య శర్మ తెలియజేశారు.

# కలెక్టర్ ఉపాధ్యాయుడిగా మారిన అరుదైన క్షణం

మూడేళ్ల చిన్నారికి కలెక్టరేట్‌లో అక్షరాభ్యాసం




**బాపట్ల మార్చి02 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** బాపట్ల జిల్లాలో విద్యాప్రాధాన్యాన్ని ప్రతిబింబించే విధంగా సోమవారం కలెక్టరేట్‌లో ఓ ఆహ్లాదకరమైన, స్ఫూర్తి దాయకమైన కార్యక్రమం జరిగింది. వేటపాలెం మండలం కొత్తపేట గ్రామానికి చెందిన మూడేళ్ల చిన్నారి ఆశ్రిత జెస్లిన్‌కు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ,స్వయంగా అక్షరాభ్యాసం నిర్వహించారు.చిన్నారి తల్లిదండ్రులు పి. మోహన్ మరియు మెర్సీ దంపతుల విజ్ఞప్తి మేరకు కలెక్టర్ ఉపాధ్యాయుడి పాత్రను స్వీకరించి, బాలికకు,అ ఆ,అక్షరాలను దిద్దించి విద్యారంభం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ చిన్నారి భవిష్యత్తు విద్యా ప్రస్థానం విజయవంతం కావాలని ఆశీర్వదించారు.అధికారిక వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమం అక్కడున్న సిబ్బందిలో ఆనందాన్ని కలిగించింది. విద్య అనేది ప్రతి కుటుంబానికి వెలుగునిచ్చే దీపమని, ప్రతి చిన్నారి విద్యతోనే అభివృద్ధి సాధ్యమని ఈ సందర్భంగా అధికారులు పేర్కొన్నారు.ఈ అరుదైన కార్యక్రమం కలెక్టరేట్‌లో సానుకూల వాతావరణాన్ని సృష్టించి, విద్యకు ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను మరింత స్పష్టంగా చాటిచెప్పింది.

# శ్రీ ఆదిత్య పాఠశాలలో ఘనంగా హోలీ సంబరాలు

### ఉత్సాహంగా రంగులు పూసుకున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

### మత సామరస్యానికి ప్రతీక హోలీ: కరెస్పాండెంట్ కడియాల వెంకట్



**ఎటపాక, మార్చి 02 (ప్రజాజ్యోతి):** విద్యార్థుల్లో జాతి, మత, వర్గ, వర్ణ బేధాలు లేకుండా అందరూ నిష్కళంక హృదయంతో మెలగాలని దానికి హోలీ వేడుకలు ప్రతీకగా నిలుస్తాయని తోటపల్లి శ్రీ ఆదిత్య స్కూల్ కరెస్పాండెంట్ కడియాల వెంకట్, ప్రిన్సిపల్ రాజ్యలక్ష్మీ అన్నారు. ఎటపాక మండలం తోటపల్లి శ్రీ ఆదిత్య స్కూల్ లో సోమవారం ముందస్తు హోలీ వేడుకలు ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా పాఠశాలలో విద్యార్థులందరి చేతి గుర్తు ప్రత్యేక బ్యానర్ తయారు చేశారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు రంగులు పూసుకుంటూ సందడి చేశారు. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ.. సమాజంలో పండుగల పట్ల అవగాహన కొరవడుతుందన్నారు. పాఠశాల స్థాయి నుంచి విద్యార్థుల్లో అవగాహన కల్పించాలనే ఈ విధంగా సంబరాలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఇంచార్జ్ మల్లిక శ్రీనివాస్, సంధ్య, ప్రసన్న, నాగేశ్వరావు, జ్యోష్ణ, నాగేంద్రమ్మ, వరలక్ష్మి, నమ్రత, రమాదేవి, శివాని, శ్రీనివాసరావు, వాసవి, జయంతి, శివదేవి విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ పెన్నా విజయవంతం..!

### పోలీస్, ఫైర్ సమన్వయంతో - యువకుల మృతదేహాల వెలికితీత!

### కన్నీరు మిగిలింది అంటున్నా తల్లితద్రులు.

### ఎస్సై శివ నాగిరెడ్డి నేతృత్వంలో శోధన.

### జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఆదేశాలతో - సమన్వయ చర్యలు.




**మార్చి 2 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** వల్లూరు మండల పరిధిలోని పుష్పగిరి పెన్నానది వద్ద ఆదివారం చోటుచేసుకున్న విషాద ఘటనలో మునిగిపోయిన ఇద్దరు యువకుల మృతదేహాలను పోలీసులు అగ్నిమాపక సిబ్బంది స్థానిక జాలర్లుతో సాహసోపేతంగా సోమవారం సాయంత్రం వెలికితీశారు. ఈ రక్షణ చర్యలను ఆపరేషన్ పెన్నా అన్నట్టుగా నిర్వహించారు.ఆదివారం మధ్యాహ్నం కొండాపురం మండలం గండ్లూరు గ్రామానికి చెందిన పోలు శ్రీనాథ్, కడప అశోక్ నగర్ నివాసి పాలంపల్లి సాయి చైతన్య, కొర్రపాడు గ్రామానికి చెందిన సురేంద్ర లు ముగ్గురు స్నేహితులు సరదాగా నీటిలో దిగేందుకు వెళ్లారు. ముందుగా ఆదినిమాయపల్లి ఆనకట్ట వద్ద పోలీసులు నీటిలో దిగవద్దని హెచ్చరించడంతో అక్కడి నుంచి వెనుదిరిగారు అనంతరం పుష్పగిరి పెన్నానది వద్ద ఎండ తీవ్రతలో నీటిలో దిగగా అక్కడ ఉన్న సుడిగుండాలకు ఇద్దరు యువకులు చిక్కుకుని మునిగిపోయారు.మరో యువకుడు అదృష్టవశాత్తూ బయటపడి స్థానికుల సహాయంతో సమాచారం అందించాడు. విషయం తెలిసిన వెంటనే వల్లూరు ఎస్సై శివ నాగిరెడ్డి తన పోలీస్ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని శోధన చర్యలు ప్రారంభించారు. నీటి ప్రవాహం తక్కువగా ఉన్నప్పటికీ సుడిగుండాల మధ్య చిన్న బోటుతో సాహసోపేతంగా గాలింపు చేపట్టారు. జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఆదేశాలతోలి కడప డిఎస్పీ వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో డ్రోన్ సాయంతో గాలింపు చర్యలు మరింత వేగవంతమయ్యాయి.కమలాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ మోహన్ సమన్వయం చేయగా కమలాపురం అగ్నిమాపక సిబ్బంది నిరంతరంగా సహకరించారు. ఆదివారం సాయంత్రం నాలుగు గంటల నుంచి ప్రారంభమైన గాలింపు చర్యలు సోమవారం సాయంత్రం వరకు కొనసాగి చివరకు ఇద్దరు యువకుల మృతదేహాలను వెలికితీశారు. కన్నీరు మిగిలింది అంటూ తల్లితద్రులు కుటుంబ సభ్యులు ఏడువగా, మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కడప రిమ్స్ కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై శివ నాగిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మా పోలీసు సిబ్బంది అగ్నిమాపక సిబ్బంది డ్రోన్ ఆపరేటర్లు సమన్వయంతో శోధన చేపట్టామని తెలిపారు. జిల్లా ఉన్నతాధికారుల మార్గదర్శకత్వం వల్లే చాకచక్యంగా వెలికి తీశామని అన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి ప్రమాదకర ప్రాంతాల్లో నీటిలో దిగకూడదని సూచించారు.

# దళిత విద్యార్థులకు ఉచిత కోచింగ్ సెంటర్ ను ఏర్పాటు చేయాలి



**తాళ్లపూడి, మార్చి 2, ప్రజాజ్యోతి న్యూస్ :** కొవ్వూరు నియోజకవర్గంలో అనేక మంది దళిత విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నతమైన ఉద్యోగాలు పొందడానికి అవసరమైన కోచింగ్ తీసుకోవడానికి ఆర్థిక స్థోమత లేక చాలా మంది నిరుద్యోగులు విద్యార్థులు ఉచిత కోచింగ్ కొరకు ఎదురు చూస్తున్నారని అలాగే దూర ప్రాంతాలకు వెళ్లి చదువుకునే స్థోమత లేక టాలెంట్ ఉండి కూడా ఆర్థిక స్థోమత లేక దళిత బిడ్డలునిరుద్యోగులుగా మిగిలిపోతున్నారని కొందరు అయితే చిన్న చిన్న ఉద్యోగాలు లోనే స్థిరపడుతున్నారని అటువంటి విద్యార్థులకు సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కొవ్వూరు నియోజకవర్గ దళిత విద్యార్థులకు ఉచితంగా సివిల్ సర్వీస్, గ్రూప్ 1, గ్రూప్ 2, బ్యాంకింగ్ రంగంలో, ఋాజ కోచింగ్ తీసుకునుటకు కొవ్వూరు పట్టణంలో లేదా రాజమండ్రి లో దళిత విద్యార్థులకు ఉచిత కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని నియోజవర్గ టిడిపి దళిత నాయకులు పెనుమాక జయరాజు ,కొప్పాక జవహర్ విజయానంద కుమార్ సోమవారం కొవ్వూరు ఆర్డిఓ కు వినతిపత్రం సమర్పించారు

# అక్రిడేషన్ ఉంటేనే జర్నలిస్టా? వాస్తవాలు - అపోహలు

**మార్చి 2 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** సమాజంలో జరిగే విషయాలను సేకరించి, విశ్లేషించి ప్రజల ముందుకు తీసుకువచ్చే ప్రతి వ్యక్తీ జర్నలిస్టే. జర్నలిజం అనేది ఒక బాధ్యతాయుతమైన వృత్తి. అయితే, అక్రిడేషన్ కార్డు ఉంటేనే జర్నలిస్ట్ అవుతారు. అనేది సమాజంలో ఉన్న ఒక పెద్ద అపోహ. దీని వెనుక ఉన్న అసలు వాస్తవాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం. ఈ విషయాన్ని సులభంగా అర్థం చేసుకోవడానికి ఒక ఉదాహరణ చూద్దాం. భారతదేశంలో పుట్టిన ప్రతి ఒక్కరూ భారతీయ పౌరులే. అయితే, ప్రభుత్వం దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నవారిని గుర్తించి వారికి మాత్రమే రేషన్ కార్డు ఇస్తుంది. దానికి కారణం వారికి కొన్ని రాయితీలు అందించడమే. అంతమాత్రాన, రేషన్ కార్డు లేని వారు దేశ పౌరులు కాకుండా పోరు కదా! జర్నలిజం కూడా సరిగ్గా అంతే. ప్రజల కోసం వార్తలు రాసే ప్రతి ఒక్కరూ జర్నలిస్టులే, కానీ ప్రభుత్వపరమైన నిర్దిష్ట అవసరాల కోసం కొందరికి మాత్రమే ప్రభుత్వం అక్రిడేషన్ మంజూరు చేస్తుంది.

**సంస్థల చట్టబద్ధత - ఎంసీఏ రిజిస్ట్రేషన్:** వార్తలు అందించే ప్రతి డిజిటల్ మీడియా, పత్రిక లేదా న్యూస్ ఏజెన్సీ చట్టబద్ధంగా పనిచేయాలి. దీనికోసం కేంద్ర ప్రభుత్వానికి చెందిన మినిస్ట్రీ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ వద్ద ఆయా సంస్థలు రిజిస్ట్రేషన్ చేసుకుంటాయి. ఈ ఎంసీఏ రిజిస్ట్రేషన్ అనేది ఆ సంస్థ యొక్క మనుగడకు చట్టబద్ధతను కల్పిస్తుంది.

**మరి అక్రిడేషన్ కార్డు దేనికి:** మీ వార్తా సంస్థకు ఎంసీఏ రిజిస్ట్రేషన్ ఉన్నప్పటికీ, అందులో పనిచేసే జర్నలిస్టులకు ప్రభుత్వం అధికారికంగా కల్పించే కొన్ని సౌకర్యాలు మరియు యాక్సెస్ కోసం అక్రిడేషన్ అవసరం అవుతుంది.

**దీని ప్రధాన ఉపయోగాలు ఇలా ఉంటాయి:** ప్రభుత్వ కార్యాలయాలు, సెక్రటేరియట్, అసెంబ్లీ మరియు పార్లమెంట్ సమావేశాలకు అధికారిక ప్రవేశం.ప్రభుత్వ వర్గాల నుండి సమాచారం సేకరించడానికి, ముఖ్యమైన ప్రభుత్వ కార్యక్రమాలను కవర్ చేయడానికి అనుమతి. జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం అందించే ఆరోగ్య పథకాలు.కొన్ని ప్రత్యేక సందర్భాలలో రైల్వే టిక్కెట్లలో మరియు బస్సు ప్రయాణాల్లో రాయితీలు.ఒక వార్తా సంస్థను చట్టబద్ధంగా నడపడానికి ఎంసీఏ రిజిస్ట్రేషన్ ఉపయోగపడుతుంది.ప్రభుత్వ కార్యక్రమాలకు అడ్డంకులు లేకుండా వెళ్లడానికి, సంక్షేమ పథకాలు అందుకోవడానికి అక్రిడేషన్ కార్డు ఉపయోగపడుతుంది. అంతేగానీ, సమాజాన్ని ప్రశ్నించే మరియు వార్తలు రాసే అర్హతను కేవలం ఒక కార్డు మాత్రమే నిర్ణయించలేదు. జనం పక్షాన నిలబడే ప్రతి వ్యక్తీ జర్నలిస్టే.

# పరిశుభ్రమైన గ్రామం , ఆరోగ్యకరమైన సమాజమే ధ్యేయం

### - గ్రామాల స్వచ్ఛతే లక్ష్యంగా స్వచ్ఛరథం కార్యక్రమం

### - రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ , ఎమ్మెల్యే కూన రవికుమార్





పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ : పొందూరు మండలాన్ని స్వచ్ఛ మండలంగా తీర్చిదిద్దే బాధ్యత ప్రతీ ఒక్కరి పైన ఉందని ఆమదాలవలస ఎమ్మెల్యే , రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ అన్నారు.పొందూరు మండల కేంద్రంలో స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో 29 పంచాయతీలకు చెత్త సేకరణ రిక్షాలు పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో స్వచ్ఛతను పెంచేందుకు ప్రభుత్వం ఇంటింటికీ చెత్త సేకరణ రిక్షాలను ఏర్పాటు చేసిందన్నారు. ప్రతీ 250 ఇళ్లకు ఒకరిని నియమించి తడి పొడి చెత్తను వేరుగా సేకరిస్తూ వర్మీ కంపోస్టు తయారీ , రీసైక్లింగ్ ద్వారా చెత్త రహిత పర్యావరణాన్ని పెంపొందించడం జరుగుతుందన్నారు. దీనివల్ల పారిశుద్ధ్యం మెరుగుపడి ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందన్నారు. పరిశుభ్రమైన గ్రామాలు ,ఆరోగ్యకరమైన సమాజం తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చెత్త నిర్వహణను ఒక పద్ధతిలో సేకరించేందుకు ఈ చెత్త సేకరణ రిక్షాలు ఉపయోగకరంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఎస్ వాసుదేవ, ఆంధ్ర రాష్ట్ర నాగ వంశ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్, టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు అనకాపల్లి విజయలక్ష్మీ, సర్పంచ్ రేగిడి లక్ష్మీ ,టిడిపి జిల్లా కార్యదర్శి సీపాన శ్రీరంగ నాయకులు,మండల ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి, ఏ.ఎం.సి మాజీ ఛైర్మెన్ అన్నెపు రాము ,జిల్లా



తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు,మండల తెలుగు యువత అధ్యక్షులు కండాపు శ్రీనివాసరావు,పి లక్ష్మీ , దండా మురళీ , అనకాపల్లి శ్రీనివాస రావు , కిలారి భాస్కర రావు,బొడ్డేపల్లి సత్యం ,డిప్యూటీ ఎంపిడిఓ దుంపల అప్పన్న, కోనారీ ఆంజనేయులు ,సర్పంచులు , ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు, బాలికల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత




**మార్చి 2 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** వై.ఎస్.ఆర్ కడప జిల్లా పోలీస్ శాఖ మహిళలు, బాలికల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని మైదుకూరు డీఎస్పీ జి.రాజేంద్ర ప్రసాద్ పేర్కొన్నారు.మార్చి 8 న అంతర్జాతీయ మహిళా దినోత్సవ నేపథ్యంలో వారోత్సవాలలో భాగంగా మైదుకూరు పట్టణం లోని అంబేద్కర్ విగ్రహం నుండి శ్రీకృష్ణదేవరాయల సర్కిల్ వరకూ సోమవారం ర్యాలి నిర్వహించారు. ఈ సందర్భంగా మైదుకూరు డీఎస్పీ జి.రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ మైదుకూరు లో మహిళలు, బాలికల భద్రతపై గత కొన్ని నెలలుగా కాలేజీలు, పాఠశాలలు, పల్లె నిద్ర కార్యక్రమాల్లో విస్తృతంగా అవగాహనా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఎలాంటి సమస్య ఎదురైనా డయల్ 112 నెంబర్ కు ఫోన్ చేస్తే పోలీసులు తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరిస్తారన్నారు. క్రిమినల్ (నేర పూరిత చర్య) కోణం ఉంటే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ర్యాలీలో మైదుకూరు అర్బన్ పీఎస్ సీఐ కె.రమణా రెడ్డి, ఎస్సై కె.వెంకట రమణ మరియు బాలికల ఉన్నత పాఠశాల అధ్యాపకులు మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

## శ్రీ విజేత లో సరోజినీ నాయుడు కి ఘన నివాళి



**తాళ్లపూడి, మార్చి 2,ప్రజాజ్యోతి న్యూస్ :** నైటీంగేల్ అఫ్ ఇండియా సరోజినీ నాయుడు వర్ధంతిని పురస్కరించుకుని తాళ్లపూడి లోని శ్రీ విజేత హై స్కూల్ నందు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు డా జె వి ప్రమోద్ ఆధ్వర్యంలో విద్యార్థులు సరోజినీ చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అయన విద్యార్థులకు సరోజినీ నాయుడు జీవిత విశేషాలను వివరించారు. భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా, స్వాతంత్ర్య భారతదేశంలో తొలి మహిళా గవర్నర్ గా విశేష సేవలు అందించారాని తెలిపారు. ఈ కార్యక్రమం లో పాఠశాల అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు

# పి జి ఆర్ ఎస్ ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి!

### వై.ఎస్.ఆర్ కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్.






**మార్చి 2 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** వై.ఎస్.ఆర్ కడప జిల్లా పోలీస్ కార్యాలయంలో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమంలో జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ పాల్గొని, జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి వివిధ సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ఫిర్యాదు దారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. మొత్తం 106 ఫిర్యాదులు పి జి ఆర్ ఎస్ కు వచ్చాయి. ఈ సందర్భంగా ఎస్పీ, ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి, వాటిని పరిశీలించి సంబంధిత పోలీస్ అధికారులతో ప్రత్యక్షంగా ఫోన్‌లో మాట్లాడారు. చట్టపరమైన పరిమితులలో నిర్ణీత గడువులోపు వాటిని పరిష్కరించాలంటూ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. బాధితులకు న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.నడవలేని వృద్ధులు, దివ్యాంగుల కోసం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా వీల్ చైర్లను ఏర్పాటు చేశారు.

**ఎస్పీ పేర్కొన్న ముఖ్య అంశాలు :** పోలీస్ శాఖ ద్వారా పరిష్కారం అయ్యే ప్రతి ఫిర్యాదును ప్రజలు స్వేచ్ఛగా మా దృష్టికి తీసుకురావాలని కోరుతున్నాం. ప్రజల నుండి అందిన సదరు ఫిర్యాదులను నిర్ణీత సమయంలో చట్ట పరిధిలో పరిష్కరిస్తాం.ఈ కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు తమ వినతులను విన్నవించుకున్నారు. వాటిపై సంబంధిత పోలీస్ అధికారులతో జిల్లా ఎస్.పి నేరుగా మాట్లాడి సమస్యను చట్టపరిధిలో పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ(పరిపాలన) కె. ప్రకాష్ బాబు, మహిళా పోలీస్ స్టేషన్ డి.ఎస్పీ బాలస్వామి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి నిర్వహణ పై అలసత్వం తగదు

- ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలి
- వైద్యులు అందుబాటులో లేకపోవడం పై అసంతృప్తి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే కూన రవికుమార్
- శంకుస్థాపన కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే
- ఎన్నో గ్రామాలకు వైద్య సేవలు అందించే ఆసుపత్రిలో వైద్యులు లేక పోతే ప్రజలకు వైద్యం ఎలా అందుతుంది
- నిర్వహణలో మార్పు లేకున్నా , పిర్యాదులు వచ్చినా సహించేది లేదు
- ప్రతీ ఒక్క వైద్యుడు ప్రజలకు అందుబాటు లో ఉండాలి
- రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్





**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల ప్రజలకు వైద్య సదుపాయాలను అందించేందుకు ఏర్పాటు చేసిన ప్రభుత్వ సామాజిక ఆసుపత్రి నిర్వహణపై అలసత్వం వహించడం తగదని రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్,ఆమదాలవలస నియోజకవర్గ ఎమ్మెల్యే కూన రవికుమార్ మండిపడ్డారు. పొందూరు మండల కేంద్రంలో రూ. 41 లక్షలతో ప్రభుత్వ సామాజిక ఆసుపత్రి (సి. హెచ్ .సి ) లో విశాఖపట్నం డాక్టర్ ఏ .వి రమణ హరి కార్తీక కనస్ట్రక్షన్స్ చేపడుతున్న ఆధునీకరణ పనులకు ఎమ్మెల్యే రవికుమార్ శంకుస్థాపన చేశారు. ఈ మేరకు శంకుస్థాపన సమయంలో వైద్యులు ఎవరూ లేని విషయాన్ని గుర్తించిన ఆయన ఆసుపత్రి మొత్తం ఆకస్మిక తనిఖీ చేశారు. రికార్డుల నిర్వహణ , అందుబాటులో ఉన్న మందులను పరిశీలించారు. పొందూరు మండలం తో పాటు చుట్టూ ప్రక్కల అనేక గ్రామాలకు వైద్య సేవలు అందించే ఆసుపత్రిలో కనీసం ఒక డాక్టర్ మాత్రమే అందుబాటులో ఉండటం ఏమిటని ప్రశ్నించారు. ప్రజారోగ్యం పై నిర్లక్ష్యం తగదని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ఆసుపత్రికి వచ్చే ప్రతీ రోగికి సమయానికి వైద్యం అందాలని , వైద్యులు అందరూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు. రికార్డులను సక్రమంగా నిర్వహించాలని , గైహాజరైతే ఉపేక్షించేది లేదన్నారు. రాత్రి వేళల్లో కూడా వైద్యులు అందుబాటులో ఉండాలన్నారు. ఆసుపత్రి నిర్వహణలో మార్పు లేకున్నా ,పిర్యాదులు వచ్చినా సహించేది లేదన్నారు.నిర్మాణం జరుగుతున్న నూతన హాస్పిటల్ భవనాన్ని త్వరలోనే అందుబాటులోకి తెస్తామన్నారు. రాష్ట్రంలో ఆసుపత్రులలో మందుల కొరత లేకుండా ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. ఈ కారక్రమంలో మెడికల్ హెల్త్ డిపార్ట్మెంట్ ఈఈ శ్రీమన్న , ఆంధ్ర రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొర్, టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు అనకాపల్లి విజయలక్ష్మీ, సర్పంచ్ రేగిడి లక్ష్మీ ,టిడిపి జిల్లా కార్యదర్శి సీపాన శ్రీరంగ నాయకులు,మండల ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి, ఏ.ఎం.సి మాజీ చైర్మెన్ అన్నెపు రాము ,జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు, పి లక్ష్మీ , దండా మురళీ , అనకాపల్లి శ్రీనివాస రావు , కిలారి భాస్కర రావు,బొడ్డేపల్లి సత్యం ,డాక్టర్ ప్రతిభ ,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి ఆత్మహత్య కి కారకులపై కఠిన చర్యలు తీసుకోవాలి

ఏ ఐ ఎస్ ఎ జిల్లా కన్వీనర్ బండి అనిల్.




**మార్చి 2 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** ప్రొద్దుటూరు పట్టణంలోని నడింపల్లి ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహం నందు పదవ తరగతి చదువుతున్న నరసింహులు అనే విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని సోమవారం కడప సిపిఐ ఎం ఎల్ కార్యాలయంలో ఎ ఐ ఎస్ ఎ జిల్లా కన్వీనర్ బండి అనిల్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ.. విద్యార్థుల యొక్క భద్రతను బాధ్యత వహించాల్సిన దుస్థితి చూస్తే అధికారులు విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంతో ఎంత వ్యవహరిస్తు న్నారని అనుమానం వ్యక్తం చేశారు. అదేవిధంగా విద్యార్థి ఉంటున్న వసతి గృహం ఆవరణంలోనే విద్యార్థి ఆత్మహత్య చేసుకుంటూ ఉంటే అక్కడ ఉన్న వార్డెన్, సిబ్బంది నిర్లక్ష్య వైఖరిని ఉందని అన్నారు. దశలవారీగా ఆత్మహత్యలు జరుగుతున్న అధికారులు ఎలాంటి రక్షణ సౌకర్యం కల్పించకపోవడం దుర్మార్గం. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అన్ని విధాలుగా సహకారం అందిస్తుండగా కానీ అధికారులు మాత్రం నిర్లక్ష్యంతోనే విద్యార్థులను మరణి స్తున్నారు. వెంటనే విద్యార్థి ఆత్మహత్యకు గల కారణాలు తెలుసుకొని సమగ్రవిచారణ చేపట్టి కారకులైన వారి పైన క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

# గుడిబండలో ఉపాధి శ్రామికులకు అదనపు పనిదినాలు



**గుడిబండ, మార్చి 2 (ప్రజా జ్యోతి): సత్యసాయి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** గుడిబండ మండలాన్ని ప్రభుత్వం కరువు మండలంగా ప్రకటించిన నేపథ్యంలో, జీరామ్ జీ పథకం కింద ఉపాధి శ్రామికులకు అదనంగా 50 పనిదినాలు కల్పించనున్నట్లు ఏపిఓ జగదీష్ వెల్లడించారు. ఆయన మాట్లాడుతూ, "మండలంలోని శ్రామికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ఉపాధి శ్రామికులు అడిగిన వెంటనే జీరామ్ జీ సిబ్బంది పనులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటారు" అని తెలిపారు.

**నేపథ్యం :** కరువు పరిస్థితుల కారణంగా గుడిబండ మండలంలో రైతులు, కూలీలు ఉపాధి అవకాశాలు కోల్పోతున్నారు.ఈ నేపథ్యంలో ప్రభుత్వం ప్రకటించిన అదనపు పనిదినాలు గ్రామీణ కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించనున్నాయి.

**ప్రభావం :** శ్రామికులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయి.కుటుంబాల జీవనోపాధి కొనసాగించడానికి ఇది ఒక సహాయక చర్యగా మారుతుంది. స్థానిక ఆర్థిక వ్యవస్థలో కొంత స్థిరత్వం ఏర్పడే అవకాశం ఉంది.

# గొందికొత్తపల్లి గ్రామంలో పర్యటించిన ముద్రగడగిరి బాబు



**కాకినాడ జిల్లాప్రత్తిపాడు నియోజకవర్గం ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్ :** గొంది కొత్తపల్లి గ్రామంలో గంటేటి నకుడు ఇటీవలే కాలంలో స్వర్గస్తులయ్యారు ఈరోజు వారి నివాసనికి వెళ్లిన ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ ముద్రగడ గిరిబాబు నకుడు మృతి పట్ల తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు విధంగా గొంది గ్రామంలో మామిడి శ్రీనివాసరావు తల్లి సూర్యకాంతం కూడా స్వర్గస్తులైనారు వారి కుటుంబాన్ని కూడా పరామర్శించడం జరిగింది ఈ కార్యక్రమంలో స్థానిక వైసీపీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

# పుట్టాలమ్మ క్షేత్రాన్ని సందర్శించిన మాజీ ఎంపీ గంగుల ప్రతాపరెడ్డి



**ఆళ్లగడ్డ మార్చి 02 ప్రజా జ్యోతి న్యూస్ :** ఆళ్లగడ్డ మండలం పుట్టాలమ్మ క్షేత్రం నరసింహ స్వామిని నంద్యాల మాజీ ఎంపీ ప్రతాపరెడ్డి, గంగుల భరత్ రెడ్డి మాజీ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గంధం రాఘవరెడ్డి నా సారి వెంకటేశ్వర్లు అమర్నాథ్ రెడ్డి తదితరులు స్వామివారిని దర్శించుకుని ఆశీస్సులు పొందడం జరిగింది.

# టిడిపి యువ నాయకుడు పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో ఎంపీ జన్మదిన సేవా కార్యక్రమం



**బాపట్ల మార్చి 03 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** బాపట్ల, సోమవారం: తెన్నేటి కృష్ణ ప్రసాద్ జన్మదినాన్ని పురస్కరించుకుని బాపట్ల నియోజకవర్గంలో సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి యువ నాయకుడు బోగిరి పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో వెదుడుపల్లి వద్ద ఉన్న బదిరుల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు ప్రత్యేక భోజన వసతి కల్పించారు.పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి, వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం విద్యార్థులతో మమేకమై వారి విద్యాభ్యాసం, వసతి సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. వారి భవిష్యత్ అభివృద్ధికి అవసరమైన సహాయం అందించేందుకు తాము ఎప్పుడూ ముందుంటామని పృథ్వీరాజ్ హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నాయకుల జన్మదినాలను ఆర్భాటాలకు పరిమితం చేయకుండా సమాజానికి ఉపయోగపడే విధంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారానే నిజమైన అర్థం సాకారం అవుతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా అనాథలు, దివ్యాంగులు, పేద విద్యార్థులకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.విద్యార్థులు కూడా ఈ కార్యక్రమంపై ఆనందం వ్యక్తం చేస్తూ, తమతో కలిసి సమయం గడిపి భోజన వసతి కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల నిర్వాహకులు సేవా కార్యక్రమాన్ని అభినందిస్తూ, ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులకు ఉత్సాహాన్నిస్తాయని చెప్పారు.ఈ కార్యక్రమంలో మాజీ టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి సాదు నాగేశ్వరరావు, టిడిపి నాయకుడు దయారావు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం మొత్తం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది.

# పేదలకు వరంగా సీఎం సహాయ నిధి

-- 43 మందికి రూ. 20.73 లక్షల చెక్కుల పంపిణీ




**బాపట్ల మార్చి 03 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** ఆపదలో ఉన్న పేదలకు సీఎంఆర్ రిలీఫ్ ఫండ్స్, అండగా నిలుస్తోందని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ పేర్కొన్నారు. సోమవారం బాపట్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ గ్రామాలు, పట్టణ ప్రాంతాలకు చెందిన 43 మంది అర్హులైన లబ్ధిదారులకు రూ. 20,73,963/- విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే లబ్ధిదారులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితి, అందుతున్న వైద్య సేవలపై వివరాలు తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరుపేదల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ ఆసుపత్రి ఖర్చుల భారం తగ్గించేందుకు సిఎంఆర్ఎఫ్ ద్వారా సహాయం అందిస్తున్నారని తెలిపారు. ఎటువంటి మధ్యవర్తులు లేకుండా అర్హులైన వారికి న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే తెలిపారు.బాపట్ల నియోజకవర్గంలో వైద్యం కోసం ఎవ్వరూ ఇబ్బంది పడకూడదన్నదే తమ లక్ష్యమని, ప్రజలకు ఏ కష్టం వచ్చినా తాను మరియు ప్రభుత్వం అండగా ఉంటామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు

# యామవరం రైతు సేవా కేంద్రంలో రైతులకు యురియా పంపిణీ



**మార్చి 2 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** ముద్దనూరు మండలంలోని యామవరం రైతు సేవా కేంద్రములో రైతులకు యూరియా పంపిణీ చేసినట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సేవా కేంద్రానికి 9.9 మెట్రిక్ టన్నులు లేదా 220 బస్తాలు వచ్చింది అన్నారు.గ్రామంలో పంటలు సాగు చేసి అవసరం ఉన్న రైతులకు ఒక్కొక్కరికి రెండు బస్తాలు చొప్పున డిబిటి పద్ధతిలో పంపిణీ చేస్తున్నామని తెలిపారు. అవసరం ఉన్న రైతులు తీసుకుని సద్వినియోగం చేసుకోవాలి అన్నారు.అనవసరంగా వాడితే చీడ పీడల ఉధృతి అధికం అవుతుంది అన్నారు.అవసరం మేరకే వాడుకుంటే ఉపయోగం ఉంటుంది అన్నారు.అవసరం ఉన్న ప్రతి రైతుకు యూరియా అందిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకుడు సుధాకర్ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్ గుండ్లు గ్రామం కలకలం

బల్లక్కకు నాలుగు వేళ్లు కోల్పోయిన ఘటన

హిందూపురం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బల్లక్క

గ్రామంలో భయాందోళన -- పోలీసుల దర్యాప్తు ప్రారంభం



**గుడిబండ, మార్చి 2(ప్రజా జ్యోతి): సత్య సాయి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** గుడిబండ మండలం పరిధిలో ఎస్ఎస్ గుండ్లు గ్రామంలో నిన్న (01.03.2026) సాయంత్రం ఘోర సంఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన బల్లక్క అనే మహిళ గొర్రెలకు నీరు త్రాగించేందుకు ఆంజనేయ స్వామి గుడి సమీపంలోని నీటి కుంట వద్దకు వెళ్లారు. సాయంత్రం సుమారు 5 గంటల సమయంలో ఆమె కూర్చోవడానికి ప్రయత్నిస్తుండగా అకస్మాత్తుగా పెద్ద శబ్దం వినిపించి పేలుడు పదార్థం విస్ఫోటనం చెందింది. ఈ ఘటనలో బల్లక్క ఎడమచేయికి తీవ్ర గాయా లు తగిలి, నాలుగు వేళ్లు తెగిపోయాయి. వెంటనే స్థానికులు ఆమెను హిందూపురంలోని ఏఆర్ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె అక్కడ చికిత్స పొందుతున్నారు.

# వరుస చైన్ స్నాచింగ్‌లకు చెక్

అంతర జిల్లాల ఇద్దరు అరెస్ట్ -- రూ.24 లక్షల బంగారం స్వాధీనం



**బాపట్ల మార్చ్ 03 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** బాపట్ల జిల్లాలో ఒంటరిగా వెళ్తున్న మహిళలను లక్ష్యంగా చేసుకొని వరుస చైన్ స్నాచింగ్‌లకు పాల్పడుతున్న ఇద్దరు అంతర జిల్లాల నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి సుమారు రూ. 24 లక్షల విలువైన 129.57 గ్రాముల బంగారు ఆభరణాలు, మూడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ వివరాలను జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ వెల్లడించారు.కర్లపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన క్రైం నం.193/2025 (యు / ఎస్ 304(2) బి.ఎన్.ఎస్) కేసులో దర్యాప్తు చేపట్టిన పోలీసులు సీసీ కెమెరా దృశ్యాలు, సాంకేతిక ఆధారాల సహాయంతో నిందితులను గుర్తించారు. నల్లమోతువారిపాలెం శివారులోని ఎన్ హెచ్-216 రోడ్డుపై హనీ టీ స్టాల్ వద్ద ఆదివారం సాయంత్రం ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు.అరెస్టైన వారు పట్నాల వెంకట దుర్గాప్రభు అఖిల్ (28), గుంటూరు జిల్లా మరియు షేక్ రాజ్ (28), గుంటూరు. వీరు కర్లపాలెం, నరసరావుపేట, అద్దంకి, పొన్నూరు ప్రాంతాల్లో చైన్ స్నాచింగ్‌లకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు.ఈ కేసు దర్యాప్తును పి. జగదీశ్ నాయక్ పర్యవేక్షించగా, బి. హరికృష్ణ, పి. ప్రేమయ్య, ఎస్. రవీంద్ర, బాబురావు తదితరులు కీలక పాత్ర పోషించారు.

# మెలవాయి గ్రామంలో తాగునీటి సమస్యకు పరిష్కారం

– ప్రజల్లో ఆనందం



**మడకశిర, మార్చి 2: (ప్రజా జ్యోతి) సత్యసాయి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** మడకశిర నియోజకవర్గంలోని మెలవాయి గ్రామం గత కొంతకాలంగా తీవ్రమైన తాగునీటి సమస్యతో సతమతమవుతోంది. వేసవి కాలం దగ్గరపడుతుండటంతో సమస్య మరింత తీవ్రమైంది. ఈ నేపథ్యంలో గ్రామ ప్రజల ఆవేదనను గమనించిన మడకశిర శాసన సభ్యులు ఎం.ఎస్. రాజు, మాజీ శాసన మండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి ముందడుగు వేసి తక్షణ చర్యలు చేపట్టారు. గ్రామంలో కొత్త బోరు త్రవ్వించి, మోటారు పంపు సెట్ అమర్చించి, పైప్‌లైన్ వేసి తాగునీటి సరఫరా ప్రారంభించారు. ఈ చర్యలతో గ్రామ ప్రజలకు తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కుంచిటిగ వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మి నారాయణ, మాజీ సర్పంచ్ నారాయణ గౌడ్, ప్రస్తుత సర్పంచ్ రంగనాథ్, బీజేపీ నాయకులు రాందాస్ రావు, తెలుగు దేశం పార్టీ నాయకులు పాల్గొని శాసన సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.గ్రామ ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో హాజరై హర్షం వ్యక్తం చేశారు.గ్రామస్తులు మాట్లాడుతూ, “ఇంతకాలం తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నాం.ఇప్పుడు కొత్త బోరు, పైప్‌లైన్ ఏర్పాటుతో సమస్య పూర్తిగా పరిష్కారమైంది. మా కష్టాలను గుర్తించి చర్యలు తీసుకున్న నాయకులకు కృతజ్ఞతలు” అని తెలిపారు. మెలవాయి గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారం -- ప్రజల హర్షధ్వానాలతో ముగిసిన కార్యక్రమం.

## మంత్రి నారా లోకేశ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్.జి.యు. కె.డి యూనియన్ సభ్యులు



**మంగళగిరి , ప్రజాజ్యోతి న్యూస్ :**ఐటీ మరియు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ను రాజీవ్ గాంధీ వైజ్ఞానిక విశ్వ విద్యాలయం నాన్ టీచింగ్ యూనియన్ సభ్యులు మంగళగిరిలో మర్యాద పూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా తమ సమస్యలను విన్నవించారు. కరోనా సమ యంలో మా యూనియన్ సభ్యులకు ఆరు నెలలు పాటు 25 శాతం మాత్రమే జీతాలు ఇచ్చారని, మిగతా వారికి పూర్తిశాతం జీతాలు ఇచ్చారని తెలిపారు. 2022 జనవరి నుండి అమలు కావాల్సిన పీఆర్సీని 2023 నుండి అమలు చేశారని ఒక సంవత్సరం బకాయిలు ఉన్నాయని తెలిపారు. వీటితో ఆర్.జి.యు. కె.డి శ్రీకాకుళం లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన నియామకాలు చేపట్టాలని తెలిపారు. దీనికి మంత్రి నారా లోకేష్ సానుకూలంగా స్పందించి త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు టి.వెంకటేష్ , కార్యదర్శి మద్దిల వైకుంఠ రావు ,కోశాధికారి నాగేష్ ,ఉపాధ్యక్షులు నరేష్ ,ప్రవీణ్ ,సీతం నాయుడు పాల్గొన్నారు .

## భూపాలపట్నంలో రైతులకు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ



**కాకినాడ జిల్లా మార్చి, 02( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) :** రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు.సోమవారం కిర్లంపూడి మండలం భూపాలపట్నం గ్రామంలో ‘మీ భూమి – మీ హక్కు’ కార్యక్రమంలో భాగంగా జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.గ్రామ సర్పంచ్,మండల టిడిపి అధ్యక్షుడు వీరంరెడ్డి కాశీబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ రైతులకు కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు భూమిపై సర్వ హక్కులు కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, భూ సమస్యల పరిష్కారానికి ఈ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోట రవి,ఏలేరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు,వీరవరం సొసైటీ అధ్యక్షుడు తోట గాంధీ,జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి కమిటీ మెంబర్లు భూపాలపట్నం ప్రసాద్,చదరం చంటిబాబు,సీనియర్ నాయకులు తూము కుమార్,కంచుమర్తి రాఘవ,పలువురు టిడిపి నాయకులు,రెవెన్యూ అధికారులు,పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# ఆహార నియమాలను పాటించండి - సంపూర్ణ ఆరోగ్యవంతులు కండి

వైద్యాధికారి శ్రీనివాసులు





**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 2 (ప్రజా జ్యోతి) :** ఆహార నియమాలను పాటించి, సంపూర్ణ ఆరోగ్యవంతులు కావాలని, సురేంద్రనగర్ వైద్యాధికారి శ్రీనివాసులు అన్నారు. బద్వేల్ పట్టణంలో ఎన్జీవో హోం లో ఫిజియోథెరపీ ఏఎన్ఎం, ఆశాలకు సోమవారం ఒకరోజు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ, దేవుడు ఇచ్చిన ఆరోగ్యాన్ని ప్రతి ఒక్కరూ కాపాడుకోవాలన్నారు. వీలైనంతవరకు బయట ఆహార పదార్థాలను మాని, ఇంట్లో తినాలన్నారు. ఆకుకూరలు, కాయగూరలను సమృద్ధిగా తినాలన్నారు. నొప్పులకు తరచూ మందులను వాడకూడదన్నారు. ఫిజియోథెరపీ ద్వారా నడుము, మెడ నొప్పులు, కీళ్ల నొప్పులను తగ్గించుకోవచ్చని, ఫిజియోథెరపిస్టులు సంతోష్ కుమార్ ,రమేష్ లు అన్నారు. ఏ నొప్పులు ఎలా ఉపశమనం పొందాలో, వారు చేసి చూపించారు. నీరు కాచి, చల్లార్చి త్రాగడం వలన మంచి ఆరోగ్యం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు సౌమ్య, శరత్ చంద్ర , మలేరియా సబ్ యూనిట్ అధికారి టి నరసింహారెడ్డి, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ అధికారి వెంగయ్య, సూపర్వైజర్ శివరామిరెడ్డి, హెల్త్ అసిస్టెంట్లు వీరి జనార్ధన్ రావు, శ్రీరామయ్య, వెంకటసుబ్బయ్య, యూ పి హెచ్ సి ఏఎన్ఎం, ఆశాలు పాల్గొన్నారు.

# అంధుల జీవితాల్లో వెలుగును నింపింది---లూయిస్ బ్రెయిలీ

మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్






**కనిగిరి మార్చి 2 ప్రజాజ్యోతి :** బ్రెయిలీ లిపి సృష్టికర్త లూయిస్ బ్రెయిలీ 217 వ జన్మదినము పురస్కరించుకొని సోమవారం కనిగిరి అంధుల సంక్షేమ కార్యాలయంలో వీరయ్య అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది.మొదట లూయిస్ బ్రెయిలీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళిలు అర్పించ్చారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, ప్రముఖ వైద్యులు డాక్టర్ పెరుగు మురళి కృష్ణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ లూయి బ్రెయిలీ తనకు అంధత్వం వచ్చిందని బాధపడకుండా అంధులు చదువుకోడానికి వీలుగా ప్రత్యేక లిపిని కనుగొన్నారని అన్నారు. బ్రెయిలి లిపి ద్వారా అంధులు చదవగలగటం ప్రారంభించి, తమ జీవితాల్లో స్వావలంబన సాధించారు. బ్రెయిలి లిపి ఆధారంగా కంప్యూటర్లలో బ్రెయిలి స్క్రీన్ రీడర్‌లు, టచ్ స్క్రీన్ బ్రెయిలి పరికరాలు అభివృద్ధి చెందాయని తెలిపారు . బ్రెయిలి లిపి ఒక సింపుల్ కాన్సెప్ట్ అయినా, అంధుల చదవడం, వ్రాయ డం, విద్యను స్వేచ్ఛతో పొంద డంలో గణనీయమైన మార్పు తీసుకొచ్చింది. ఈ లిపి 6 బిం దువుల ఆధారంగా రూపొందిం చబడింది, ఇది అక్షరాలు, సం ఖ్యలు, సంగీతం వంటి వివిధ అంశాలను సులభంగా ప్రద ర్శించగలుగుతుంది. బ్రెయిలీ లిపి ఆధారంగా ఎంతోమంది అంధులు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తున్నారు.డాక్టర్ పెరుగు మురళి కృష్ణ మాట్లాడుతూ లూయిస్ బ్రెయిలి అందరికి మార్గదర్శనం,అంధుల పట్ల శ్రద్ధ, అభిరుచి,సేవా భావంతో చేసిన పనులు మనందరికీ స్ఫూర్తి. ఆయన చూపిన మార్గం ప్రతి ఒక్కరికి తన లక్ష్యాన్ని చేరుకునే శక్తి నిచ్చింది.లూయిస్ బ్రెయిలి పేరు చరిత్రలో శాశ్వతంగా నిలిచి అంధుల హక్కుల కాంతి వంతమైన చిహ్నంగా నిలుస్తుందన్నారు.ఈ కార్యక్రమనికి అన్నదానం డాక్టర్ పెరుగు మురళి ఆర్థిక సహాయం అందించారు.డాక్టర్ గురుబ్రహ్మం జ్ఞాపకార్థంగా అడ్వకెట్ శ్రీనివాసులు (వాసు)దుప్పట్లు పంపిణి డాక్టర్ సుబ్బారెడ్డి హాస్పిటల్ శిరి బట్టలు షాప్ వేంకటాద్రి చీరలు పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీరయ్య, సింగయ్య,శ్రీను అంధులు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ నగరంలో ఆది, సోమవారాల్లోనే అత్యధిక రోడ్డు ప్రమాదాలు

**ఉదయం, మధ్యాహ్నాల్లోనే ఎక్కువ యాక్సిడెంట్లు**

**గతేడాది ఘటనలపై అధ్యయనం చేసిన హైదరాబాద్ సిటీ కమిషనరేట్ ట్రాఫిక్ విభాగం పోలీసులు**



**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంలో ఎటుచూసినా ట్రాఫిక్ రద్దీ కనిపిస్తున్నది. ఎప్పుడు ఏదో ఒక రోడ్డు ప్రమాదం జరుగుతున్నది. అది ఏయే రోజుల్లో, ఎప్పుడెప్పుడు జరుగుతున్నాయనేది ఎవరూ చెప్పలేకపోయినా.. గత అనుభవాల నేపథ్యంలో అంచనా వేస్తున్నారు హైదరాబాద్ సిటీ కమిషనరేట్ ట్రాఫిక్ విభాగం పోలీసులు. ఇటీవల నిర్వహించిన తాజా అధ్యయనంలో ఆశ్చర్యకరమైన, ఆందోళన కలిగించే అంశాలు వెలుగుచూశాయి. నగరంలో జరిగే రోడ్డు ప్రమాదాల్లో అత్యధికం ఆదివారం, సోమవారం రోజుల్లోనే జరుగుతున్నాయని నివేదికలు చెబుతున్నాయి. ప్రమాదాలు ఎక్కువగా రాత్రి, ప్రత్యేకించి అర్ధరాత్రి జరుగుతాయని చర్చ ప్రజల్లో ఉన్నప్పటికీ ఈ అధ్యయనంలో మాత్రం ఆశ్చర్యపోయే విధంగా ఉదయం, మధ్యాహ్నాల్లోనే ఎక్కువ ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. రోడ్డు ప్రమాదాల్లో మృతుల సంఖ్య కూడా అప్పుడే ఎక్కువగా ఉంటున్నదని పోలీసులు చెప్పారు.

ఆది, సోమవారాల్లోనే..!

హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు రోడ్డు ప్రమాదాల తీవ్రతను అంచనా వేసేందుకు ప్రత్యేక అధ్యయనం చేశారు. గత సంవత్సరం నగరంలో నమోదైన మొత్తం 2801 ప్రమాద కేసులను విశ్లేషించగా, వారం మొత్తం మీద ఆదివారం అత్యంత ప్రమాదకరమైన రోజుగా నిలిచింది. సెలవురోజు కావడంతో రోడ్లు ఖాళీగా ఉంటాయని భావించే వాహనదారులు అతివేగంతో దూసుకెళ్లడం వల్ల 448 ప్రమాదాలు జరిగాయి. వారం ప్రారంభంలో ఉండే హడావుడి, ఆఫీసులకు వెళ్లే తొందరలో 433 ప్రమాదాలు సంభవించాయి.

శనివారం వారాంతపు వేడుకలు, మద్యం మత్తులో డ్రైవింగ్ చేయడం వల్ల 408 ప్రమాదాలు నమోదయ్యాయి. మిగిలిన రోజుల్లో మంగళవారం నుంచి శుక్రవారం వరకు ప్రమాదాల సంఖ్య సగటున 350 నుంచి 400 మధ్యలో ఉంది. ప్రమాదాలు కేవలం రాత్రివేళల్లోనే కాదు.. గణాంకాల ప్రకారం ఉదయం, మధ్యాహ్నం వేళల్లో కూడా జరిగినట్లు పోలీసులు చెబుతున్నారు. ఉదయం 9–10 గంటల మధ్య ఆఫీసు రద్దీ సమయం కావడంతో అత్యధికంగా 156 ప్రమాదాలు జరిగాయి. మధ్యాహ్నం మూడు నుంచి నాలుగు గంటల మధ్య ఎండ తీవ్రత లేదా అలసట వల్ల ఏమరుపాటుగా ఉండడంతో 151 ప్రమాదాలు సంభవించాయి. రాత్రి ఎనిమిది గంటల నుంచి తొమ్మిది గంటల మధ్య పనిముగించుకుని ఇంటికి వెళ్లే తొందరలో 149 ప్రమాదాలు నమోదయ్యాయి.

ప్రమాదాలకు కారణాలివే..

రహదారులు ఖాళీగా కనిపిస్తే చాలు,, వేగం పెంచుతున్న వాహనదారులు జంక్షన్ల వద్ద రెడ్ సిగ్నల్ పడినప్పటికీ దూసుకెళ్తున్నారు. అకస్మాతుగా గల్లీల నుంచి వచ్చి రోడ్డుపై వెళ్లే ఇతర వాహనాలను ఢీకొడుతున్నారు. వేగాన్ని కంట్రోల్ చేయలేక ప్రమాదాల బారిన పడుతున్నారు. ప్రమాదాల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో సిటీ ట్రాఫిక్ పోలీసులు నగరంలో జరిగిన రోడ్డు ప్రమాదాలకు ప్రధానంగా మూడు కారణాలను గుర్తించారు. ఖాళీ రోడ్లు కనిపించగానే ఎక్సలేటర్ పెంచడం, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించకపోవడం, రాంగ్‌రూట్‌లో రావడం, అజాగ్రత్తగా యూటర్న్ తీసుకోవడం వంటి కారణాలతో పాటు వారాంతాల్లో మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. పెరుగుతున్న ప్రమాదాలను అదుపు చేసేందుకు ట్రాఫిక్ పోలీసులు ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలను ముమ్మురం చేశారు. ఈ ఏడాది ఫిబ్రవరి నాటికే నగరంలో 600కి పైగా ప్రమాదాలు జరగడం పరిస్థితి తీవ్రతను సూచిస్తున్నది. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు పెంచడంతోపాటు, నిబంధనలు ఉల్లంఘించే వారికి జైలుశిక్షలు కూడా విధిస్తున్నారు. రోడ్డుపై మీ కోసం ఎదురుచూసే కుటుంబసభ్యులను గుర్తుంచుకోండని, వేగం కంటే ప్రాణం ముఖ్యమని పోలీసులు సూచిస్తున్నారు.

ఏయే సమయాల్లో..!

ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు ? 429,మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు –737,రాత్రి 7.01 గంటల నుంచి 9 గంటల మధ్య –281 ప్రమాదాలు

# హోలీ పండుగను సురక్షితంగా, ఇతరులకు ఇబ్బందులు కలగకుండా జరుపుకోవాలి

డ్రంక్ అండ్ డ్రైవ్, మైనర్ డ్రైవింగ్ పై ప్రత్యేక దృష్టి

జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే.

**రాజన్న సిరిసిల్ల :** జిల్లా ప్రజలు హోలీ పండుగను ఆనందభరితంగా, సురక్షిత వాతావరణంలో ఇతరులకు ఇబ్బందులు కలగకుండా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపీఎస్ సూచించారు. హోలీ వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ శాఖ తరపున భద్రతా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.యువకులు అత్యుత్సాహం ప్రదర్శించకుండా ద్విచక్ర వాహనాలపై ర్యాష్ డ్రైవింగ్ , స్టంట్లు చేయడం, ముగ్గురు లేదా నలుగురు ఒకే వాహనంపై ప్రయాణించడం, బైక్‌లకు సైలెన్సర్ తొలగించి నడపడం వంటి చర్యలు ప్రమాదకరమని, వీటిపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. మైనర్లు వాహనాలు నడపడం చట్టవిరుద్ధమని, హోలీ రోజున మైనర్ డ్రైవింగ్ చేసే వారిని పట్టుకుని వారి తల్లిదండ్రులపై, వాహన యజమానులపై కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు.ఇతరులపై బలవంతంగా రంగులు వేయడం, అసభ్యంగా ప్రవర్తించడం, మహిళలను వేధించడం, గొడవలు సృష్టించడం, సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేయడం వంటి చర్యలపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. హోలీ అనంతరం స్నానాల కోసం చెరువులు, కాల్వలు, అధిక నీటి ప్రవాహం ఉన్న ప్రాంతాలు, లోతైన నీటిలోకి వెళ్లడం ప్రమాదకరమని, గతంలో జరిగిన ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని జాగ్రత్తలు పాటించాలని సూచించారు. జిల్లా ప్రజలందరూ పరస్పర గౌరవంతో, ఇతర మతాల వారిని గౌరవిస్తూ మతసామరస్యంతో హోలీ పండుగను సంతోషంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.




## 'పోలీస్ కంప్లైంట్' నుంచి మెలోడియస్ సాంగ్ విడుదల

సౌత్ ఇండియన్ టాలెంటెడ్ నటి వరలక్ష్మి శరత్ కుమార్ మరియు వెర్సటైల్ యాక్టర్ నవీన్ చంద్ర ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'పోలీస్ కంప్లైంట్'. సంజీవ్ మేగోటి దర్శకత్వంలో ఎంఎస్కే ప్రమిద శ్రీ ఫిలిమ్స్ బ్యానర్‌పై బాలకృష్ణ మహారాణా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తాజాగా ఈ సినిమా నుండి "ప్రేమ ఓ ప్రేమ" అనే బ్యూటిఫుల్ మెలోడియస్ సాంగ్‌ను సీనియర్ జర్నలిస్టు ప్రభు లాంచ్ చేశారు.

**యూత్‌ను ఆకట్టుకునే 'ప్రేమ ఓ ప్రేమ'**

వరలక్ష్మి శరత్ కుమార్ -- నవీన్ చంద్ర జంటపై చిత్రీకరించిన ఈ ప్రేమ గీతం అన్విక ఆడియోస్ ద్వారా విడుదలైంది. ఈ పాటకు సుధాకర్ మారియో అద్భుతమైన సంగీతాన్ని అందించారు. ఈ సందర్భంగా దర్శకుడు సంజీవ్ మేగోటి మాట్లాడుతూ.. "ఈ పాట యూత్‌కు బాగా నచ్చుతుందని, ట్రెండింగ్ హిట్ సాంగ్స్‌లో ఇది కూడా ఒకటిగా నిలుస్తుందని" ధీమా వ్యక్తం చేశారు.

**52 మంది సీనియర్ నటులతో భారీ యాక్షన్ థ్రిల్లర్**

అవుట్ అండ్ అవుట్ యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందిన ఈ చిత్రంలో సుమారు 52 మంది సీనియర్ ఆర్టిస్టులు నటించడం విశేషం. ముఖ్యంగా వరలక్ష్మి శరత్ కుమార్, నవీన్ చంద్ర, రాగిణి ద్వివేదిల పాత్రలు వారి గత చిత్రాలకు భిన్నంగా, పవర్‌ఫుల్‌గా ఉంటాయని చిత్ర బృందం తెలిపింది. ఎస్.ఎన్. హరీష్ సినిమాటోగ్రఫీ, డ్రాగన్ ప్రకాష్--రవితేజ అందించిన ఫైట్స్ ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి.

**త్వరలోనే ప్రేక్షకుల ముందుకు..**

యాక్షన్, కామెడీ, రొమాన్స్ మరియు హారర్ అంశాల కలయికతో తెరకెక్కిన ఈ చిత్రం ఇప్పటికే సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుంది. త్వరలోనే సినిమా విడుదల తేదీని ప్రకటించనున్నారు.

నటీనటులు: వరలక్ష్మి శరత్‌కుమార్, నవీన్ చంద్ర, కృష్ణ సాయి, రాగిణి ద్వివేది, ఆదిత్య ఓం, రవిశంకర్, శ్రీనివాస్ రెడ్డి, సప్తగిరి, పృథ్వి, శరత్ లోహితశ్వ, జెమినీ సురేష్ తదితరులు.




## ఇందులో ప్రతి పాత్ర కూడా చాలా అర్థవంతంగా ఉంటుంది

వెర్సటైల్ పాత్రలతో అలరిస్తున్న వరలక్ష్మి శరత్ కుమార్ స్వీయ దర్శకత్వంలో, తన సోదరి పూజా శరత్ కుమార్‌తో కలిసి దోస డైరీస్ బ్యానర్‌పై నిర్మిస్తున్న చిత్రం 'సరస్వతి'. హై-కాన్సెప్ట్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ మూవీలో వరలక్ష్మి శరత్ కుమార్ ప్రధాన పాత్రలో నటిస్తుండగా.. ఇప్పటికే విడుదలైన ట్రైలర్ ప్రేక్షకులలో క్యురియాసిటీ పెంచింది. మార్చి 6న ఈ సినిమా థియేటర్స్‌లో విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ గ్రాండ్‌గా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించగా.. ఇందులో వరలక్ష్మి మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఈ వేడుకకి విచ్చేసిన స్వప్న దత్ గారికి నందిని గారికి సిమ్రన్ గారికి అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. బాలయ్య గారికి నాని గారికి, అడివి శేష్ గారికి, ష్ సమంత గారికి, నయనతార గారికి, గోపి గారికి, బన్నీ వాస్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు. ఈ సినిమాలో పనిచేసిన టెక్నీషియన్స్, నటీనటులకు పేరుపేరునా కృతజ్ఞతలు. తమన్ గారు అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. మా నటీనటులు లేకపోతే సినిమా ఇంత అద్భుతంగా వచ్చేది .ప్రకాష్ రాజ్ గారు, ప్రియమణి గారు నా విజన్ ని మరో స్థాయికి తీసుకువెళ్లారు. తమ పాత్రలకు ప్రాణం పోశారు. ఇందులో ప్రతి పాత్ర కూడా చాలా అర్థవంతంగా ఉంటుంది. మా సినిమాకి వెన్నుముకగా నిలిచిన ఈటీవీ యాజమాన్యానికి కృతజ్ఞతలు. పూజ చాలా కంట్రోల్ గా చేసింది. ఈ సినిమాతో మా నాన్నగారి ని గర్వపడేలా చేస్తానని నమ్ముతున్నాను. రాధిక గారి సపోర్ట్ ని మర్చిపోలేను. ఫ్యామిలీ అందరికీ థాంక్యు. మా ఆయన నిక్ సపోర్ట్ తోనే ఈ జర్నీ స్టార్ట్ అయ్యింది. ఆయన ప్రతి అడుగులో ఎంతగానో ప్రోత్సహించారు. హ్యాపీ వెడ్డింగ్ యానివర్సరీ నిక్. ఈ సందర్భంగా ప్రవీణ్ కి థాంక్యూ చెప్పాలి. తన కారణంగా డైరెక్షన్ స్టార్ట్ చేశాను. స్త్రీలని గౌరవించడం మనందరి కర్తవ్యం. అలాంటి మంచి సందేశం ఉన్న సినిమా ఇది. సోషల్ మెసేజ్ తో పాటు ఎంగేజింగ్ గా ఎంటర్టైనింగ్ గా ఉంటుంది. తెలుగు ప్రేక్షకులు ఎప్పుడు కూడా నాకు చాలా గొప్ప ప్రేమ అభిమానాన్ని ఇచ్చారు.



## హృతిక్ వల్లే సినిమా వెనక్కి వెళ్లిందా?

'హృతిక్ రోషన్'కి ఇండియా వ్యాప్తంగా గుర్తింపును తీసుకువచ్చిన చిత్రాలలో క్రిష్ సిరీస్ ప్రథమ స్థానంలో ఉంటుంది. ఇప్పటివరకు ఈ సిరీస్ నుండి మొత్తం మూడు సినిమాలు వచ్చాయి. అందులో మొదటి రెండు అద్భుతమైన విజయాలను అందుకున్నాయి. మూడవ సినిమా భారీ విజయాన్ని అందుకోకపోయినా ప్రేక్షకులను బాగానే ఆకట్టుకుంది. క్రిష్ 3 విడుదల అయిన తర్వాత నుండే హృతిక్ 'క్రిష్ 4'పై చాలా కాన్సన్ట్రేషన్ పెట్టాడు అని, త్వరలోనే ఈ సినిమాను స్టార్ట్ చేస్తాడు అని అనేక సార్లు వార్తలు వచ్చాయి. కానీ ఈ సినిమాను మాత్రం మొదలు పెట్టలేదు. ఎట్టకేలకు కొన్ని రోజుల క్రితం ఈ సినిమా స్టార్ట్ కాబోతున్నట్లు పెద్ద ఎత్తున వార్తలు వచ్చాయి. దానితో ఈసారైనా ఈ సినిమా స్టార్ట్ అవుతుంది అని చాలామంది అనుకున్నారు. కానీ ప్రస్తుతానికి ఈ సినిమా పనులను పక్కనపెట్టి ఓ సౌత్ ప్రొడక్షన్ హౌస్లో సినిమా చేయడానికి ఈ నటుడు ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తోంది. కేజీఎఫ్, కాంతారా, సలార్ వంటి భారీ చిత్రాలను నిర్మించిన హోంబలే ఫిల్మ్స్ బ్యానర్లో ఓ సినిమాకు ఈ హీరో కమిట్ అయినట్లు, క్రిష్ 4 సినిమాకు సంబంధించిన కథ ఇంకా ఫైనల్ కాలేదు అని, దానితో సౌత్ బ్యానర్లో ఓ సినిమా చేసి ఆ తర్వాత క్రిష్ 4ను స్టార్ట్ చేసే ఆలోచనలో హృతిక్ ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. మరి ఈ బాలీవుడ్ నటుడు నెక్స్ట్ ఏ మూవీతో ప్రేక్షకులను పలకరిస్తారో చూడాలి. హృతిక్ కొంతకాలం క్రితమే వార్ 2 అనే చిత్రంతో ప్రేక్షకులను పలకరించాడు. ఇందులో టాలీవుడ్ స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్ కూడా నటించాడు. భారీ అంచనాల నడుమ విడుదల అయిన ఈ సినిమా ప్రేక్షకుల అంచనాలను అందుకోవడంలో విఫలమైంది.



## ఆ చెత్త వార్తల వెనుక పెద్ద కుట్రే ఉంది

సినిమా ఇండస్ట్రీలో దాదాపు 20 ఏళ్లుగా కొనసాగుతున్న నటి అదితి రావు హైదరీ, ప్రస్తుతం సోషల్ మీడియాలో సెలబ్రిటీల మీద జరుగుతున్న దాడిపై వినూత్నంగా స్పందించారు. కేవలం నటన మీద మాత్రమే దృష్టి పెట్టే అదితి, ఈసారి పరిశ్రమలోని టాక్సిక్ కల్చర్ గురించి కొన్ని ఆసక్తికరమైన విషయాలు పంచుకున్నారు. సోషల్ మీడియాలో సెలబ్రిటీల గురించి వచ్చే వార్తల్లో చాలా వరకు డబ్బులు ఇచ్చి చేయించే దుష్ప్రచారం చేయాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరో కావాలని ఒక ఎజెండాతో తప్పుడు వార్తలను వ్యాప్తి చేస్తున్నారని, అవి చూసినప్పుడు తనకు చాలా ఆశ్చర్యంగా ఉంటుందని ఆమె చెప్పారు. "నా గురించి కూడా కొన్నిసార్లు చెత్త వార్తలు వస్తుంటాయి. కానీ వాటి వెనుక ఏదో ఒక ఉద్దేశం ఉంటుందని నాకు తెలుసు, అందుకే వాటిని లైట్ తీసుకుంటాను. నన్ను తొక్కేయాలని చూసినా పట్టించుకోలేదు" అని ఆమె పేర్కొన్నారు. ఒకప్పుడు హీరో హీరోయిన్లు అంటే ప్రేక్షకులకు ఒక రకమైన ఆసక్తి, రహస్యం ఉండేవి. కానీ ఇప్పుడు డిజిటల్ విప్లవం వల్ల నటుల గురించి ప్రతి చిన్న విషయం బయట ఉండటంతో వారి చుట్టూ ఉండే ఆ మిస్టరీ మాయమైపోయిందని అదితి అభిప్రాయపడ్డారు. అతిగా సమాచారం అందుబాటులో ఉండటం కూడా ఒక భారం లాంటిదేనని ఆమె అన్నారు. విమర్శలు ఎదురైనప్పుడు కుంగిపోకుండా ఎలా ఉండాలో అదితి తన తల్లి దగ్గర నేర్చుకున్నట్లు తెలిపింది "ఎవరైనా మన గురించి చెడుగా మాట్లాడుతున్నారంటే, ఆ సమస్య వారి వ్యక్తిత్వంలోనే ఉంది అని నా తల్లి ఎప్పుడూ చెబుతుంటారు. ఆ ఆలోచనే నన్ను ఎప్పుడూ ప్రశాంతంగా ఉంచుతుంది" అని అదితి తన మనసులోని మాటను పంచుకున్నారు.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and